జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 22 జూలై 2026 | సంపుటి: 19 | సంచిక: 137 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , ఆషాఢ మాసము , తిథి: నవమి - నిండా రాత్రి వరకు నక్షత్రంస్వాతి - 23:03:56 వరకు కరణంబాలవ - 18:08:26 వరకు పక్షంశుక్ల యోగంసాధ్య - 18:41:39 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## కిసాన్ ఘాట్ వద్ద నిరసనకు వేలాదిగా రైతుల రాక

**పోలీసుల కట్టుదిట్టమైన భద్రతా చర్యలు**

**హర్యానా-పంజాబ్ శంభు సరిహద్దు వద్ద ఉద్రిక్తత**

న్యూఢిల్లీ,జూలై21(ప్రజాజ్యోతి): హర్యానా-పంజాబ్ సరిహద్దులోని శంభు బార్డర్ వద్ద హైటెన్షన్ నెలకొంది. మహాపంచాయత్‌లో పాల్గొనేందుకు పంజాబ్, హర్యానా నుంచి ఢిల్లీ వైపుగా వేలాది మంది రైతులు బయలుదేరారు. ఢిల్లీలోని కిసాన్ ఘాట్ వద్ద నిరసన

## బిఎల్‌వోలకు వెంటనే ఫామ్ అందించాలి

**మరోమారు గడువు పొడిగించడం కుదరదు**

**హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్**

హైదరాబాద్,జులై 21(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ పొడిగింపు మళ్లీ ఉండదని జీహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ స్పష్టం చేశారు. మంగళవారం

మిగతా 2లో..

# ఇంత దౌర్జన్యమా?

- సిజెపి మార్చ్‌పై లాఠీఛార్జ్ దురదృష్టకరం
- ఈ ఘటనపై ప్రధాని మోడీ మౌనం వీడాలి
- పార్లమెంటులో అత్యవసరంగా చర్చించాలి
- మోడీ రాజీనామా చేయాలన్న రాహుల్
- ప్రధాని నివాసం ముందు మెరుపు ధర్నా
- ఆందోళనకారులపై లాఠీఛార్జ్‌కు నిరసన
- రాహుల్‌తో జితేంద్ర సింగ్ చర్చలు
- పార్లమెంటులో చర్చకు సిద్ధమని వెల్లడి
- కాంగ్రెస్ ధర్నాతో స్వల్ప ఉద్రిక్తతలు
- కాంగ్రెస్ ధర్నా భగ్నం చేసిన పోలీసులు
- పోలీసుల అదుపులో రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ,జూలై21(ప్రజాజ్యోతి): భారత ప్రధాని నరేంద్ర మోదీ నివాసం దగ్గర కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ధర్నా చేపట్టారు. జంతర్‌మంతర్ వద్ద నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌కు నిరసనగా చేపట్టిన ఈ ధర్నాలో రాహుల్‌తో పాటు ఖర్గే, కేసీ, ప్రియాంక, పలువురు కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు. కాంగ్రెస్ నేతలు చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన తెలిపారు. గూండాగిరి, నిరంకుశత్వం వద్దంటూ.. అణచివేత చర్యలు నడవవంటూ నిరసనకారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నేతలను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రజాస్వామ్యయుతంగా ఆందోళన చేస్తుంటే పోలీసులు దౌర్జన్యం చేస్తున్నారంటూ కాంగ్రెస్ ఎంపీలు ఆగ్రహం వ్యక్తం చేసారు. ధర్నా సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. నిన్న యువతపై లాఠీచార్జ్‌కు బాధ్యత వహిస్తూ మిగతా 2లో..





# టెట్ వచ్చేసింది

- టెట్ నోటిఫికేషన్ విడుదల
- నేటినుండి దరఖాస్తులు స్వీకరణ
- సెప్టెంబర్‌లో టెట్ పరీక్షలు
- తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం
- భవిష్యత్ డీఎస్సీకి మినహాయింపు

హైదరాబాద్,జూలై21(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో పనిచేస్తున్న ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ శుభవార్త తెలిపింది. టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టీజీటెట్) నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ప్రస్తుతం విధుల్లో ఉన్న ఉపాధ్యాయులు టెట్ అర్హత సాధించేందుకు ప్రత్యేకంగా ఈ పరీక్షను నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మిగతా 2లో..

## పిల్లలను రెచ్చగొట్టొద్దు

- పేపర్ లీక్ ఘోర పాపం
- ఇలాంటివి మళ్లీ జరగకూడదు
- నీట్ పేపర్ లీక్‌పై స్పందించిన ప్రధాని
- నిందితులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

న్యూఢిల్లీ,జులై 21(ప్రజాజ్యోతి): నీట్ లీకేజీ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. పేపర్ లీక్ ఘోర పాపమని, ఇలాంటివి మళ్లీ జరగకూడదని వ్యాఖ్యానించారు. బాధ్యులకు కఠిన శిక్ష విధించాలని, ఇలాంటి లీక్‌లను నివారించడం మిగతా 2లో..

## పనుల్లో జాప్యాన్ని సహించను

- ప్రతి నెలా పనులు తనిఖీ చేస్తా
- నెలలో ఒకరోజు సైట్‌లోనే బస
- సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరిక
- ఎడ్యుకేషనల్ హబ్ పనుల పరిశీలన

హైదరాబాద్,జూలై21(ప్రజాజ్యోతి): హకీంపేటలోని ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణ పనుల్లో జాప్యాన్ని ఎట్టి పరిస్థితిలో సహించబోనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా సొంత నియోజకవర్గం కొడంగల్ చేరుకున్న ముఖ్యమంత్రి, దుద్యాల మండలం హకీంపేటలో అభివృద్ధి పనులను పరిశీలించారు. 248 ఎకరాల్లో చేపడుతున్న మెడికల్ మిగతా 2లో..



## వరంగల్ ఎయిర్‌పోర్ట్‌కు
# కేంద్రం పచ్చజెండా

- 203.49 కోట్లతో అభివృద్ధికి ముందడుగు
- విమానాశ్రయ పనులకు టెండర్లకు ఆహ్వానం
- మెట్రో రైలు ప్రాజెక్టులకు అనుమతి నిరాకరణ

హైదరాబాద్,జూలై21(ప్రజాజ్యోతి): ఓరుగల్లు వాసుల దశాబ్దాల నిరీక్షణ ఎట్టకేలకు ఫలించింది. చారిత్రక నగరం వరంగల్ మామునూరు విమానాశ్రయం కల త్వరలోనే సాకారం కాబోతోంది. ఈ ప్రాంతంలో ఎయిర్పోర్టు ఏర్పాటు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన తీవ్ర కృషికి కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఏకంగా రూ.203.49 కోట్లతో విమానాశ్రయ అభివృద్ధి పనులకు టెండర్లను ఆహ్వానించింది. సూత్రప్రాయ అనుమతులు మంజూరు చేసిందని కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మిగతా 12లో..




## జీహెచ్ఎంసీ ఎన్నికలకు బ్రేక్..

- వార్డుల డీలిమిటేషన్ తరువాతే నోటిఫికేషన్
- తెలంగాణ రాష్ట్ర హైకోర్టు కీలక నిర్ణయం



హైదరాబాద్,జూలై21(ప్రజాజ్యోతి): హైదరాబాద్ మహానగర పాలక సంస్థ (జీహెచ్ఎంసీ) ఎన్నికల నిర్వహణపై సందిగ్ధత వీడటం లేదు. జీహెచ్ఎంసీ ఎన్నికల నిర్వహణపై తాజాగా తెలంగాణ హైకోర్టు బ్రేక్ వేసింది. జీహెచ్ఎంసీ పరిధిలో వార్డుల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ.. దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం.. వార్డుల సరిహద్దులను చట్టబద్ధంగా తిరిగి నిర్ధారించే వరకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ పరిణామంతో జీహెచ్ఎంసీ ఎన్నికల షెడ్యూల్‌పై అనిశ్చితి మిగతా 12లో..

## వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ
# కళ్యాణోత్సవం

- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు
- ఉత్సవానికి హాజరైన సిఎం సతీమణి, కూతురు



హైదరాబాద్,జూలై21(ప్రజాజ్యోతి): బల్కంపేట ఎల్లమ్మ తల్లి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్.. ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. కళ్యాణోత్సవానికి సిఎం రేవంత్ సతీమణి కూతురుతో కలిసి హాజరయ్యారు. అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. మాజీమంత్రి తలసాని కూడా హాజరయ్యారు. వీరి రాకతో పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. కల్యాణం అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. అమ్మవారి కల్యాణం ఘనంగా జరిగిందన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు లక్షల మంది భక్తులు తరలివచ్చారన్నారు. మిగతా 12లో..

## వచ్చే నెల నుంచి 'ఉపాధి' పనులు ప్రారంభం

- రెండు నెలల నిరంతరాయంగా కొనసాగింపు
- ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు జలసిరి కార్యక్రమం
- వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వ నిర్ణయం!

న్యూఢిల్లీ,జూలై21(ప్రజాజ్యోతి): ఉపాధి హామీ పథకం జీ రాంజీలో భాగంగా వర్షాకాలంలో రెండు నెలలు పాటు పనులకు విరామం ఇచ్చారు. ఎందుకంటే వ్యవసాయ సీజన్‌లో కూలీలు అందుబాటులో ఉండేందుకు దీనిని నిలిపి వేయాల్సి ఉంటుందని కేంద్రం తెలిపింది.

మిగతా 12లో..

# సరిహద్దు రాష్ట్రాల్లో భారీ వర్షాలు



- ఉప్పొంగుతున్న బొగత జలపాతం
- హైదరాబాద్‌లో కుండపోత వర్షం..
- ఐటీ కారిడార్‌లో భారీ ట్రాఫిక్ జామ్..
- పలు ప్రాంతాల్లో తీవ్రంగా ట్రాఫిక్
- రానున్న 7 రోజులు భారీ వర్ష సూచన
- ములుగు జిల్లాలో విస్తారంగా వర్షాలు
- జోరు వానలకు తెగిపోయిన రోడ్డు

హైదరాబాద్,జూలై21(ప్రజాజ్యోతి): తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలోని గుట్టల్లో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తూ జలపాతానికి వరద నీరు భారీగా చేరుతుంది. ములుగు జిల్లా వాజేడు మండలంలోని బొగత జలపాతం ఉధృతంగా ప్రవహిస్తుంది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు బొగత జలపాతం ఉగ్రరూపం దాల్చి ప్రవహిస్తోంది. బొగత జలపాతం ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పర్యాటకులను నీటి కొలనులోకి ఫారెస్ట్ అధికారులు అనుమతించడం లేదు. సుదూర ప్రాంతాల నుంచి జలపాతం అందాలను ఆస్వాదించేందుకు పర్యాటకులు వచ్చారు. జలపాతం వీక్షణకే పరిమితం అవడంతో నిరాశకు గురయ్యారు. జలపాతం అందాలను చూస్తూ మిగతా 2లో..

## పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ ఉద్రిక్తం

- పూర్తిస్థాయి యుద్ధం చేస్తున్నామన్న ఇరాన్
- పశ్చిమాసియా యుద్ధంతో అమెరికా అడ్వైజరీ జారీ
- ప్రపంచంలోని అమెరికాను పౌరులకు హెచ్చరికలు
- అప్రమత్తంగా ఉండాలని సూచనలు



టెహ్రాన్,జూలై21(ప్రజాజ్యోతి): అమెరికా-ఇరాన్ మధ్య ఘర్షణల నేపథ్యంలో పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ వేడెక్కింది. ఈ నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ దేశం ప్రస్తుతం అమెరికాతో పూర్తి స్థాయి యుద్ధం చేస్తోందని ప్రకటించారు. ప్రస్తుతం కేవలం సైనిక పరంగానే కాకుండా ఆర్థిక రంగంలో కూడా తీవ్ర పోరాటం కొనసాగుతోందని, ప్రజల జీవనోపాధిని కాపాడటం ప్రభుత్వానికి అత్యంత కీలక బాధ్యతగా మారిందని ఆయన పేర్కొన్నారు. దేశం యుద్ధ పరిస్థితులను మిగతా 2లో..

# సంపాదకీయం

## ఉరుముతున్న యుద్ధమేఘాలు !

పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు మళ్లీ కమ్ముకోవడంతో ప్రపంచదేశాలు దిక్కుతోచని స్థితికి చేరాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కూడా మళ్లీ తీవ్రస్థాయికి చేరింది. నియంతల కారణంగా ప్రపంచానికి శాంతి లేకుండా పోతోంది. వాళ్లు,వాళ్లు కొట్టుకు చస్తున్నా ఫర్వాలేదు..ఇందులో మిగతా దేశాలు తల్లడిల్లి పోతున్నాయి. ముఖ్యంగా అమెరికా మళ్లీ ఇరాన్‌పై భీకరదాడులుకు దిగుతోంది. ట్రంప్‌ను అంతమొందిస్తాం అంటూ ఇరాన్‌లో పోస్టర్లు కలకలం రేపుతున్నాయి. అలాగే ప్రపంచంలోని అమెరికన్లు జాగ్రత్తగా ఉండాలంటూ అమెరికా ప్రజలకు హెచ్చరికలు చేసింది. ఈ క్రమంలో యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చనుందన్న సంకేతాలు వస్తున్నాయి. దీంతో చమురు సమస్యలు మళ్లీ మొదటికి అన్నట్లుగా పరస్థితులు కనిపిస్తున్నాయి. ఇరాన్‌ను సర్వనాశనం చేసే వరకు వదలనని ట్రంప్ భీష్మించుకున్నారు. ఇప్పుడు ఇజ్రాయిల్ వెనక్కి తగ్గగా అమెరికానే యుద్ధాన్ని ఎగదోస్తోంది. మరోవైపు అమెరికా భూతల దాడికి దిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఇరాన్ హెచ్చరించింది. అమెరికా-ఇరాన్ మధ్య ఘర్షణల నేపథ్యంలో పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ వేడెక్కింది. ఈ నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ దేశం ప్రస్తుతం అమెరికాతో పూర్తి స్థాయి యుద్ధం చేస్తోందని ప్రకటించారు. ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేసినా గట్టిగా బదులిస్తామని స్పష్టం చేసింది. ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయీ మాట్లాడుతూ అమెరికాతో కుదిరిన అవగాహన ఒప్పందం స్పష్టంగా ఉంది. అందులో ఎలాంటి సందిగ్ధత లేదు. ఒప్పందం చిన్నదే అయినా మొత్తం 14 క్లాజ్‌లు ఉన్నాయి. హర్మూజ్ జలసంధి భవిష్యత్ నిర్వహణ బాధ్యత ఇరాన్‌కే చెందుతుంది. ఈ అంశాన్ని ఒమన్‌తో పాటు ప్రాంతీయ దేశాలతో చర్చిస్తూ ముందుకు తీసుకెళ్తాం. ఒప్పందంలోని నిబంధనలు స్పష్టంగా ఉన్నందున, వాటిని ఉల్లంఘించడానికి అమెరికాకు ఎలాంటి అవకాశం లేదని తెలిపారు. మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌పై సైనిక చర్యలు విస్తరించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునే సైనిక సామర్థ్యం అమెరికాకు ఉన్నప్పటికీ.. దాన్ని ఎక్కువ రోజులు అధీనంలో ఉంచుకోవడం అంత సులభం కాదని భద్రతా నిపుణులు చెబుతున్నారు. ఒక వేళ ఆక్రమణకు దిగితే ఇరాన్ క్షిపణులు, డ్రోన్ల దాడులకు పాల్పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. బుషెహర్ ప్రావిన్స్ తీరానికి 55 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖర్గ్ ద్వీపం ఇరాన్ చమురు ఎగుమతులకు ప్రధాన కేంద్రం. ఫిబ్రవరి 28న మొదలైన యుద్ధం దాదాపు ఐదు నెలలు కావస్తోంది. అయినా అగ్గి చల్లారడం లేదు. ఒప్పందం చేసుకున్న తరవాత కూడా ట్రంప్ మళ్లీమళ్లీ దాడులకు తెగిస్తున్నారు. తమ షరతులకు ఒప్పుకోవాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని వదులుకునే వరకు ఆ దేశంతో శాంతి ఒప్పందం కుదరదని ఆయన తెలిపారు. బాంబు దాడి కంటే దిగ్బంధనమే ఎక్కువ ప్రభావవంతంగా ఉంది. వారు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వారి పరిస్థితి మరింత దారుణంగా ఉండ బోతోంది. వారు రాజీ పడాలనుకుంటున్నారు. నేను దిగ్బంధనాన్ని కొనసాగించడం వారికి ఇష్టం లేదు. ఎత్తివేయడం నాకు ఇష్టం లేదు. ఎందుకంటే వారు అణ్వాయుధాన్ని కలిగి ఉండడానికి వీల్లేదు' అని ట్రంప్ గతంలోనే స్పష్టం చేశారు.శాంతి ఒప్పందానికి చిల్లు పెట్టారని, ట్రంప్ చేస్తున్న బెదిరింపులపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది అమెరికా మోసపూరిత ప్రణాళిక ఓడిపోతుందని, దిగ్బంధనం ద్వారా దేశంలో అంతర్గత కలహాలను సృష్టించాలనే ట్రంప్ ప్రణాళిక ఎన్నటికీ సఫలం కాదని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఘేర్ ఘాలిబాఫ్ పేర్కొన్నారు. ఏదేమైనా అమెరికా-ఇరాన్ మధ్య ప్రస్తుతానికి చర్చలు జరగడం లేదు. ఇకపై మంచివాడిగా ఉండను అని గతంలో ట్రంప్ చేసిన హెచ్చరికలు తాజా పరిస్థితికి అద్దం పడుతున్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య ఉన్న సున్నితమైన కాల్పుల విరమణ ఒప్పందంపై అనిశ్చితి పెరుగుతున్న నేపథ్యంలో ప్రపంచదేశాలు కూడా పెద్దగా స్పందించడం లేదు. ఏ దేశం కూడా ఈ సుదీర్ఘ యుద్ధానికి అడ్డుపడడం లేదు. ఇరాన్ చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ట్రంప్ భావిస్తున్నారు. అయితే ఇరాన్ ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. తాడోపేడో తేల్చుకునేదాకా వదిలేది లేదని హెచ్చరికలు చేస్తోంది. అలాగే అమెరికా స్థావరాలపై భీకర దాడులు చేస్తోంది. ఈక్రమంలో ఈ యుద్ధం ఇప్పట్లో ముస్తుందని అనుకోవడానికి లేదు. ప్రపంచదేశాలు ఏకమైతే తప్ప యుద్ధ పరిస్థితులను అదుపు చేయడం అసాధ్యంగా కనిపిస్తోంది.

## పిల్లలను రెచ్చగొట్టొద్దు

మొదటిపేజీ తరువాయి..

జాతీయ బాధ్యత అని పేర్కొన్నారు. 'మంగళ్ మిలన్' పేరిట మంగళవారం జరిగిన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఈ మేరకు ప్రధాని మాట్లాడారు. ఆయన మాట్లాడిన అంశాలను కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. పార్లమెంట్‌లో నిర్మాణాత్మక చర్చలు జరిగేలా విపక్షాలు సహకరించాలి. రాజకీయంగా విభేదాలు ఉండొచ్చు. కానీ దేశ భవిష్యత్తు, యువత సంక్షేమం కోసం కలిసి పనిచేయాల్సిన బాధ్యత ఎంపీలందరిపై ఉందని ప్రధాని సూచించారు. 'పిల్లలను రెచ్చగొట్టొద్దు. తప్పుడు మార్గంలోకి వెళ్లడం సులభం. కానీ తిరిగి సరైన మార్గంలోకి రావడం చాలా కష్టం. వారు సరైన మార్గంలో వెళ్లేలా చూసుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. దేశంలో ప్రధాన పోటీ పరీక్షల్లో ఒకటైన నీట్ (ఔఇఇఃు) మేలో నిర్వహించగా.. పేపర్ లీక్ ఆరోపణలతో జూన్‌లో మళ్లీ పరీక్ష నిర్వహించాల్సి వచ్చింది. సీబీఎస్ఈ 12వ తరగతిలో ఈ ఏడాది కొత్తగా ప్రవేశపెట్టిన ఆన్‌స్క్రీన్ మార్కింగ్ (ఓఎస్ఎం) విధానంలోనూ లోపాలు వెలుగుచూశాయి. అలాగే మరికొన్ని లీకేజీ ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యా వ్యవస్థలో సంస్కరణలు అమలు చేయాలని డిమాండు చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన 'చలో పార్లమెంటు' తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. వేల మంది సీజేపీ మద్దతుదారులు పార్లమెంటువైపు దూసుకురావడం, బారికేడ్లను దాటి వెళ్లేందుకు ప్రయత్నించడంతో దిల్లీ రణరంగాన్ని తలపించింది. ఈ నేపథ్యంలోనే మోదీ స్పందన వచ్చింది.

# టెట్ వచ్చేసింది

మొదటిపేజీ తరువాయి..

నేపథ్యంలో ఉపాధ్యాయుల అర్హతలు, భవిష్యత్ ప్రమోషన్ల కోసం ఈ టెట్ కీలకంగా మారింది. ఈ నోటిఫికేషన్ ప్రకారం ఈనెల 22వ తేదీ నుంచి ఈనెల 29వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఈ టెట్ పరీక్షలను సెప్టెంబర్ 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో నిర్వహించనున్నారు. ఆగస్ట్ 31వ తేదీ నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ టెట్‌ను 2 పేపర్లుగా నిర్వహిస్తారు. పేపర్-1ను 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు బోధించే సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్‌జీటీలు), ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎంల కోసం నిర్వహించనున్నారు. మరోవైపు.. పేపర్-2ను 6వ తరగతి నుంచి 8వ తరగతి వరకు బోధించే స్కూల్ అసిస్టెంట్లు, టీజీటీలు, లాంగ్వేజ్ పండిట్లు, హైస్కూల్ హెచ్‌ఎంల కోసం నిర్వహిస్తారు. ప్రతి పేపర్‌లో 150 మార్కులకు 150 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఉంటాయి. ఇందులో ఎలాంటి నెగెటివ్ మార్కులు ఉండవు. ఇక పరీక్ష ఫీజుల విషయానికి వస్తే జనరల్, బీసీ అభ్యర్థులకు ఒక పేపర్‌కు రూ.750.. రెండు పేపర్లకు రూ.1000 నిర్ణయించారు. ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు ఒక పేపర్‌కు రూ.700.. రెండు పేపర్లకు రూ.950గా నిర్ణయించారు. జనరల్, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 60 శాతం.. బీసీలు 50 శాతం.. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు 40 శాతం మార్కులు సాధిస్తే ఈ టెట్‌లో ఉత్తీర్ణులుగా పరిగణిస్తారు. ఈ టెట్‌లో పొందిన అర్హత వారు.. భవిష్యత్తులో నిర్వహించే డీఎస్సీ లేదా ఇతర ప్రత్యక్ష నియామకాలకు వర్తించదని విద్యాశాఖ స్పష్టం చేసింది. ప్రస్తుతం విధుల్లో ఉన్న ఉపాధ్యాయుల కోసం మాత్రమే ఈ ప్రత్యేక టెట్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొంది. మరిన్ని వివరాలకు పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని అధికారులు సూచించారు.

# సరిహద్దు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి..

తమ కెమెరాలో బంధిస్తూ సెల్ఫీలకు ఫోజులిస్తున్నారు. మరోవైపు వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తూ ఉండడంతో వాజేడు మండలంలో అంతర్రాష్ట్ర రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. హైదరాబాద్ - భూపాలపట్నం వరకు 163వ జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా వాజేడు మండల పరిధిలోని చీకుపల్లి గ్రామం వద్ద పాత వంతెనను తొలగించి నూతన వంతెన ఏర్పాటు కోసం తాత్కాలిక డైవర్షన్ అప్రోచ్ రోడ్డు వేశారు. వరద ప్రవాహానికి తాత్కాలిక డైవర్షన్ అప్రోచ్ రోడ్డు కొట్టుకుపోవడంతో అంతర్రాష్ట్ర రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.అప్రోచ్ రోడ్డు కొట్టుకుపోవడంతో వాజేడు మండల పరిధిలోని సుమారు 25 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించింది. అప్రోచ్ రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టినప్పటికీ వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

మరోవైపు ఉదయం వరకు సాధారణంగా కనిపించిన వాతావరణం సాయంత్రానికి ఒక్కసారిగా మారిపోయి, హైదరాబాద్ నగరాన్ని భారీ వర్షం చుట్టుముట్టింది. దట్టమైన నల్లని మేఘాలతో ఆకాశం కమ్ముకుపోగా, పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన కుండపోత వర్షం కురిసింది. గత కొద్ది రోజులుగా తీవ్ర ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న నగరవాసులకు ఈ వర్షం కొంత ఉపశమనం కలిగించినప్పటికీ, కార్యాలయాల నుంచి ప్రజలు ఇళ్లకు తిరిగే రద్దీ సమయంలో వర్షం పడటంతో ట్రాఫిక్ తీవ్రంగా దెబ్బతింది. ముఖ్యంగా ఐటీ కారిడార్ పరిధిలోని జూబ్లీహిల్స్, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, లింగంపల్లి, హైటెక్ సిటీ, కొండాపూర్ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. అదే సమయంలో యూసుఫ్‌గూడ, అమీర్‌పేట్, బంజారాహిల్స్, కూకట్‌పల్లి తదితర ప్రాంతాల్లో కూడా వర్ష ప్రభావం తీవ్రంగా కనిపించింది. ఒక్కసారిగా కురిసిన వానతో రహదారులపై భారీగా నీరు చేరడంతో ఐటీ ఉద్యోగులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షం నుంచి రక్షణ కోసం పలువురు మెట్రో స్టేషన్ల కింద, ఫ్లైఓవర్లు, బ్రిడ్జిల వద్ద తలదాచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.మాదాపూర్ నుంచి గచ్చిబౌలి, ఐఐఐటీ జంక్షన్ పరిసర ప్రాంతాల్లో వరద నీరు రోడ్లపై నిలవడంతో ట్రాఫిక్ పూర్తిగా నెమ్మదించింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ప్రధాన కూడళ్ల వద్ద మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లడంతో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. నగరంలోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, యూసుఫ్‌గూడ, సనత్‌నగర్, కృష్ణానగర్, ఫిల్మ్‌నగర్, బోరబండ, ఎర్రగడ్డ, అమీర్‌పేట్, పంజాగుట్ట, ఎస్ఆర్‌నగర్, ఖైరతాబాద్, లక్డీకాపూల్ ప్రాంతాల్లోనూ భారీ వర్షం కురవడంతో ప్రధాన రహదారులపై నీరు నిలిచిపోయింది. ముఖ్యంగా అమీర్‌పేట్--పంజాగుట్ట మార్గం, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, బంజారాహిల్స్ రోడ్ నంబర్--12 ప్రాంతాల్లో ట్రాఫిక్ భారీగా నిలిచిపోయి వాహనాలు నెమ్మదిగా కదిలాయి.పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు జీహెచ్‌ఎంసీ మన్సూన్ ఎమర్జెన్సీ బృందాలు, డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సిబ్బంది వెంటనే రంగంలోకి దిగారు. డ్రెయినేజీ వ్యవస్థలో ఏర్పడిన ఆటంకాలను తొలగించడం, మ్యాన్‌హోల్స్ వద్ద పేరుకుపోయిన చెత్తను తొలగించి వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టారు. మరోవైపు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కీలక కూడళ్ల వద్ద మోహరించి ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు చర్యలు కొనసాగించారు.

కాగా వాతావరణ కేంద్రం విడుదల చేసిన తాజా వాతావరణ అంచనాల ప్రకారం రానున్న ఏడు రోజుల పాటు రాష్ట్రాల్లో వర్షాలు, ఉరుములు, ఈదురుగాలుల ప్రభావం కనిపించనుంది. ముఖ్యంగా వారం ప్రారంభంలో భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉండగా, చివరి రోజుల్లో వాతావరణం క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటుందని అధికారులు తెలిపారు. జూలై 21 మధ్యాహ్నం నుంచి జూలై 22 ఉదయం వరకు తెలంగాణలోని చాలా ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అయితే ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశముందని బేగంపేట వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.జూలై 22 నుంచి 23 ఉదయం వరకు వర్షాల తీవ్రత కొంత తగ్గే అవకాశం ఉంది. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో మాత్రమే తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయి. అయితే ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు కొనసాగుతాయని తెలిపింది. మిగిలిన జిల్లాల్లో కూడా బలమైన ఉపరితల గాలులు వీచే అవకాశముంది.

# ఇంత దౌర్జన్యమా?

మొదటిపేజీ తరువాయి..

ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ లీకేజీపై పార్లమెంట్‌లో చర్చకు అంగీకరించలేదని అన్నారు. ఎన్‌డీఏ ప్రభుత్వంలో జవాబుదారీతనం లేదని పేర్కొన్నారు. ప్రధాని మోదీ మౌనం వీడాలని, నీట్ అంశంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ మార్చ్ సందర్భంగా ఢిల్లీ పోలీసులు విద్యార్థులు, నిరసనకారులపై లాఠీఛార్జ్ చేశారు. విద్యార్థులపై అణచివేతకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ, మల్లికార్జున ఖర్గేలతో పాటు కాంగ్రెస్ నాయకులు



లోక్‌కళ్యాణ్ మార్గ్‌లోని ప్రధాని నివాసం ముందు ధర్నాకు దిగారు. ఈ ధర్నాలో పవన్ ఖేరా, పంజాబ్ కాంగ్రెస్ అధ్యక్షులు అమరీందర్ సింగ్ రాజా వారింగ్, దీపేందర్ హూడా, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ సహా పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. విద్యార్థుల్ని బీజేపీ ప్రభుత్వం క్రూరంగా హింసించిందని, కానీ బాధ్యత వహించడానికి, పార్లమెంట్‌లో చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని రాహుల్ గాంధీ ఆరోపించారు. మంగళవారం మధ్యాహ్నం కాంగ్రెస్ నేతల ధర్నాతో ఒక్కసారిగా ఢిల్లీలో హైడ్రామా చోటుచేసుకుంది. రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్రమోడీ, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటే, కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ కాంగ్రెస్ ధర్నా చేస్తున్న ప్రదేశానికి చేరుకుని రాహుల్ గాంధీతో చర్చిస్తున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా ఆ ప్రాంతాన్ని వెంటనే ఖాళీ చేయాలని రాహుల్ గాంధీకి నచ్చచెప్పేలా ప్రయత్నిస్తున్నారు. రాహుల్‌తో పాటు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గేతో చర్చించారు. మరోవైపు, కాంగ్రెస్ శ్రేణులు రాజీనామా చేయాలంటూ నినాదాలు చేస్తున్నారు.

వారితో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ చర్చలు జరిపి, నిరసన విరమించే ప్రయత్నం చేశారు. ఈ చర్చల తర్వాత కేంద్ర మంత్రి సోషల్ మీడియా వేదిక స్పందించారు. జితేంద్ర సింగ్ ప్రకారం.. ఆ ప్రాంతం నిరసనలకు అనువైన ప్రదేశం కాదని, ప్రజలకు అసౌకర్యం కలుగుతోందని రాహుల్ గాంధీకి వివరించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా నీట్ అంశం, సంబంధిత సమస్యలపై పార్లమెంటులో చర్చకు ప్రభుత్వం అంగీకరిస్తే ధర్నా విరమిస్తానని రాహుల్ గాంధీ తొలుత చెప్పారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఉన్నత నాయకత్వంతో చర్చించిన అనంతరం నీట్ అంశంపై పార్లమెంటులో చర్చకు సిద్ధమని రాహుల్ గాంధీకి తెలియజేశామని జితేంద్ర సింగ్ తెలిపారు. అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కూడా రాజీనామా చేయాలనే డిమాండ్ రాహుల్ గాంధీ ముందుకు తెచ్చారని ఆరోపించారు. దీనితో ఆయన తన డిమాండ్లపై మాట మార్చారంటూ జితేంద్ర సింగ్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో మాట ఇచ్చిన తర్వాత దానిని వెనక్కి తీసుకోవడం సరైన విధానం కాదని జితేంద్ర సింగ్ వ్యాఖ్యానించారు. నీట్ అంశంపై పార్లమెంటులో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అయితే కాంగ్రెస్ పార్టీ అధికారిక చర్చ కోసం ఇప్పటివరకు నోటీసు ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిరసనలో పాల్గొన్న పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కూడా అక్కడి నుంచి తరలించారు.

## బిఎల్‌వోలకు వెంటనే ఫాము అందించాలి

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. ఎన్యూమరేషన్ ఫామ్‌లు త్వరగా బీఎల్‌వోలకు ఇవ్వాలని నగరంలోని ఓటర్లకు సూచించారు. ఫామ్ తీసుకున్న ఓటర్లు ఆగస్టు 3వ తేదీ వరకు గడువు ఉందని చెబుతున్నారని.. కానీ వీటినన్నింటిని డిజిటలైజేషన్ చేయాల్సి ఉందన్నారు. ఈ నేపథ్యంలో సర్ ఫామ్‌లు సాధ్యమైనంత త్వరగా బీఎల్‌వోలకు అందించాలని ప్రజలకు ఆయన వివరించారు. చివరి రోజు వరకు ఆగితే.. డిజిటలైజేషన్ చేసే సమయంలో సర్వర్ డౌన్ అయ్యే అవకాశం ఉందని అన్నారు. పలు ప్రాంతాల్లో బీఎల్‌వోలు ఐదారుసార్లు ఇంటింటికి వెళ్లారని చెప్పారు. హైదరాబాద్ జిల్లాలో 9.59 శాతం మంది ఓటర్లు ఆన్‌లైన్‌లో ఎన్యూమరేషన్ ఫామ్‌లు నింపారని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 43 శాతం ఎన్యూమరేషన్ ఫామ్‌లు రిసీవ్ చేసుకుని.. వాటి వివరాలను డిజిటలైజ్ చేశామని పేర్కొన్నారు. ఓటరును భయపెట్టి, ఎన్యూమరేషన్ ఫామ్ ఇవ్వకుండా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ హెచ్చరించారు. ఓటు హక్కుకు, సంక్షేమ పథకాలకు ఎలాంటి సంబంధం లేదని ఆయన వివరించారు. మీ ఓటు హైదరాబాద్‌లో ఉన్నా లేక గ్రామాల్లో ఉన్నా సంక్షేమ పథకాలు ఎక్కడికి పోవని అన్నారు. ఃూఎఫీ ప్రక్రియలో నిర్లక్ష్యంగా వహించిన ఓ ంఇఫీక్షను ఇప్పటికే సస్పెండ్ చేశామని గుర్తు చేశారు. ఇంకొంత మంది బీఎల్‌వోలకు షోకాజ్ నోటీసులు ఇచ్చామని తెలిపారు. బీఎల్‌వోలు ఎలా పని చేస్తున్నారో చెక్ చేయడానికి విజిలెన్స్ అధికారులు ఫీల్డ్‌లో చెక్ చేస్తున్నారని ఆర్వీ కర్ణన్ వివరించారు.

## కిసాన్ ఘాట్ వద్ద నిరసనకు వేలాదిగా రైతుల రాక

మొదటిపేజీ తరువాయి..

తెలిపేందుకు అన్నదాతలు వస్తుండటంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రతిపాదిత భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంలో భాగంగా తక్కువ ధరకు, సబ్సిడీతో కూడిన అమెరికా వ్యవసాయ ఉత్పత్తులకు భారత మార్కెట్లను తెరవడాన్ని వ్యతిరేకిస్తూ రైతులు నిరసనకు దిగుతున్నారు. అయితే, వారిని అడ్డుకునేందుకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ఢిల్లీలోని కిసాన్ ఘాట్ వద్ద మహాపంచాయత్‌కు 'దేశ్ బచావో మోర్చా' పిలుపునిచ్చింది. దేశవ్యాప్తంగా సుమారు 550 రైతు సంఘాలు, సామాజిక సంస్థలు ఇందులో పాల్గొననున్నాయి. అయితే, నేడు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ ఢిల్లీకి బయలుదేరుతున్నట్లు ప్రకటించింది. దీంతో శంభు సరిహద్దును పోలీసులు మూసివేశారు. రైతులను అడ్డుకునేందుకు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడికక్కడ అన్నదాతలను నిలువరించేందుకు చర్యలు చేపట్టారు. బారికేడ్లు, ఇనుప కంచెలను ఏర్పాటు చేశారు. సందర్భంగా కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ పంజాబ్ నాయకుడు జర్మన్‌జిత్ సింగ్ బండాలా మాట్లాడారు. ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందం భారతీయ రైతులు, కార్మికులు, చిన్న వ్యాపారులు, విస్తృత ప్రజానీకంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు. భారతదేశంలోని చిన్న, సన్నకారు రైతుల ప్రయోజనాలను విస్మరిస్తూ అమెరికన్ కంపెనీలు, రైతులకు ప్రయోజనం చేకూర్చడమే ఈ ఒప్పందం లక్ష్యమని బండాలా ఆరోపించారు. నేడు పంజాబ్ రైతులతో పాటు హర్యానా, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ సహా పలు రాష్ట్రాల నుంచి నిరసనలో పాల్గొనేందుకు అన్నదాతలు వస్తున్నారని తెలిపారు. ఒకవేళ తాము ఢిల్లీకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకుంటే అక్కడే శాంతియుత సమావేశాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ నిరసన ఆరంభం మాత్రమేనని, ఒప్పందాన్ని కేంద్రం రద్దు చేయకపోయినా, తమ డిమాండ్లను పరిష్కరించకపోయినా ఆందోళనను తీవ్రతరం చేస్తామని బండాలా హెచ్చరించారు.

# పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ ఉద్రిక్తం

మొదటిపేజీ తరువాయి..

ఎదుర్కొంటున్నప్పటికీ, ప్రజల దైనందిన జీవితం దెబ్బతినకుండా చూడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పెజెష్కియన్ అన్నారు. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, ప్రజల జీవన ప్రమాణాలను కాపాడడం ప్రస్తుతం అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ఇరాన్ వ్యాప్తంగా అమెరికా దాడులు చేస్తోందని, ఆ పరిణామాలను దేశ ప్రజలు అంగీకరించాలని కోరారు. టీవల కొద్ది రోజులుగా అమెరికా-ఇరాన్ మధ్య వైమానిక దాడులు కొనసాగుతున్నాయి. హోర్ముజ్ జలసంధి ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరగడంతో ప్రపంచ చమురు సరఫరాపై కూడా ప్రభావం పడుతోంది. అయితే యుద్ధ వాతావరణం నెలకొన్నప్పటికీ, ఉద్రిక్తతలను తగ్గించేందుకు పలు దేశాలు దౌత్యపరమైన ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి. కానీ, ఇరు దేశాలు తమ తమ వైఖరిని మార్చుకోకపోవడంతో పరిస్థితి ఇంకా అనిశ్చితంగానే ఉంది. పరిస్థితులు తీవ్రమవుతున్న నేపథ్యంలో అమెరికా విదేశాంగ శాఖ కీలక ప్రకటన చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ పౌరులకు 'వరల్డ్‌వైడ్ కాషన్' పేరుతో భద్రతా హెచ్చరిక జారీ చేసింది. అమెరికన్లు విదేశాల్లో ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించింది.పశ్చిమాసియలో పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా అమెరికా ప్రయోజనాలు, పౌరులను లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ హెచ్చరిక జారీ చేసినట్లు స్టేట్ డిపార్ట్‌మెంట్ తెలిపింది. ముఖ్యంగా అమెరికా రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలను కచ్చితంగా పాటించాలని పౌరులకు సూచించింది. వసరం లేని ప్రయాణాలను నివారించాలని, జనసమ్మర్ధ ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, స్థానిక వార్తలు, భద్రతా హెచ్చరికలను నిరంతరం గమనించాలని, సమీపంలోని అమెరికా రాయబార కార్యాలయం లేదా కాన్సులేట్ సూచనలను అనుసరించాలని, అత్యవసర పరిస్థితుల్లో కుటుంబ సభ్యులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని సూచించింది. గత కొద్ది రోజులుగా ఇరాన్‌పై అమెరికా వరుస దాడులు చేస్తోంది (ఎసజీని జా ఇఃనీన్గొ÷తిఇఃబి). ఇరాన్‌లోని పలు కేంద్రాలపై వైమానిక దాడులు చేస్తోంది. అందుకు ప్రతిగా గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ విరుచుకుపడుతోంది.



ఈ నేపథ్యంలో పలు దేశాల్లో ఉన్న అమెరికా పౌరులు అప్రమత్తంగా ఉండాలని స్టేట్ డిపార్ట్‌మెంట్ హెచ్చరిక జారీ చేసింది.

# పనుల్లో జాప్యాన్ని సహించను

మొదటిపేజీ తరువాయి..

కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఇంజినీరింగ్ కళాశాల, వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణాల పురోగతిపై ఆరా తీశారు.పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసిన రేవంత్ రెడ్డి ఎడ్యుకేషన్ హబ్‌లోని ప్రతి ప్రాజెక్టు పనుల పురోగతిపై నెలవారీగా నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పనులను ప్రతీనెలా తనిఖీ చేస్తానని, నెలకు ఒకరోజు సైట్‌లోనే బస చేస్తానని సీఎం స్పష్టం చేశారు. విధుల్లో అలసత్వం వహించిన వారిని సస్పెండ్ చేసేందుకు సైతం వెనకాడబోనని తేల్చి చెప్పారు. ఈ ప్రాజెక్టుల కింద భూముల కోల్పోయిన రైతులకు వచ్చే వారంలోగా ఫ్లాట్లు ఇవ్వాలని సీఎం ఆదేశించారు.మక్తల్-నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించి అదనపు పంపుల ఏర్పాటుకు అవసరమైన సివిల్ పనులన్నింటినీ వర్క్ ఆర్డర్ ఇచ్చి పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సెప్టెంబర్ లోగా ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అవసరమైతే ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి భూసేకరణ పూర్తి చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు.



CHANGE OF NAME

I, DASARI RAJU, (New Name) R/o Mondrai Village, Sangem Mandal, Warangal District. I Have Changed my name From RAMESH D (Old Name) TO DASARI RAJU (New Name) for all Future purposes.

## మెడికల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

– ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు




**మంచిర్యాల, 21, జులై (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి, మాతా–శిశు ఆసుపత్రిలో పనిచేస్తున్న మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులు ఎన్నో సమస్యలతో విధులు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వం వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు మంగళవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యాలు పూర్తిస్థాయిలో అమలు చేయాలని, వారి కుటుంబ సభ్యుల పేర్లను ఈఎస్ఐలో నమోదు చేసి ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అర్హులైన ప్రతి కార్మికుడికి వెంటనే ఈఎస్ఐ గుర్తింపు కార్డులు జారీ చేయాలని అన్నారు. అదేవిధంగా, ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు అమలు చేస్తున్న వేతన విధానాన్ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా అమలు చేసి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందించేందుకు కాంట్రాక్ట్ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారికి కనీస హక్కులు, సంక్షేమ సౌకర్యాలు అందకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఉద్యోగ భద్రత, సమయానికి వేతనాల చెల్లింపు, ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టబద్ధ హక్కులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టాల్సి వస్తుందని మేకల దాసు హెచ్చరించారు. కార్మికుల సంక్షేమం పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను వివరించి, ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని కోరారు.

## యోగతో ఆరోగ్యమే కాదు.. విలువలతో కూడిన జీవితానికి బాటలు

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం





**మంచిర్యాల, 21, జులై (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో చరిత్ర, సంస్కృతి--వారసత్వ అధ్యయనంలో భాగంగా విద్యార్థినుల్లో ఆరోగ్యకరమైన జీవనశైలి, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించేందుకు "యోగ -- ఆరోగ్యం, సంస్కృతి, వ్యక్తిత్వ వికాసం" అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కళాశాల చరిత్ర విభాగాధిపతి పి. సత్యరాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు కె. వెంకటేశ్వర్లు విద్యార్థినులకు యోగాసనాల ప్రాముఖ్యత, వాటిని ప్రతిరోజూ ఆచరించడం వల్ల కలిగే శారీరక, మానసిక ప్రయోజనాలను వివరించారు. అలాగే సత్ప్రవర్తన, క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక సమస్యల పట్ల యువత బాధ్యత, మాదకద్రవ్యాల నివారణ, ఒత్తిడి నిర్వహణ, సమాజ సేవ వంటి అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అనంతరం పలు యోగాసనాలను ప్రదర్శించి వాటి సాధన విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ మాట్లాడుతూ, యోగ భారతీయ సంస్కృతికి ప్రతీక అని, ఇది శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రతను పెంపొందిస్తుందని తెలిపారు. విద్యార్థినులు ప్రతిరోజూ కొంత సమయం యోగాభ్యాసానికి కేటాయించి ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, మంచి విలువలు, క్రమశిక్షణతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయని అ న్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

## చౌక ధరల దుకాణాల నిర్వాహకులతో సమీక్ష సమావేశం



**సారంగాపూర్, జూలై 21 ప్రజా జ్యోతి :** సారంగాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో చౌక ధరల దుకాణాల (రేషన్ షాపుల) నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తహసీల్దార్ బి. విజయకాంత్ రావు అధ్యక్షత వహించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.రేషన్ కార్డుదారుల ఆధార్ ధ్రువీకరణ ప్రక్రియను నెలాఖరులోగా వంద శాతం పూర్తి చేయాలని నిర్వాహకులను ఆయన ఆదేశించారు. ఆధార్ ఈ–కేవైసీ ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకట నర్సయ్య,చౌక ధరల దుకాణాల సంఘం అధ్యక్షులు నారాయణ రెడ్డి,రేషన్ డీలర్స్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మొదటి అర్ధవార్షిక సేవా నివేదికలో నిర్మల్ జిల్లా పోలీసు శునక దళం ప్రతిభకు రాష్ట్ర స్థాయి గుర్తింపు

శునక దళం, డాగ్ హ్యాండ్లర్లను అభినందించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



**ఖానాపూర్ జూలై 21 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా పోలీస్ విభాగంలో (డాగ్ స్క్వాడ్) శునక దళం రాష్ట్రస్థాయిలో వెలగడం దీనికి కృషి చేసిన శునక దళ పోలీసులను జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ప్రశంసించారు.

తెలంగాణ పోలీసు ఇంటెలిజెన్స్ విభాగం విడుదల చేసిన 2026 తొలి అర్ధవార్షిక సేవా నివేదిక (జనవరి--జూన్)లో నిర్మల్ జిల్లా పోలీసు శునక దళం (డాగ్ స్క్వాడ్) అత్యుత్తమ పనితీరుకు రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు దక్కాయి. ఈ నివేదికలో నిర్మల్ జిల్లా పరిధిలో నమోదైన హత్య, అనుమానాస్పద మృతి, దొంగతనం, ఆలయ చోరీ, మాదకద్రవ్యాల కేసులతో పాటు పలు కీలక కేసుల్లో పోలీసు శునకాలు" యామి, జెస్సీ, బోల్ట్" సంఘటన స్థలాల్లో కీలక ఆధారాలను గుర్తించడం, నిందితుల జాడలను కనిపెట్టడం, దర్యాప్తును వేగవంతం చేయడంలో విశేష పాత్ర పోషించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శునకాలతో సమన్వయంగా విధులు నిర్వహించి కేసుల ఛేదనలో కీలక పాత్ర పోషించిన ఏఆర్పీసీ జి.పరమేశ్వర్, ఏఆర్పీసీ కె.శ్రీనివాస్, ఏఆర్పీసీ జి.సాయేం దర్లను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, నేరాల దర్యాప్తులో శునక దళం అందించే సేవలు అమూల్యమైనవని, శాస్త్రీయ దర్యాప్తులో పోలీసు శునకాల పాత్ర రోజురోజుకూ మరింత కీలకంగా మారుతోందని తెలిపారు. ఇదే నిబద్ధత, క్రమశిక్షణతో భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించి జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని డాగ్ హ్యాండ్లర్లను ప్రోత్సహించారు. నిర్మల్ జిల్లా పోలీసు శునక దళం సాధించిన ఈ రాష్ట్రస్థాయి గుర్తింపు జిల్లా పోలీసు శాఖకు గర్వకారణమని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐ కృష్ణ, జిల్లా డాగ్ స్క్వాడ్ ఇన్చార్జి ఆర్ఐ శేఖర్, రామకృష్ణ, ఆర్ఎస్ఐలు, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రధానమంత్రి క్షమాపణలు చెప్పాలి

- తక్షణమే ధర్మేంద్ర ప్రధాన్ ను కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి
- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పనితీరుపై సమీక్ష నిర్వహించి అవసరమైన సంస్కరణలు చేపట్టాలి
- నీట్ రద్దు కారణంగా ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు నష్ట పరిహారం అందించాలి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి డిమాండ్



**బోథ్, జూలై 21 (ప్రజా జ్యోతి) :** నీట్ పేపర్ లీకేజీ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ పార్లమెంట్ వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించిన విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు జరిపిన లాఠీ చార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం ప్రజాస్వామ్య భారతదేశంలో మాయని మచ్చగా నిలిచిపోతుందని, దీనికి బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం దేశ యువతకు విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి డిమాండ్ చేశారు. ప్రస్తుతం నడుస్తున్న పార్లమెంట్ సమావేశాల్లోనే నీట్ పేపర్ లీకేజీ బాధితులకు న్యాయం జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని, కేంద్ర మంత్రి మండలి నుండి విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ని భర్త రఫ్ చేయాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పనితీరుపై సమీక్ష నిర్వహించి అవసరమైన సంస్కరణలు చేపట్టాలని, విద్యార్థుల భవిష్యత్తు, ప్రతిభ,కష్టానికి రక్షణ కల్పించేలా పరీక్ష వ్యవస్థను బలోపేతం చేయాలని, పరీక్షల నిర్వహణలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని సాంకేతిక భద్రతను పెంచాలని, పేపర్ లీకేజీలను అరికట్టేందుకు కఠినమైన చట్టాలు సమర్థవంతమైన వ్యవస్థను తీసుకురావాలని డిమాండ్ చేశారు.

తక్షణమే విద్యార్థులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపి ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలని, సోనం వాంగ్చుక్ ని పోలీసుల ఆధీనంలో నుంచి విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రోడ్డు విస్తరణ, డ్రైనేజీ పనులను పునర్ ప్రారంభం చేయించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్‌కు వినతించిన

ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్



**ఖానాపూర్ జూలై 21 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలో ప్రధాన రహదారి విస్తరణతో పాటు డ్రైనేజీ,సెంట్రల్ లైటింగ్ పనులను పునర్ ప్రారంభించాలని మంగళవారం నిర్మల్ జిల్లా కార్యాలయంలో కలెక్టర్ భవేష్ మిశ్రా కివినతి పత్రాన్ని అందజేసిన ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్, కౌన్సిలర్లుఈ సందర్భంగా మాట్లాడుతూ ఖానాపూర్ పట్టణంలో గత కొన్ని సంవత్సరాల కిందట ప్రారంభమైనటువంటి ప్రధాన రహదారి, డ్రైనేజీ సెంట్రల్ లైటింగ్ పనుల కొంతమంది రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి ఇండ్ల యజమానులు కోర్టు నుండి స్టే తెచ్చుకొని పనులను ఆపివేయడం జరిగింది అందువల్ల రోడ్డు విస్తరణ సెంట్రల్ లైటింగ్ డ్రైనేజీ పనులు వెనుక బడిపోయి ఇంకా ఇప్పటికి పూర్తి కాకపోవడంతో ఖానాపూర్ పట్టణంలో వాహనాల రవాణా పెరిగిపోయి ట్రాఫిక్ సమస్యలు ఏర్పడి వాహనదారులు ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురై చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని కావున సంబంధిత అధికారులు కాంట్రాక్టర్ తో మాట్లాడి తిరిగి రోడ్డు విస్తరణ డ్రైనేజ్ సెంట్రల్ లైటింగ్ పనులను పునర్ ప్రారంభం చేయించగలరని అన్నారు అలాగే బస్టాండ్ నుండి శ్రీరామ్ నగర్ గోదావరి నది తీరం వరకు నూతన రోడ్డు మంజూరు చేయించాలని ఇప్పుడు ఉన్నటువంటి రోడ్డు వెడల్పు లేక గోదావరి నది తీరం వద్ద ప్రతివారం పండుగలు జరుపుకునే పుణ్య స్నానాలకు వచ్చే భక్తులకు ఎవరైనా మరణించినప్పుడు అంత్యక్రియలకు వచ్చే వారికి అందరికీ ఇరుకైన ఒకే దారి కావడంతో ఇబ్బందులకు గురవుతున్నారని అగ్ని ప్రమాదాలు ఏమైనా ప్రమాదాలు జరిగితే అబులెన్స్ ఫైరింజన్ ఇరుకైనా రోడ్ల వాళ్ళ కాలనిలోకి రాలేక పోతున్నాయి అని బస్టాండ్ దగ్గర ఉన్నటువంటి సదర్మాట్ కెనాల్ పైనుండి నూతన బ్రిడ్జి మంజూరు చేయించి గోదావరి నది తీరం వరకు రోడ్డు వేయించగలరని శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన రైతులు కూడా వారికి సంబంధించిన పంట పొలాలలో నుంచి రోడ్డు వేయడానికి స్థలాలను కేటాయించడానికి సిద్ధంగా ఉన్నారని వెంటనే నూతన రోడ్డును మంజూరు చేయించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ నాయకులు బొప్పరపు సత్యవతి, ప్రకాష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## భీమారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా







**మంచిర్యాల, 21, జులై (ప్రజాజ్యోతి) :** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం భీమారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్ నిర్వహణ, శాంతిభద్రతలు, ప్రజలకు అందిస్తున్న సేవలపై సమీక్ష నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న సీపీ ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి, విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పనితీరును సమీక్షించారు. అనంతరం స్టేషన్‌కు సంబంధించిన వివిధ రికార్డులను పరిశీలించారు. ఎస్ఐ, స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్‌లైన్‌లో కేసుల నమోదు, రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియపై ఆరా తీశారు. స్టేషన్ పరిధిలో నమోదవుతున్న నేరాల స్వభావం, గ్రామాల్లో శాంతిభద్రతల పరిస్థితి, స్టేషన్ నిర్వహణ తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఐదు ఎస్ (5ఎస్) విధానంలో భాగంగా పోలీస్ స్టేషన్‌ను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, బాధితులకు, ప్రజలకు సత్వర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు, ఇతర నేరస్తుల ఇళ్లను తరచుగా తనిఖీ చేయడంతో పాటు వారి కదలికలు, కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని సూచించారు. అదేవిధంగా, స్టేషన్ పరిధిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించిన సీపీ, తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్‌స్పాట్లను గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ నిర్వహణలో పారదర్శకత, సమర్థత, ప్రజా సేవలకు ప్రాధాన్యం ఇవ్వాలని సీపీ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు.

## ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడికి నిరసన తెలిపే హక్కు ఉన్నది

– పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ – జంతర్‌మంతర్ ఘటనలో గాయపడిన బాధితులను పరామర్శ



**మంచిర్యాల, 21, జులై (ప్రజాజ్యోతి) :** ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడికి నిరసన తెలిపే హక్కు ఉందని, ఆ హక్కులను అణచివేసే విధంగా వ్యవహరించడం సరికాదని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో గాయపడిన బాధితులను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పరామర్శించారు. ఈ సందర్భంగా ఢిల్లీలోని రామ్ మనోహర్ లోహియా (ఆర్ఎంఎల్) ఆసుపత్రిని సందర్శించిన ఆయన చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, బాధితులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. జంతర్‌మంతర్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలు, మహిళలు, ఇతర ఆందోళనకారులపై పోలీసులు దురుసుగా వ్యవహరించి, లాఠీచార్జ్ చేయడంతో పాటు గ్యాస్ బాంబులు ప్రయోగించారని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో పలువురు గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న పిల్లలు, మహిళలు, ప్రజలపై పోలీసులు దాడులకు పాల్పడడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని వైద్యులను కోరిన ఎంపీ, వారికి అవసరమైన అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## ఉట్నూరులో టీఎన్జీవోస్ యూనిట్ నూతన కమిటీ ఎన్నిక



**అదిలాబాద్ టౌన్, జూలై 21 (ప్రజాజ్యోతి) :** అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఐటిడిఏ ఆవరణలో టీఎన్జీవోఎస్ యూనిట్ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా జీ. నితిన్ కుమార్ వ్యవహరించారు. టీఎన్జీవోస్ ఉట్నూర్ యూనిట్ అధ్యక్షులుగా ఎండి.తౌసిఫ్, సెక్రటరీగా ఎన్.రవీందర్, ఉపాధ్యక్షులుగా ఎం.ముకుంద రావు, బి.రవీందర్, టి. రోహిణి, జాయింట్ సెక్రెటరీలుగా కలీమ్ అన్సారి, పృధ్విరాజ్, ఏ.స్రవంతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పిహనుమంత్, కోశాధికారిగా ఎస్.తరుణ్ యాదవ్, పబ్లిక్ సెక్రెటరీగా మిర్జా ముంతాజ్ అలీ బేగ్, ఈసీ మెంబర్లుగా జి. గంగామణి, ప్రవీణ్ కుమార్, జాదవ్ హిరాలాల్, సాయి కృష్ణ, సతీష్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో నూతనంగా ఎన్నికైన సభ్యులను టీఎన్జీవో జిల్లా సెక్రెటరీ ఏ. నవీన్ కుమార్ శాలువాలతో సత్కరించి నియామక పత్రాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఉద్యోగుల పడుతున్న ఇబ్బందులు, ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపజేసేలా సంఘం పనిచేస్తోందన్నారు. నూతన కమిటీ సభ్యులు సంఘం బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. నూతన కమిటీ కాలపరిమితి 2026 సంవత్సరం నుండి 2029 సంవత్సరం వరకు ఉంటుందని తెలియజేశారు.

## ఈ నెల 23న కలప వేలం

ఎఫ్డీవో రామ్మోహన్



**జన్నారం, జూలై 21 (ప్రజాజ్యోతి) :** ఈ నెల 23 గురువారం రోజున మండల కేంద్రంలోని కలప డిపోలో కలప వేలం నిర్వహించనున్నట్లు జన్నారం ఎఫ్డీవో రామ్మో హన్ తెలిపారు.ఈ కలప వేలంలో మొత్తం 204 టేకు కలప లాట్లు(55.461 ఘ.మీ) అందుబాటులో ఉందని అందులో సుమారు 150 టేకు కలప లాట్లను కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ శాంతారాం ఆదేశాల మేరకు ప్రారంభ వేలం ధరపై 20 శాతం తగ్గింపుతో బహిరంగబలం ద్వారా విక్రయించబడునని తెలిపారు. కలప అవసరం ఉన్నవాళ్లు ఈ వేలంలో పాల్గొని నాణ్యమైన కలపను దక్కించుకోవచ్చని ఎఫ్‌డిఓ రామ్మోహన్ తెలిపారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు



**జన్నారం, జూలై 21 (ప్రజాజ్యోతి) :** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే 84వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ జన్నారం మండల అధ్యక్షుడు నందు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేసిన గొప్ప నాయకుడు మల్లికార్జున గారికి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేకల మాణిక్యం, సోహెల్ షా, దాసరి గణేష్, బాదావత్ సుధాకర్ నాయక్, రేగుంట ప్రదీప్, గుగ్లావత్ రవి నాయక్, దాముఖ కరుణాకర్, మామిడిపల్లి ఇందయ్య, షహీన్ ఫాతిమా, దుమల్ల ప్రవీణ్, షాకీర్ అలీ, వేముల నాగేష్, కామెరా శివాజీ, ఈర్నాల గంగన్న, ఏజాజ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ సభకు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు



**జన్నారం, జూలై 21 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా లక్షెటిపేట లో మంగళవారం నిర్వహించనున్న రైతు సదస్సు కు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రానున్న నేపథ్యంలో ఖానాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను కొనసాగిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ హయాంలో రైతులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని పేర్కొన్నారు. పండిన పంటకు గిట్టుబాటు ధర అందించడం లేదన్నారు. రైతులకు విత్తనాలు, ఎరువులు సక్రమంగా అందించడంలో విఫలమయ్యారన్నారు. రానున్న రోజుల్లో రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తారన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బాలికల విద్యాభివృద్ధికి అందరి తోడ్పాటు అవసరం

- ప్రతిభ కనబరిచిన 15 మంది విద్యార్థినులకు కలెక్టర్ ఆదర్శ్ సురభి సత్కారం

వనపర్తి ప్రతినిధి, జూలై 21 (ప్రజాజ్యోతి): బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం మాత్రమే కాకుండా స్వచ్ఛంద సంస్థలు, సమాజంలోని ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. గ్రామీణ భాగస్వామ్య సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం వనపర్తిలో నిర్వహించిన ప్రతిభా పురస్కారాల



కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పదో తరగతి తెలుగు మాధ్యమంలో అత్యధిక మార్కులు సాధించిన జిల్లా వ్యాప్తంగా 15 మంది విద్యార్థినులను ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు, మొక్కలతో సత్కరించారు. విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థినుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను కూడా సన్మానించారు. కార్యక్రమంలో డీఈవో యాదయ్య, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రంజిత్ రెడ్డి, పి ఐ పి వ్యవస్థాపకులు నాగేంద్ర స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో విద్యార్థులపై పోలీసుల దాడి అమానుషం

- దాడిని ఖండించిన టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ. ఖాదర్ పాషా

వనపర్తి, జూలై 21 (ప్రజాజ్యోతి): ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేపట్టిన విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులపై పోలీసులు లాఠీచార్జి, రబ్బర్ బుల్లెట్లు, విషవాయువులను ప్రయోగించడం అమానుషమని తెలంగాణ జనసమితి (టీజేఎస్) వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ. ఖాదర్ పాషా మంగళవారం ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. నీట్ పేపర్ లీకేజీ, విద్యాశాఖ వైఫల్యం, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల వంటి సమస్యలపై ప్రశ్నించిన వారిపై దమనకాండకు పాల్పడడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అన్నారు. ఢిల్లీ పోలీసుల చర్యలపై వెంటనే పూర్తిస్థాయి విచారణ జరిపించి, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు



తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, నీట్ పరీక్ష అక్రమాలపై సమగ్ర విచారణ నిర్వహించి, విద్యార్థుల స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రజాస్వామ్యబద్ధంగా తమ హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులు, నిరుద్యోగుల గొంతు నొక్కే ప్రయత్నాలను సహించబోమని ఖాదర్ పాషా హెచ్చరించారు.

# సంక్షోభంలో విద్యారంగం

- గిరిజన ఆదివాసి విద్యార్థులకి విద్య అందని ద్రాక్ష
- సిపిఎం అచ్చంపేట మండల కార్యదర్శి వర్ధం సైదులు

నాగర్ కర్నూల్ జులై 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) అచ్చంపేట:–ప్రభుత్వ విద్యా రంగంలో సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు అచ్చంపేట మండల కార్యదర్శి వర్ధం సైదులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆర్టీవో కార్యాలయం ముందు ఆందోళన వ్యక్తం చేశారు అనంతరం డిమాండ్లతో కూడిన వినపత్రాన్ని ఆర్టీవో ఆఫీస్ సిబ్బంది డిటి నజీర్ గారికి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వర్ధం సైదులు మాట్లాడుతూ.. అచ్చంపేట నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యారంగం బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకి అందని ద్రాక్ష లాగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు అచ్చంపేట మండలం లో గిరిజన తండాలో 14 పాఠశాలలు మూసివేశారని వారు ఆరోపించారు వాటిలో నక్కెర్లపెంట. దర్శన్ గడ్డ. వంక మూతి తండా పెద్ద వాగు తండా కుర్ర తండా కేశవ తండా దుబ్బ తండా మార్లబాండు తండా ఇలా పూర్తిస్థాయిలో తండాలలో బడిని బందు చేయడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన విద్యార్థుల మరియు ఆదివాసి విద్యార్థులకి విద్య అనేది పూర్తిస్థాయిలో అందనీ దాక్షలాగా మారిందని వారు అన్నారు ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తామని చెప్తూ మరోపక్క మూసి వేసే పనిలో ముందుందని వారు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలైన విద్యార్థులకు పూర్తి స్థాయిలో విద్య అందకుండా



చేయాలని కంకణం కట్టుకుందని వారు గుర్తు చేశారు ప్రభుత్వారంగం విద్యాసంస్థలనుకాపాడుకోవాలని వారు గుర్తు చేశారు ప్రస్తుతం ఉన్న పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి టీచర్ పోస్టులను భర్తీ చేసి విద్యార్థులకి నాణ్యమైన విద్యను అందించాలని వారు డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు తక్షణమే డిప్యూటేషన్లను రద్దుచేసి ఉన్న విద్యార్థులకి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు
ప్రభుత్వ పాఠశాలల్లో వర్షాకాలం కురిస్తే పాఠశాలలు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయని వాటిని బాగు చేసి విద్యార్థులకు అందించాలని వారు కోరారు విద్యార్థులకి నాణ్యతమైన ఆహారం మెనూ ప్రకారం అందించాలని కోరారు తెలంగాణలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ బడులను మూసివేయాలని ఆలోచనలను మానుకొని ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని వారు డిమాండ్ చేశారు లేకుంటే పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు
ఈ కార్యక్రమంలో సిపిఎం టౌన్ సెక్రెటరీ రాములు గారు నాయకులు నాయకులు చరణ్ లక్ష్మణ్ ఇస్సాక్ మల్లేష్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# తరగతి గదిలో మాజీ మంత్రి... విద్యార్థులకు ప్రత్యేక పాఠం!

- ఉపాధ్యాయుడై చిన్నారులను ఆకట్టుకున్న నిరంజన్‌రెడ్డి
- ఓటరు జాబితా సవరణ ప్రచారంలో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, జూలై 21 (ప్రజాజ్యోతి): పారదర్శక ఓటరు జాబితా ద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలనే






లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మంగళవారం వనపర్తి మండలం అంజనగిరి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఆయన కొద్దిసేపు ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు బోధించారు. విద్యార్థులు ప్రతిరోజూ పరిశుభ్రత పాటించాలని, శాకాహారాన్ని అలవాటు చేసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు మేధోశక్తి కూడా పెరుగుతుందని సూచించారు. కూరగాయలు, ఆకుకూరల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. "నేను చిన్నప్పుడు క్యారెట్ ఎక్కువగా తినకపోవడం వల్లే కళ్లద్దాలు వచ్చాయి" అంటూ చమత్కరించి విద్యార్థులను నవ్వించారు. అనంతరం బ్లాక్‌బోర్డుపై నియోజకవర్గం, గ్రామాలు, రాష్ట్రాల పేర్లు రాసి విద్యార్థులను ప్రశ్నించగా వారు ఆసక్తిగా సమాధానాలు చెప్పడంతో వారిని అభినందించారు. ఉపాధ్యాయులు కూడా పిల్లల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై మరింత అవగాహన కల్పించాలని సూచించారు. ఇక ఎస్ఐఆర్ కార్యక్రమంపై గ్రామస్తులతో మాట్లాడిన నిరంజన్‌రెడ్డి, ప్రతి అర్హుడూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగస్వామి కావాలని, సరైన ఓటరు జాబితానే బలమైన ప్రజాస్వామ్యానికి పునాదని పేర్కొన్నారు. మాజీ మంత్రి విద్యార్థులతో మమేకమై బోధించడం గ్రామస్థులను ఆకట్టుకుంది. పదవి ఉన్నా లేకపోయినా ప్రజలతో అనుబంధాన్ని కొనసాగిస్తూ సేవాభావంతో వ్యవహరిస్తున్నారని స్థానికులు కొనియాడారు. పాఠశాలను సందర్శించి తమ యోగక్షేమాలు తెలుసుకున్నందుకు ఉపాధ్యాయులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె. మాణిక్యం, రఘువర్ధన్‌రెడ్డి, రవిప్రకాశ్‌రెడ్డి, మాధవ్‌రెడ్డి, నాగవరం నరేష్, దేగ మహేశ్వర్‌రెడ్డి, చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల నివారణకు శాఖల సమన్వయంతో కృషి చేయాలి:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల జూలై 21(ప్రజా జ్యోతి ప్రతినిధి): రహదారి ప్రమాదాల నివారణకు శాఖల సమన్వయంతో కృషి చేయాలి: కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రహదారి ప్రమాదాల వల్ల ప్రతి ఏడాది అనేక మంది ప్రాణాలు కోల్పోతుండటంతో పాటు పలువురు తీవ్రంగా గాయపడుతు న్నారని,సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రహదారి ప్రమాదాల నివారణకు సమర్థ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు.జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై మంగళవారం హైదరాబాద్ నుంచి బీసీ సంక్షేమ,రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా రహదారుల భద్రత కోసం చేపడుతున్న






చర్యలకు జిల్లాల పరిధిలోని సంబంధిత శాఖల అధికారులు పూర్తి సహకారం అందించాలని సూచించారు.రవాణా, పోలీసు,ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులతో కలిసి జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీలను చురుకుగా నిర్వహించాలని,జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీలు,హైవే సేఫ్టీ టాస్క్ ఫోర్స్ కమిటీలతో తరచూ సమావేశాలు నిర్వహిస్తూ ప్రమాదాల నివారణకు కార్యాచరణ రూపొందించాలని మంత్రి ఆదేశించారు.
అనంతరం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా,రోడ్ సేఫ్టీ కమిటీలు ఇప్పటివరకు చేపట్టిన రహదారి భద్రతా కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.జాతీయ రహదారులపై పెట్రోలింగ్ వాహనాల సేవలు,బ్లాక్‌స్పాట్ల వద్ద తీసుకుంటున్న భద్రతా చర్యలపై సమీక్షించారు.హైవే స్థలాలను ఆక్రమించి ఏర్పాటు చేసిన డాబాలు,ఇతర నిర్మాణాల యజమానులకు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.రహదారి భద్రతకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలు,నిర్వహించిన సమావేశాలు,భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై ఎప్పటికప్పుడు సమగ్ర నివేదికలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు.
ఈ సమావేశంలో కలెక్టరేట్ ఇన్‌చార్జి ఏవో మంజుల,నేషనల్ హైవే రెసిడెంట్ ఇంజనీర్ బాలచందర్,రవాణా,ఆర్ అండ్ బి శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై కఠిన చర్యలు చేపట్టాలి

- అక్రమ పార్కింగ్, ఆక్రమణల తొలగింపు తోపాటు బ్లాక్‌స్పాట్ల పరిష్కారానికి వేగం
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

వనపర్తి, జూలై 21 (ప్రజాజ్యోతి): జిల్లాలో రహదారి భద్రతను మరింత సమర్థవంతంగా అమలు చేసి ప్రమాదాలను తగ్గించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర రహదారులు–భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్ జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్, ఎస్పీ సునీతారెడ్డి, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరయ్యారు. సమావేశంలో వికాస్‌రాజ్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు కమిటీ ఆదేశాల మేరకు జాతీయ రహదారుల వెంట ట్రక్కులు, భారీ వాహనాల అక్రమ పార్కింగ్‌ను పూర్తిగా నివారించాలని సూచించారు. నిర్దేశిత ప్రాంతాలు మినహా ఎక్కడా పార్కింగ్‌కు అనుమతి ఇవ్వొద్దని, రహదారులపై ఆక్రమణలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయిలో పోలీసు, ఆర్అండ్‌బీ, జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) అధికారులతో టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు చేపట్టాలని సూచించారు. హైవేలపై పెట్రోలింగ్ వాహనాలు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చూడడంతో పాటు వాటిలో అత్యవసర సహాయక సామగ్రి తప్పనిసరిగా ఉండాలని




తెలిపారు. జిల్లాలోని ట్రామా కేర్ కేంద్రాలు, ఆసుపత్రుల వివరాలను మ్యాపింగ్ చేసి అత్యవసర సేవలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అలాగే ప్రమాదాలకు కారణమవుతున్న బ్లాక్‌స్పాట్లను గుర్తించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ రహదారులపై అక్రమ ఆక్రమణల తొలగింపు, నిషేధిత ప్రాంతాల్లో పార్కింగ్ నియంత్రణ, రోడ్డు భద్రతా తనిఖీలు, సమర్థవంతమైన పహారా తదితర చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా హైవేస్ టాస్క్‌ఫోర్స్‌ను మరింత చురుకుగా పనిచేసేలా చూడడంతో పాటు జిల్లా రహదారి భద్రతా కమిటీ నిర్ణయాలను వెంటనే అమలు చేసి ఆక్రమణల తొలగింపు చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రోడ్లు–భవనాల శాఖ ఈఈ పరిమళ, డీటీవో సురేష్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటలను ప్రోత్సహించాలి-సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల జూలై 21(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించేలా వ్యవసాయ శాఖ అధికారులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు.అలాగే సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వ్యవసాయం, విద్యుత్,వైద్యం,గ్రామీణాభివృద్ధి తదితర అంశాలపై జిల్లా స్థాయి అధికారులతో గూగుల్ మీట్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రతి గ్రామంలో కూరగాయల విత్తనాల ప్యాకెట్లను ఉచితంగా పంపిణీ చేసినందున రైతులు కూరగాయల సాగుతో పాటు ఆయిల్ పామ్ తోటల పెంపకంపై కూడా దృష్టి సారించేలా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు.విబీజీ–రాంజీ పథకంపై రైతులకు విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు.వనమహోత్సవంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటాలని,పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సమావేశాలు నిర్వహించి ఆరుతడి పంటలు,పారిశుధ్యం,తాగునీటి సంరక్షణ,సీజనల్ వ్యాధుల నివారణ తదితర అంశాలపై






గ్రామాల్లో తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. కమ్యూనిటీ ఇంకుడు గుంతల నిర్మాణంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో బోర్‌వెల్ రీఛార్జ్ పనులు చేపట్టాలని,పైప్‌లైన్ లీకేజీల వల్ల తాగునీరు కలుషితం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ నెల 22న మండల స్థాయిలో,23వ తేదీ నుంచి గ్రామ స్థాయిలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సంధ్య కిరణ్మయి,డీఆర్‌డీఓ ముషాహిదా బేగం,జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటనారాయణ,డీపీఓ శ్రీకాంత్,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పార్టీ శ్రేణులు... సర్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

నాగర్ కర్నూల్ జులై 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) ప్రజాస్వామ్యంలో ఓటు చాలా కీలకమని.. సర్ లో భాగంగా బి ఆర్ ఎస్ శ్రేణులు... ప్రజలు ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ స్పష్టం చేశారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని వివిధ కాలనీలో పార్టీ శ్రేణు లతో కలిసి,స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై ప్రత్యేక దృష్టి సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్లో భాగంగా ఎవరు గందరగోళాగోళానికి లోను అవ్వద్దని ఆయన వ్యాఖ్యానించారు. అదే మాదిరిగా సర్ ఫామ్ లో ఎడమవైపు 2002లో ఓటర్ ఐడి ఉన్నవారు అక్కడ ఫామ్ ఫీల్ చేయాలని.. అదే మాదిరిగా కొత్తవాళ్ల ఓటర్ల నమోదు ప్రక్రియను కుడి భాగంలో ఫామ్ నమోదు చేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అదే మాదిరిగా గతంలో 2002లో



చేసిన ప్రక్రియ మళ్ళీ 2026 చేస్తున్నారని తద్వారా ఈ అవకాశాన్ని జారా విడుచుకోకుండా... ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు కార్యక్రమానికి తమ బాధ్యతగా ఫామ్ నమోదు చేసి బిఎల్ఓలోకి ఇవ్వాలని ఆయన ప్రజలకు కోరారు. అదేవిధంగా పార్టీ శ్రేణులకు కూడా పట్టణ కేంద్రంలోని అన్ని వార్డులలో ఏ ఒక్కరి ఓటు పోకుండా జాగ్రత్త వహించి, ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ సూచించారు . ఆయన వెంట మాజీ కౌన్సిలర్ రమేష్ రావు, అంతటి శివ, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు అన్వర్ చారి తదితరులు ఉన్నారు.

# ప్రశ్నిస్తే గొంతుకలపై లాఠీ చార్జా ?


-విద్యార్థుల గొంతు నొక్కేయాలనుకుంటున్నారా?
- ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జిని ఖండిస్తూ
- అచ్చంపేటలో ఏఐఎస్ఎఫ్ నిరసన సమావేశం

నాగర్ కర్నూల్ జులై 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థి, యువజన సంఘాలపై పోలీసులు జరిపిన లాఠీచార్జీని తీవ్రంగా ఖండిస్తూ, ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలోని కార్యాలయంలో మంగళవారం నిరసన సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐఎస్ఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి బలుముల ప్రేమకుమార్ మాట్లాడుతూ, ప్రశ్నించే విద్యార్థులపై గొంతు కుల పై ప్రభుత్వం పోలీసు బలగాలను ప్రయోగించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఇది ముమ్మాటికి అప్రజాసామికమని అన్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు సమాధానం చెప్పాల్సిన కేంద్ర ప్రభుత్వం, లాఠీచార్జీలతో ఉద్యమాలను అణచివేయాలని ప్రయత్నించడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు. విద్యార్థులు గొంతమ్మ కోరికలు ఏమి కోరలేదని వారు ఆరోపించారు.దేశంలో 2014 నుండి ఇప్పటి వరకు సుమారు 152 పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని పేర్కొంటూ, వరుస పేపర్ లీకేజీలు దేశ విద్యా వ్యవస్థపై విద్యార్థుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు లక్షల రూపాయలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకుని, ఎన్నో ఆశలతో పరీక్షలకు హాజరవుతుంటే, ప్రశ్నాపత్రాల లీకేజీల కారణంగా వారి భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా 2026 నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీ లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతోచెలగాట మాడిన ఘటనగా పేర్కొంటూ, పరీక్షల పారదర్శకతను కాపాడడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ వైఫల్యానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్లతో విద్యార్థి, యువజన సంఘాలు ఢిల్లీలోని జంతర్ మంతర్ నుండి పార్లమెంట్ వైపు శాంతియుతంగా చేపట్టిన నిరసన ప్రదర్శనను పోలీసులు అడ్డుకొని లాఠీచార్జీ చేయడం, పలువురు విద్యార్థి నాయకులను గాయపరచడం, అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని ఆరోపించారు. ప్రశ్నించే ప్రతి గొంతును బలవంతంగా అణచివేయాలని ప్రయత్నించడం దేశ భవిష్యత్తుకు ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గాయాలు శరీరానికే. సంకల్పానికి కాదు. లాఠీలతో ఉద్యమాలను ఆపలేరు. విద్య హక్కు కోసం, విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాటం నిరంతరం కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు. సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, ప్రశ్నలకు సమాధానం లాఠీచార్జీ కాదని, పేపర్ లీకేజీలపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత పాటించాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా సమితి సభ్యులు మధు, ఫన్నీ, అర్జున్, చరణ్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా యాంకి పోలమ్మ బోనాల ఉత్సవాలు

నర్వ జులై 21 ప్రజా జ్యోతి నారాయణపేట జిల్లా నర్వ మండలంలోని యాంకి పోలమ్మ దేవాలయం వద్ద బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మండలంలోని లంకాల, యాముకి, లక్కడిదొడ్డి, గ్రామాల లలో. మంగళవారం పోలమ్మ బోనాల పండుగను. ఆయా గ్రామ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు,. ఈ సందర్భంగా కురుమ



యాదవులు బోనం. ఎత్తుకొని యాంకి చెరువు కట్ట వద్ద వెలసిన పోల. పోలమ్మ పోచమ్మ దేవాలయం వద్దకు భారీ ఎత్తున జనాలు బోనంకుండలతో నైవేద్యాలను తీసుకువెళ్లి అమ్మవారి మొక్కలను తీర్చుకున్నారు, మూడు గ్రామాలలో ఒకే రోజు పండుగను జరుపుకోవడం వలన అధిక సంఖ్యలో జనాలు రావడం జరిగింది జనాలకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నరువ ఎస్సై రమేష్ బందోబస్తు నిర్వహించి సహకరించడం జరిగింది, అన్ని గ్రామాల ప్రజలు ఇబ్బందులు లేకుండా పండుగను జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జూలై 21 :** మంగళవారం రోజున జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భూపాలపల్లి లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆంటీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం కు వరంగల్ నార్కోటిక్ పోలీస్ స్టేషన్ డీఎస్పీ పి. రమేష్ కుమార్ మరియు ఎస్సై కే శ్రీకాంత్ ప్రత్యేక అతిథులుగా హాజరై విద్యార్థులకు,డ్రగ్స్ పై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఎం సదానందంహాజరుకాగా ఎన్.ఎస్.ఎస్ పి.ఓ బి. రాజు ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకులు అధ్యాపకే తర మరియు విద్యార్థిని విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులు అరెస్ట్

**- 2100 నగదు స్వాధీనం**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 21 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఎల్కేశ్వరం గ్రామంలో గేమింగ్ యాక్ట్కు విరుద్ధంగా పేకాట ఆడుతున్నారనే సమాచారంతో మహాదేవపూర్ ఎస్సై ఎం.సాంబమూర్తి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది దాడి నిర్వహించారు.ఈ దాడిలో పేకాట ఆడుతున్న పల్లె రాజన్న, చకినాల శేఖర్,లెల్ల వెంకటస్వామి, ఎమ్మడిశెట్టి రాజేందర్, ఎల్కేశ్వరం గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.2,100/- నగదు మరియు పేక ముక్కలు స్వాధీనం చేసుకొని గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.ప్రజలు చట్టవిరుద్ధమైన పేకాట, జూదం మరియు ఇతర గేమింగ్ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఎవరైనా ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడ్డ వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై అన్నారు.

## భూక్య రామకోటిపార్థివదేహానికి నివాళులర్పించిన బి ఆర్ ఎస్ నాయకులు



**రాయపర్తి జులై 21 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బాలు నాయక్ తండా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు భూక్య రాం కోటి అనారోగ్యంతో మంగళవారం మరణించగా, రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వారి పార్థివ దేహానికి నివాళ్లు అర్పించి, అంతిమ యాత్రలో పాల్గొన్న రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఐత రామ్ చందర్ మాజీ సర్పంచ్ జగన్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.



### గబ్బట చంద్రమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**రాయపర్తి జూలై 21 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం' మైలారం గ్రామంలో గబ్బేట చంద్రమ్మ మంగళవారం అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటూ మరణించగా, వారి పార్థివ దేహానికి రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం నివాళ్లు అర్పించిన రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఎన్యూమరేషన్ ఫారముల పరిశీలన



**రాయపర్తి జులై 21 ప్రజా జ్యోతి :** రాయపర్తి మండలం జగన్నధపల్లి గ్రామంలో స్పెషల్ ఇంటెన్సీ రీవిజన్ కార్యక్రమంలో భాగంగా బి ఎల్ ఓ తో కలిసి ఎన్యూమరేషన్ ఫార్ముల నింపే ప్రక్రియ లో భాగస్వామ్యం అయి ఓటర్ లకు అవగాహనా కల్పించిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ నాయకులు,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు ఆనంతుల కృష్ణ రెడ్డి, ఉప సర్పంచ్ గుడెల్లి శ్రీనివాస్, పార్టీ ముఖ్య నాయకులు దికొండ సంతోష్ , మచ్చ రమేష్, షేక్ యాకూబ్, గూడెల్లి ఉప్పలయ్య, మచ్చ యాకయ్య, గూడెల్లి ప్రభాకర్, నాంపెల్లి మహెష్, మచ్చ కొమురయ్య బూత్ కన్వినర్ లు, తదితరులు పాల్గొని ఈ సందర్భంగా ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకొని, అవసరమైన పత్రాలతో ఎన్యూమరేషన్ ఫార్మును పూర్తి చేసి బి ఎల్ ఓ కు అందించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

## కొత్తూరులో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీడీవో శ్రీపాక శ్రీనివాస్





**రాయపర్తి జులై 21 ప్రజా జ్యోతి :** రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో స్వప్న సంతోష్ కందికట్ల సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామాన్ని సందర్శించి పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీడీవో శ్రీ పాక శ్రీనివాస్ . అదేవిధంగా గ్రామంలో మరియు ప్రభుత్వ పాఠశాలలో వి బి జి రాంజీ పథకం ద్వారా వచ్చే నిధుల నుండి డ్రైన్ సోక్పిట్స్ మరియు కమ్యూనిటీ సోక్పిట్స్లకు ముగ్గు వేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఏపీ ఓ కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి అస్మా, ఈ సి ప్రవీణ్ కుమార్, టిఏ ఏకాంతం, పాఠశాల ఉపాధ్యాయులు, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రత్యేక ఓటరు సవరణపై కాంగ్రెస్ దృష్టి

**- 100% నమోదు పూర్తి చేసిన బీఎల్‌వోలు, బీఎల్ఏలకు సన్మానం**

**- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి**





**పర్వతగిరి, జూలై 21(ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని వడ్లకొండ, జమలపురం, గోరుగుట్ట తండా గ్రామాల్లో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు సవరణ) కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి మంగళవారం పరిశీలించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు జున్ను కనుకయ్య, బానోత్ విజయలక్ష్మి భాస్కర్ నాయక్లతో కలిసి కార్యక్రమాన్ని సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియను 100 శాతం పూర్తి చేసిన బీఎల్‌వోలు, బీఎల్ఏలను శాలువాలతో సన్మానించి అభినందించారు. మండల వ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, పార్టీ బీఎల్ఏలు, గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు సమిష్టిగా కృషి చేసి మండలాన్ని ఆదర్శంగా నిలపాలని సావిత్రి పిలుపునిచ్చారు. జమలపురం గ్రామానికి చేరుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రికి సర్పంచ్ జున్ను కనుకయ్య శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలోని ఓ బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సావిత్రి, మృతుడి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గోరుగుట్ట తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వాగ్యా నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి బొట్ల మహేంద్ర, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నడుకుడు రవీందర్, సీనియర్ నాయకులు అత్తి కుమారస్వామి, ఎండి సుల్తానా, వార్డు సభ్యులు సాంబరాజు, రమేష్, యాకయ్య, జుట్టు కొండ రమేష్, వల్లందాస్ యాకయ్య, నరుకుడు రంగయ్య, బీఎల్‌వో చింతకాయల రమేష్, వల్లందాస్ రంగయ్య, బల్లె రాజు, కరింగుల కిషన్, బైరబోయిన సదయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌లో పరకాలను తొలి స్థానంలో నిలపాలి





**క్లస్టర్ ఇన్‌చార్జీల సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**పరకాల, జూలై 21, (ప్రజా జ్యోతి) :** ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను ఈ నెల 24వ తేదీలోగా వంద శాతం పూర్తి చేసి రాష్ట్రంలో పరకాల నియోజకవర్గాన్ని తొలి స్థానం లో నిలపాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపుని చ్చారు. మంగళవారం హనుమకొండ భవానీనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జీలతో ఎస్ఐ ఆర్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నల్గొండ ఎమ్మెల్సీ, వరంగల్ పార్లమెంట్ ఎస్ఐఆర్ రాజకీయ ఇన్‌చార్జ్ శం కర్ నాయక్, పార్లమెంట్ అబ్జర్వర్ నాసిర్, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ అయూబ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయ కులు ఎస్ఐఆర్ పురోగతిని సమీక్షించి, 100 శాతం పూర్తి చేసిన బూత్ లెవల్ ఏజెంట్లను అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో పరకాల నియోజకవర్గం నాలుగో స్థానంలో నిలవడం సంతోషకరమని, ఇందుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అభినందించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో బూత్ లెవల్ ఏజెంట్ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్న వారు, ప్రతి బూత్‌లో ఓటర్ల వెరి ఫికేషన్ పారదర్శకంగా జరిగేలా కార్యకర్తలు అప్రమత్తంగా ఉండా లని సూచించారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందని, ఇదే స్ఫూర్తితో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పార్టీ నాయకత్వం ఒక బృందంగా పనిచేస్తోందని, ఈ టీం రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి బలమైన పునాదిగా నిలుస్తుందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సి యాక్షన్ ప్లాన్ 2025-26 కింద లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా ప్రతినిధి, జూలై 21 (ప్రజాజ్యోతి) :** ఎస్సి యాక్షన్ ప్లాన్ 2025--26 కింద లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా చేపట్టి ఈ నెల 24 లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025--26 అమలుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025--26 అమలు, లక్ష్యాల కేటాయింపు, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ, బ్యాంకు అనుసంధాన అంశాలు, ప్రభుత్వ మార్గదర్శకాల అమలుపై సమగ్రంగా సమీక్షించారు. ఎస్సి యాక్షన్ ప్లాన్ 2025--26 కింద జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను ఎస్సీ జనాభా ప్రాతిపదికగా మూడు కేటగిరీల వారీగా మండలాలు, మున్సిపాలిటీలకు కేటాయించినట్లు తెలిపారు. ఆయా కేటగిరీలకు కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా ఎంపిక ప్రక్రియను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అన్ని మండలాలు, మున్సిపాలిటీలు తమకు కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేసి... తుది జాబితాను జూలై 24 (శుక్రవారం) లోపు ఖరారు చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ స్పష్టమైన గడువు నిర్దేశించారు. బ్యాంకర్లను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూబిఎస్సీ యాక్షన్ ప్లాన్ కింద ఎంపికైన లబ్ధిదారులు రుణాల మంజూరు, బ్యాంకు ఖాతాలు, డాక్యుమెంటేషన్ ఇతర బ్యాంకింగ్ సేవలకు సంబంధించి ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి ప్రభుత్వ లక్ష్యాల సాధనకు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేసి, నిర్ణీత గడువులోపు లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేసి ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025--26ను విజయవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంస్థ లిమిటెడ్, జనగామ కార్యనిర్వాహక సంచాలకులు, అన్ని మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపాలిటీల కమిషనర్లు అలాగే బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పంట మార్పిడి సాగుతోనే వర్షాభావ పరిస్థితులను అధిగమించవచ్చు

**ఆకుకూరలు, కాయగూరల సాగుపై పాటల రూపంలో రైతులకు అవగాహన**



**జనగామ జిల్లా ప్రతినిధి జూలై 21 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల వైవిధ్యీకరణను అవలంబించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు, జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో సోమవారం, జిల్లాలోని లింగాల ఘనపురం మండలంలోని కుందారం గ్రామంలో సాంస్కృతిక సారధి కళా బృందంచే ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పంట మార్పిడి సాగు, తక్కువ నీటి అవసరమయ్యే ఆకుకూరలు, కాయగూరలు, ఉద్యాన పంటల సాగుపై విస్తృతంగా అవగాహన కల్పించారు. వర్షాభావ పరిస్థితుల్లో స్థానిక వాతావరణానికి అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందవచ్చని వివరించారు. వ్యవసాయంలో మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని శాస్త్రీయ సాగు పద్ధతులను అవలంబించడం, తక్కువ నీటితో అధిక దిగుబడినిచ్చే పంటలను ఎంపిక చేసుకోవడం, ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. సాంస్కృతిక సారధి కళా బృందం జానపద గేయాలు, ఆటపాటలు, సందేశాత్మక ప్రదర్శనల ద్వారా పంటల వైవిధ్యీకరణ, నీటి సంరక్షణ, వర్షాభావ పరిస్థితుల్లో అనుసరించాల్సిన శాస్త్రీయ వ్యవసాయ విధానాలపై సందేశాలను రైతులు, గ్రామ ప్రజలు ఆసక్తిగా వీక్షించి, పంట మార్పిడి సాగు వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, మహిళలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీపై కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**ఢిల్లీలో శాంతియుత పార్లమెంట్ మార్చ్ చేస్తున్న విద్యార్థులపై లాటి ఛార్జ్**



**నర్సంపేట జిల్లా 21 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్ ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నీట్ పరీక్ష పై మౌనం వీడి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు శాంతియుత పార్లమెంటు మార్చ్ చేస్తున్నప్పుడు ఎక్కడ హింసా పద్ధతి చేయలేదు. విద్యార్థులపై పోలీసులతో లాఠీచార్జీ చేయించారు. సత్యాగ్రహ దీక్ష మాదిరి కొట్టండి కొట్టండి అన్నారు తప్ప ఎదురు తిరగలేదు.నరేంద్ర మోడీ 56 ఇంచుల ఛాతీ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే ఈ ప్రభుత్వం దేశ రాజకీయాల్లో చీకటి రోజు.విద్యార్థులను చితకబాదిన సంఘటన దేశ మొత్తం చూసింది.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా ప్రశ్నాపత్రాలు లీకేజ్ వ్యవహారంపై ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని విద్యార్థులపై యువతపై విచక్షణాలహితంగా లాఠీచార్జి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి.నరేంద్ర మోడీ ఖబర్దార్ ఏ దేశ ప్రజలైతే నిన్ను గెలిపించారు రాముడి పైసలు దొంగతనం,ప్రశ్నాపత్రాల లీకేజీ, దేశంలో అప్రజాస్వామికం నడుస్తుంది. విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీకి మద్దతుగా ఢిల్లీలో పోరాడుతున్న విద్యార్థుల పక్షాన మద్దతుగా యువజన కాంగ్రెస్ నాయకులు ఎప్పుడూ మద్దతుగా ఉంటారు అని అన్నారు.

## జులై 31లోగా రేషన్ కార్డుల ఈ కేవైసి పూర్తి చేసుకోవాలి

**- తహశీల్దార్ లక్ష్మీ రాజయ్య**



**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి, జూలై 21 :** మంగళవారం రోజున తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మీ రాజయ్య మండలంలోని చౌక ధరల దుకాణాల డీలర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, మండలంలో రేషన్ కార్డుల ఈ కేవైసీ ప్రక్రియ 80 శాతం వరకు పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను ఈ నెలాఖరు నాటికి 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. ఇందుకోసం డీలర్లు తమ పరిధిలోని రేషన్ కార్డు లబ్ధిదారులందరూ తప్పనిసరిగా ఈ కేవైసీ పూర్తి చేసుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఈ నెల 31వ తేదీలోపు ఈ కేవైసీ పూర్తి చేయని లబ్ధిదారులకు రేషన్ సరఫరానిలిపివేయబడే అవకాశం ఉందని, అందువల్ల ప్రతి రేషన్ కార్డు సభ్యుడు వెంటనే ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తహశీల్దార్ సూచించారు. ఈ సమావేశంలో నాయబ్ తహశీల్దార్ శ్రీమతి అంజలి రెడ్డి, మండలంలోని చౌక ధరల దుకాణాల డీలర్లు పాల్గొన్నారు.

## నాయిని జన్మదిన వేడుకలు

**ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన ఉద్యోగ సంఘం నేతలు**




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూలై 21 (ప్రజా జ్యోతి) :** వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా టీఎన్జీవో జిల్లా నాయకులు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. హనుమకొండ జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో నాయకులు ఎమ్మెల్యేను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్, హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ కత్తి రమేష్, కేంద్ర సంఘం ఉపాధ్యక్షులు రాము నాయక్, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు సర్వర్ హుస్సేన్, జిల్లా బాధ్యులు సలీమ్, సురేష్, రాజమౌళి, రాజేష్ ఖన్నా, గోపికృష్ణ, రామాంజనేయులు, శ్రీనివాస్, ప్రణయ్, రాజీవ్, అనూప్, హమీద్, మహబూబ్, వెంకట్రామిరెడ్డి, సాంబయ్య, మల్లేశం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## రహదారులపై ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

**రాష్ట్ర రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 21 (ప్రజా జ్యోతి) :** రహదారులపై ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి అదనపు కార్యదర్శి డా ఇలంబర్తి, శాంతి భద్రతల అధికారులు, రవాణా, రహదారి భవనాలు, జాతీయ రహదారుల శాఖల అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్, రవాణా, రహదారులు భవనాల శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలోని జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం జాతీయ రహదారులపై ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని, జిల్లాస్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశాలు ప్రతినెల నిర్వహించాలని తెలిపారు. టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయాలని, రహదారులపై ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ లను గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలని అంబులెన్స్ లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రమాదాలు జరిగిన వెంటనే క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, రహదారి భద్రతపై వాహనదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు.వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఐడిఓసి కార్యాలయం నుండి పాల్గొన్న రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు అధికారుల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్బహిస్తూ తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ సమావేశంలో పోలీస్, రవాణా, ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నీటి లభ్యతను బట్టి రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేయాలి: ఎమ్మెల్యే సామెల్

తుంగతుర్తి, జులై 21,(ప్రజా జ్యోతి): నీటి లభ్యతను బట్టి రైతులు ప్రత్యామ్నాయ పంటలు అయిన కంది, పెసర, నువ్వులు, వేరుశనగ, చిరుధాన్యాలు ఉద్యాన పంటలను సాగు చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ సూచించారు. మంగళవారం నియోజకవర్గం కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ... ఎల్ నీనో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని,



రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ఎలాంటి ప్రకృతి విపత్తులను అయినా సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలను ఆదుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, అన్ని శాఖల సిబ్బంది సమిష్టిగా పనిచేస్తే ఎల్ నీనో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కోగల మని అన్నారు.

## కరెంట్ షాక్‌తో గేదె మృతి

### నష్టపరిహారం కోరిన బాధితుడు

తుంగతుర్తి, జూలై 21,(ప్రజా జ్యోతి): తుంగతుర్తి మండలం దేవునిగుట్ట తండా గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై ఓ గేదె మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గూగులోతు ఈరు అనే



రైతుకు చెందిన గేదె పొలం సమీపంలో మేత మేస్తుండగా, గానుగబండ ఫీడర్‌కు చెందిన ఎల్‌టీ విద్యుత్ లైన్ కింద పడిపోవడంతో కరెంట్ వైర్ తగిలి తీవ్ర విద్యుత్ షాక్‌కు గురైంది. దీంతో గేదె అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనపై బాధితుడు గూగులోతు ఈరు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ గేదె ప్రాణాలు కోల్పోయిందని ఆరోపించారు. ప్రమాదకరంగా వేలాడుతున్న లేదా కిందపడిన విద్యుత్ తీగలను సకాలంలో మరమ్మతులు చేయక పోవడమే ఈ దుర్ఘటనకు కారణమని పేర్కొన్నారు. మృతిచెందిన గేదే తమ కుటుంబానికి జీవనాధార మని, జరిగిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ శాఖ అధికారులు వెంటనే ఘటనపై విచారణ జరిపి తగిన నష్టపరిహారం అందించాలని బాధితుడు ప్రభుత్వాన్ని, విద్యుత్ శాఖ అధికారులను కోరారు. గ్రామస్థులు కూడా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యుత్ లైన్ల నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

## ఉద్యోగ భద్రత కోసం పోస్ట్‌కార్డ్ ఉద్యమం

గరిడేపల్లి,జూలై 21(ప్రజా జ్యోతి): కేజీవీబీ,యూఆర్ఎస్,సర్వ శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ)లో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేసి, సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యా య ఫెడరేషన్ (టీఎస్‌యూటీ ఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గరిడేపల్లి మండల కేంద్రంలో మంగళవారం పోస్ట్‌కార్డ్ ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీ ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి జి.వెం



కట్‌రెడ్డి మాట్లాడుతూ,కేజీవీబీ,యూఆర్ఎస్, ఎస్ఎస్ఏ ఉద్యోగులు ఎన్నో సంవత్సరాలుగా విద్యా రంగానికి సేవలందిస్తు న్నప్పటికీ,ఇప్పటికీ కనీస వేతన భద్రత, ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వారి న్యాయమై న డిమాండ్ల పరిష్కారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు రాష్ట్రవ్యాప్తంగా పోస్ట్‌కార్డ్ ఉద్యమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేయడం, సర్వీసులను రెగ్యులరైజ్ చేయడం, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా సెలవు సౌకర్యాలు కల్పించడం,వార్షిక ఇంక్రిమెంట్లు,హెల్త్ కార్డులు మంజూరు చేయడం,కేర్‌టేకర్ల నియామకం చేపట్ట డం,సమ్మె కాలపు వేతనాలు చెల్లించడం వంటి ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కేజీవీబీ స్పెషల్ ఆఫీసర్ శైలజ,టీఎస్‌యూటీఎఫ్ మండల ఉపాధ్యక్షులు కిషోర్‌బాబు,కుటుంబ సంక్షేమ నిధి కన్వీనర్ రవీందర్,సీనియర్ నాయకులు రాజారావు,రావుల రాంబాబు,రేఖ,నరసయ్య, నవీన్ కుమార్,వెంకటేశ్వర్లు,కేజీవీబీ సిబ్బంది అనురాధ,సుశీల,సుహాసిని,స్వప్న, కవిత,సరిత,జ్యోతి,రజిత,ఎస్ఎస్ఏ ఉద్యోగులు అశోక్,రామకృష్ణ,ఉమ, నాగేంద్ర,మణి తదితరులు పాల్గొన్నారు.

## డీజేలకు బ్రేక్.. ఉల్లంఘిస్తే కేసు

### ఎస్సై శ్రీకాంత్ గౌడ్

గరిడేపల్లి,జూలై 21(ప్రజా జ్యోతి): గరిడేపల్లి మండలంలో శుభకార్యాలు, వివాహాలు, ఊరేగింపులు, మతపరమైన కార్యక్రమాలు,రాజకీయ సభలు తదితర సందర్భాల్లో డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగానికి



ఎలాంటి అనుమతి లేదని ఎస్సై బి. శ్రీకాంత్ గౌడ్ స్పష్టం చేశారు.నిబంధనలు ఉల్లంఘించి డీజేలు నిర్వహించే నిర్వాహకులు,యజమాను లపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంగళవారం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,మండలంలోని డీజే యజమానులకు ఇప్పటికే కౌన్సిలింగ్ నిర్వహించి చట్ట నిబంధనలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.నిబంధనలు ఉల్లంఘించే అవకాశం ఉన్న నేపథ్యంలో వారిని బైండోవర్ చేసినట్లు వెల్లడించారు. మైక్ వినియోగానికి పోలీసు శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, అయితే డీజే సౌండ్ సిస్టమ్‌లకు ఎలాంటి అనుమతి ఇవ్వబోమని స్పష్టం చేశారు. అధిక శబ్దంతో డీజేలు నిర్వహించడం వల్ల విద్యార్థులు, వృద్ధులు, చిన్నారులు, రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. "చట్టం అందరికీ సమానమే. నిబంధనలు అతిక్రమించి డీజేలు నిర్వహిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించి కార్యక్రమాలకు అవసరమైన అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి" అని ఎస్సై బి. శ్రీకాంత్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# నచ్చని ఓట్లను తొలగించేందుకు బీజేపీ కుట్ర: ఎమ్మెల్యే మందుల సామెల్

### బిఎల్ఏలు పకడ్బందీగా పర్యవేక్షించాలి

### బిఎల్ఎలతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఇన్చార్జి కొండేటి మల్లయ్య, ఎమ్మెల్యే సామెల్

తుంగతుర్తి, జులై 2,(ప్రజాజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో తమకు అనుకూలంగా లేని వారి ఓట్లను లక్షల్లో తొలగించిందని, తెలంగాణ రాష్ట్రంలో సైతం ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఆరోపించారు. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం బూత్ లెవల్ ఏజెంట్లకు సర్ కార్యక్రమంపై నియోజకవర్గ ఇన్చార్జి కొండేటి మల్లయ్య తో కలిసి ఎమ్మెల్యే సామెల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...2002 లో చేపట్టిన ఓటరు జాబితా సవరణ కార్యక్రమం తరహాలోనే ప్రస్తుతం ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. బిఎల్ఎలు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరు తమ ఓటు బీఎల్‌వోల వద్ద ఉన్న ఓట రు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కోరారు. కాంగ్రెస్



పార్టీ సర్పంచులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సామాజిక బాధ్యతగా గ్రామాల్లో ప్రజలకు ఓటరు జాబితాపై అవగా హన కల్పించాలని తెలిపారు. ఓటరు జాబితాలో ఏదైనా కారణంతో పేరు లేకపోతే సంబంధిత దరఖాస్తు ఫారాన్ని నింపి గ్రామ, మండల, జిల్లాస్థాయి అధికారులకు సమర్పించేలా ప్రజలకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. బతుకుదెరువు కోసం వివిధ ప్రాంతాలకు వెళ్లి వెళ్లి నివసిస్తున్న వారి వివరాలను కుటుంబ సభ్యులు బీఎల్ఏలకు అందించాలన్నారు. అవసరమైతే కుటుంబ సభ్యులు అఫిడవిట్ రూపంలో సంబంధిత అధికారులకు వివరాలు సమర్పించాలని తెలిపారు.నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే అన్ని గ్రామాల్లో దప్పు చాటింపు, మైక్ ప్రకటనల ద్వారా ఓటరు జాబితా సవరణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. బీజేపీ ప్రశ్నించే గొంతులను అణచివేసేందుకు ప్రతి పక్షాలకు చెందిన ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బెంగాల్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో బీజేపీకి నచ్చని వారి ఓట్లను లక్షల సంఖ్యలో తొలగించే ప్రయత్నాలు జరిగాయని, తెలంగాణలో కూడా ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ప్రజలు ఎట్టి పరిస్థితిల్లోనూ నిర్లక్ష్యం చేయకుండా తమ ఓటు జాబితాలో ఉందో లేదో వెంటనే తనిఖీ చేసుకోవాలని, ఓటు హక్కును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అందుకు 9 మండలాల అధ్యక్షులు క్షేత్రస్థాయిలో ఉంటూ పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ అధ్యక్షుడు రేగటి రవి, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, గ్రంథాలయ చైర్మన్ గంగరాజు, బిఎల్ఎ ల నియోజకవర్గ కోఆర్డినేటర్ పానుగంటి నరసింహారెడ్డి,9 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సింగల్ విండో చైర్మన్లు, వివిధ గ్రామాల సర్పంచులు, సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు కలకోట్ల మల్లేష్, పోలేపాక రామచంద్రు, దాసరి శ్రీను, మాచర్ల అనిల్, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బి ఎల్ ఏ లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైం పై అవగాహన కల్పించిన డిఎస్పీ రవీందర్

భువనగిరి,రూరల్ జులై 21(ప్రజాజ్యోతి): భువనగిరి,రూరల్ పరిధిలోని రాయగిరి లో ఉన్న యూనిటీ ఫార్మసి కళాశాలలో రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ అధ్యక్షతన సైబర్ క్రైం పై విద్యార్థుల కు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన డి ఎస్ పి రవీందర్ హాజరై



విద్యార్థుల కు సైబర్ క్రైం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డి ఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సైబర్ క్రైమ్ అనేది కంప్యూటర్లు,మొబైల్ ఫోన్లు లేదా ఇంటర్నెట్ నెట్‌వర్క్‌లను,ఉపయోగించి లేదా వాటిని లక్ష్యంగా చేసుకుని జరిగే చట్ట విరుద్ధమైన నేరం.దీని ద్వారా వ్యక్తుల,నుండి ఆర్థిక దోపిడీకి పాల్పడటం,వ్యక్తిగత సమాచారం దొంగిలించడం (హ్యాకింగ్),మరియు మోసాలకు పాల్పడటం జరుగుతుంది.సైబర్ నేరాల రకాలుఆర్థిక మోసాలు ఆన్‌లైన్ లోన్లు, ఇన్వెస్ట్ మెంట్,మరియు ట్రేడింగ్ స్కామ్‌ల పేరిట అమాయకులను మోసం చేసి డబ్బులు కాజేయడం.ఫిషింగ్ మాల్వేర్,వంటి నకిలీ లింకులు,మెసేజ్‌లు పంపి ఓటీపీ (ఓటీపీ ) లేదా పాస్‌వర్డ్‌లు,రాబట్టడం మరియు వైరస్‌లను పంపి సిస్టమ్‌ను హ్యాక్ చేయడం. దొంగతనం ఇతరుల వ్యక్తిగత వివరాలు,ఆధార్ లేదా పాన్ కార్డులను సేకరించి వారి పేరిట నకిలీ ఖాతాలు సృష్టించడం.సోషల్ మీడియా మోసాలుఫేక్ ప్రొఫైల్స్ ద్వారా డబ్బులు అడగడం, మరియు,లాటరీ లేదా ఉద్యోగాల పేరుతో మోసాలు చేయడం.వంటివి జరుగుతున్నాయనివిద్యార్థులు యువత సైబర్ క్రైం బారిన పడకూడదని పిలుపునిచ్చారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయితే టోల్-ఫ్రీ నంబర్ మీరు సైబర్ మోసానికి గురైతే,వెంటనే 1930 టోల్-ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలి.మోసం జరిగిన వెంటనే కాల్ చేస్తే,దొంగల ఖాతాలోని డబ్బులు ఫ్రీజ్ చేసి మీ సొమ్మును తిరిగి పొందే అవకాశం ఉంటుంది. ఆన్‌లైన్ ఫిర్యాదు,కేంద్ర హోంశాఖకు చెందిన అధికారిక నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా సైబర్ నేరాలపై ఫిర్యాదు నమోదు చేయవచ్చు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎటువంటి పరిస్థితుల్లోనూ మీ ఓటీపీ (ఓటీపీ ), పిన్,నంబర్లు లేదా పాస్ వర్డ్‌లను ఇతరులతో పంచుకోవద్దు.సోషల్ మీడియాలో వచ్చే అనుమా నాస్పద లింక్‌లను క్లిక్ చేయవద్దు.తెలియని వ్యక్తుల నుండి వచ్చే మెసేజ్‌లలోని యాప్‌లను,డౌన్‌లోడ్ చేయవద్దు అని విద్యార్థులకు సూచించారు.ఇంతటి అవగాహనా కల్పించిన డి ఎస్పీ కి విద్యార్థులు ధన్యవాదములు తెలిపారు. అలాగే ఇటువంటి సైబర్ క్రైం ల పై మరిన్ని అవగాహనా కార్యక్రమాలు నిర్వహిం చాలని కోరారు.సానుకూలంగా స్పందించిన డి ఎస్పీ ఖచ్చితంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమం లో పోలీస్ అధికారులు కళాశాల విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు..

## నాటిన ప్రతి మొక్కను బ్రతికించాలి

### ఎంపీడీవో మల్సూర్ నాయక్

నడిగూడెం, జులై 21, ప్రజా జ్యోతి: వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మండలంలో నాటిన ప్రతి మొక్కను బ్రతికించాలని ఎంపీడీవో మల్సూర్



నాయక్ కోరారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని నర్సరీని గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు గ్రామంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను గ్రామ ప్రజలందరూ బాధ్యతగా తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, జూనియర్ అసిస్టెంట్ వంశి, నర్సరీ సేవకురాలు శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

## తహసిల్దార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఉపాధ్యాయ సంఘ నాయకులు

నడిగూడెం, జులై 21, ప్రజా జ్యోతి: నడిగూడెం మండల నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన మంగను మండలంలోని ఉపాధ్యాయ సంఘాల నాయకులు మంగళవారం కార్యాలయంలో మర్యాద



పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు.అనంతరం సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని తహసిల్దారును కోరారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ బడులను బలోపేతం చేయడంతో పాటు మండల అభివృద్ధికి ఉపాధ్యాయ సంఘం నాయకులు సహకరించాలని కోరారు.కలిసిన వారిలో ఎం ఈ ఎఫ్ జాతీయ నాయకులు డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ సంఘ నాయకులు పి ఆర్ టి యు బి నాగేశ్వరరావు, యుటిఎఫ్ కే గోపయ్య,ఎస్ టి యు ఎం పుల్లయ్య,ఎం శ్రీనివాసరావు,ఆర్ నర్సిరెడ్డి,తుమ్మల నరేష్,వై ఎంకన్న,ఎం సురేష్ తదితరులు ఉన్నారు.

## నీట్ లీకేజ్‌పై పోచంపల్లిలో సీపీఎం నిరసన..

భూదాన్ పోచంపల్లి, జూలై 21(ప్రజాజ్యోతి): కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని సీపీఎం మండల, పట్టణ కార్యదర్శులు కోట రామచంద్రారెడ్డి, దుబ్బాక జగన్ డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజ్ వ్యవహారంపై న్యాయం కోరుతూ ఢిల్లీలో విద్యార్థి, యువజన సంఘాలు నిర్వహించిన పార్లమెంట్ మార్చ్‌పై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం భూదాన్ పోచంపల్లి పట్టణంలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, శాంతియుతంగా తమ హక్కుల కోసం నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని



విమర్శించారు. విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)ను రద్దు చేయాలని, లాఠీచార్జ్‌కు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన సమస్యలపై కేంద్ర ప్రభుత్వం అణచివేత ధోరణి అవలంబించడం బాధాకరమని, యువతకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు ప్రసాదం విష్ణు, మంచాల మధు, పట్టణ నాయకులు బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి, అలీ, రజినీకాంత్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తిలో భారీ జాతీయ జెండా ఏర్పాటు దిశగా అడుగులు

### స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మందుల సామెల్

తుంగతుర్తి, జులై 21(ప్రజాజ్యోతి): తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో 56 అడుగుల అతిపెద్ద జాతీయ జెండా ఏర్పాటు



చేయడానికి ప్రతిపాదించిన స్థలాన్ని ఎమ్మెల్యే మందుల సామెల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సర్ (sir )తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, జాతీయ జెండా ఏర్పాటు కోసం అవసరమైన సాంకేతిక అంశాలు, స్థల విస్తీర్ణం, ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉద్యమాల పురిటి గడ్డన తుంగతుర్తి ప్రజల్లో దేశభక్తి భావనను మరింత పెంపొందించడంతో పాటు, జాతీయ పతాకం పట్ల గౌరవాన్ని చాటేలా ఈ భారీ జాతీయ జెండా ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలు గర్వంగా భావించేలా, నియోజకవర్గానికి గుర్తింపుగా నిలిచే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ పరిశీలనలో ఎంపీడీవో చలపతి, కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల అధ్యక్షుడు రేగటి రవి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్,సింగిల్ విండో చైర్మన్, గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, గ్రంథాలయ చైర్మన్ గంగరాజు,మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తుంగతుర్తి సర్పంచుల పోరం ఉపాధ్యక్షుడు కలకోట్ల మల్లేష్, పోలేపాక రామచంద్రు, దాసరి శ్రీను, మాచర్ల అనిల్,గ్రామ సర్పంచులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై పోలీసు దాడి అమానుషం

### కేంద్రం ప్రజాస్వామ్యాన్ని అణచివేస్తోంది: ఎమ్మెల్యే సామెల్

తుంగతుర్తి, జూలై 21 (ప్రజా జ్యోతి): నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంలో బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు డిమాండ్ చేశారు. నియోజకవర్గ కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ... ఆయన కేంద్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారని, ఇలాంటి పరిస్థితుల్లో విద్యా వ్యవస్థలో సమూల సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంపై శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులపై పోలీసులు లాఠీచార్జి చేయడం, భాష్పవాయువు ప్రయోగించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు. జంతర్ మంతర్ వద్ద ఏర్పాటు చేసిన నిరసన వేదికను తొలగించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ప్రజల గొంతును అణచివేసే ప్రయత్నాలు ఎంత చేసినా నిజాన్నీ దాచలేరని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన సమస్యలను పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం, వారిపై పోలీసు బలగాలను ప్రయోగించడం బాధాకరమని విమర్శించారు. దేశ యువతకు న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, నీట్ వ్యవస్థలో పారదర్శకతను తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల్లో మార్పు పట్ల ఆకాంక్ష పెరిగిందని, రాబోయే రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, రాహుల్



గాంధీ దేశ ప్రధానమంత్రి అవుతారని ఎమ్మెల్యే మందుల సామేలు విశ్వాసం వ్యక్తం చేశారు.

## "అరైవ్ అండ్ అలైవ్" కార్యక్రమం నిర్వహించిన పోలీస్ లు

### విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన ఎస్ ఐ కోటేష్

పాలకవీడు, జులై 21(ప్రజా జ్యోతి ): పాలకవీడు మండల కేంద్రంలో మంగళవారం రోజు పాలకవీడు పోలీసుల ఆధ్వర్యంలో "అరైవ్ అండ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన



కార్యక్రమాన్నిఎస్ ఐ కోటేష్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలు, ప్రమాదాల నివారణ గురించి వివరిస్తూ, ప్రతి ఒక్కరూ సురక్షిత ప్రయాణ నియమాలను పాటిస్తూ క్షేమంగా ఇంటికి చేరాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని స్పష్టం చేశారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం వల్ల ప్రమాదాల బారి నుండి ప్రాణాలను ఎలా కాపాడుకోవచ్చో విద్యార్థులకు వివరించారు.మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరమని, వయసు నిండకుండా, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని విద్యార్థులను హెచ్చరించారు. విద్యార్థి దశ నుంచే బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాలకవీడు పోలీస్ సిబ్బంది, పాఠశాల/కళాశాల అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి 24 గంటల
# విద్యుత్ నిరంతరం సరఫరా చేయాలి

- విద్యుత్‌తో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి
- విద్యుత్ అంతరయంలో అధికారులు నిర్లక్ష్యం చేయరాదు.
- బహుజన సేన స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డప్పు రాజు



**కొండాపూర్ ప్రజాజ్యోతి** పంట పొలాల వద్ద కరెంటు ఎప్పుడు వస్తుందో పోతుందో తెలియని పరిస్థితి నెలకొంది అని కరెంటు సరఫరా లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బహుజన స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డప్పు రాజు అన్నారు. మంగళవారం కొండాపూర్ మండలం పరిధిలోని మల్కాపూర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో బహుజనసేన స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డప్పు రాజు మాట్లాడుతూ కొండాపూర్ మండలంలోని మల్కాపూర్ అనంతసాగర్ సైదాపూర్ గంగారం, మారేపల్లి, సి.కోనాపూర్, మన్సాన్పల్లి గ్రామాల్లో కరెంటు ఎప్పుడు వస్తుందో పోతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. పంట పొలాలు ఎండిపోతున్నాయని కరెంటు సమయం తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. పొలాల్లో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని రైతులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని విద్యుత్ అధికారులకు తెలుపుతున్న సరి చేయడం లేదని ఆరోపించారు. చాలా గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు నేల ఒరిగినాయి. ప్రమాదంలో ఉన్నాయని కొన్ని స్తంభాల వద్ద విద్యుత్ తగిలే అవకాశాలు పాత స్తంభాల వద్ద హైట్ గా ఉన్న కొత్త స్తంభాలను పెట్టాలని లేనిపక్షంలో మెండుగా ప్రమాదాలు ఉన్నాయని అన్నారు అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కొండాపూర్ మండలంలో కరెంట్ నిరంతర సరఫరాలో విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని లైన్మెన్ల పనితీరు సరిగా లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కొండాపూర్ మండలంలో నిరంతరంగా విద్యుత్ సరఫరా రైతులకు, గృహ విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరా లో అంతరాయం ఇలాగే కలిగిస్తే బహుజనసేన ఆధ్వర్యంలో పేద ఎత్తున ఆందోళన చేస్తామని డప్పు రాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మౌలానా ,దుర్గయ్య ,పాషా, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్..!

- మట్టి మాఫియా ఆగడాలు యథేచ్ఛగా..!
- అందోల్ మంత్రి చెప్పినా.. "మేము వినం" అంటూ బెదిరింపులు..?
- విలేకరులపై అక్రమ మట్టి రవాణాదారుల దౌర్జన్యం..!



**సంగారెడ్డి (ప్రజాజ్యోతి)** సంగారెడ్డి జిల్లా కంకోల్ పరిధిలో మట్టి మాఫియా ఆగడాలు రోజురోజుకూ పెరుగుతున్నాయనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ మట్టి తవ్వకాలు, రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాల్లో రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారులను పదేపదే ఆదేశిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితుల్లో పెద్దగా మార్పు కనిపించడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. అక్రమ మట్టి రవాణాను చిత్రీకరించేందుకు వెళ్లిన విలేకరులపై కొందరు రవాణాదారులు దురుసుగా ప్రవర్తించడంతో పాటు దూషణలకు పాల్పడ్డారనే ఆరోపణలు వెలువడ్డాయి. "ఎవరు చెప్పినా మేము వినం" అంటూ బెదిరింపులకు దిగారని, సాక్షాత్తూ రాష్ట్ర మంత్రి హెచ్చరించినా పట్టించుకోవడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. అందోల్ నియోజకవర్గ పరిధిలోనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. సంగారెడ్డి, కంది, ఇస్మాయిల్‌ఖాన్‌పేట, సుల్తాన్‌పూర్, లింగంపల్లి, సదాశివపేట, గంగాకత్వ తదితర ప్రాంతాల్లో రాత్రింబవళ్లు అక్రమ మట్టి తవ్వకాలు, రవాణా జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోట్ల రూపాయల విలువైన ప్రకృతి సంపదను యథేచ్ఛగా తరలిస్తున్నప్పటికీ, సంబంధిత రెవెన్యూ, మైనింగ్ శాఖలు సమర్థవంతంగా వ్యవహరించడం లేదని విమర్శలు ఉన్నాయి. అంతేకాకుండా, "మేము రెవెన్యూ, మైనింగ్ అధికారులకు మామూళ్లు ఇస్తున్నాం... ఎవరూ మమ్మల్ని ఏమీ చేయలేరు" అంటూ కొందరు అక్రమ రవాణాదారులు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పందించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజా ప్రయోజనాల కోసం అక్రమాలను వెలుగులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్న విలేకరులపైనే దౌర్జన్యాలు, బెదిరింపులు జరగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని జర్నలిస్టు సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. పాత్రికేయుల భద్రతను ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం నిర్ధారించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ మట్టి తవ్వకాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లడంతో పాటు పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ, మైనింగ్ శాఖల పనితీరుపై సమగ్ర విచారణ జరిపి, నిర్లక్ష్యం లేదా అవినీతి ఆరోపణలు నిజమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి. ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకుంటూ, మట్టి మాఫియాపై ఉక్కుపాదం మోపి, ప్రకృతి సంపదను కాపాడడంతో పాటు ప్రజల్లో నమ్మకం కల్పించాలని జిల్లా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఖర్గే జన్మదినం.. జోగిపేటలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు
- పార్టీ బలోపేతంలో ఆయన పాత్రను కొనియాడిన నాయకులు



**అందోల్, (ప్రజాజ్యోతి):** ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదినాన్ని పురస్కరించుకుని జోగిపేట పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. అందోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఖర్గే చిత్రపటానికి నివాళు లర్పించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, దేశ రాజకీయాల్లో మల్లికార్జున ఖర్గే సుదీర్ఘ అనుభవం, ప్రజాసేవ పట్ల ఆయనకున్న అంకితభావం కాంగ్రెస్ పార్టీకి బలమైన నాయకత్వాన్ని అందించాయని పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు, సామాజిక న్యాయం సాధనకు ఖర్గే చేస్తున్న కృషి ఆదర్శనీయమని అన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. జోగిపేటలో నిర్వహించిన ఈ కార్యక్రమం కాంగ్రెస్ శ్రేణుల ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. నాయకులు, కార్యకర్తలు ఒకే వేదికపై కలిసి ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ విజయానికి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకన్న, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఖలేద్, ఆత్మ కమిటీ చేనేత డైరెక్టర్ చిట్యాల మధు, కౌన్సిలర్ కోషికే రాజశేఖర్, మాజీ మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, మాజీ కౌన్సిలర్ రామ్‌కృష్ణ, కో-ఆప్షన్ సభ్యులు జీషాన్, మ్యాతరి ప్రవీణ్ కుమార్ (డేవిడ్), నాయకులు అనిల్, కొత్త శ్రీశైలం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు హాజరై ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంగరంగ వైభవంగా
# రేణుక ఎల్లమ్మ బోనాలు వేడుకలు

- మాజీ యూత్ కాంగ్రెస్ జహీరాబాద్ మండల్ ప్రెసిడెంట్ మేకల రాములు





**జహీరాబాద్, జూలై 21 (ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ పట్టణ పరిధిలోని రాంనగర్ కాలనీలో మాజీ యూత్ కాంగ్రెస్ జహీరాబాద్ మండల్ ప్రెసిడెంట్ మేకల రాములు ఆధ్వర్యం లో అంగరంగ వైభవంగా బోనాల వేడుకలు ఘనంగా నిర్వ హించారు. మానవ జీవన విధానానికి సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేక నిలిచిన బోనాల పండుగ అత్యంత వైభవంగా ప్రారంభమైంది. మంగళ వారం నాడు పలు కాలనీ లలో రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయానికి భక్తులు కిక్కిరిసి పోయారు. ఉదయం నుంచి ఆలయం వద్ద ఆధ్యాత్మిక వాతా వరణం సంతరించు కుంది. సకల జనులను చల్లగా చూడు తల్లి అంటూ అమ్మవారికి అంటూ మహిళలు అమ్మవారి బోనాలు సమర్పించు కున్నారు. ఆషాఢ మాసంలో ఈ బోనాలు పండుగను ఈ రాష్ట్రంలోని ప్రతి పల్లెలోని కాలనీలలో పట్టణాల్లోనూ జరుపుకోవడం జరుగు తుంది. ఈ బోనాలు పోతరాజుల ఆటపాటలతో ఖాజా భజంత్రీల నృత్యాలు చేస్తూ ఇంటింటి బోనాన్ని తీసుకొని రేణుక ఎల్లమ్మ ఆలయా నికి చేరుకుంటారు. అనంతరం అమ్మవారు ఆలయం దగ్గర తీర్థ ప్రసాదాలు భోజనాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం బాలప్ప,సి నర్సింలు, తిరుమలి, వెంకటేష్, సి బాలరాజ్, ఏం రమేష్, మేకల రాజు, మేకల కిష్టప్ప కాళివాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖచిత్ర హాజరులో తొలి స్థానం
# ఉపాధ్యాయురాలికి ప్రశంసాపత్రం: ఎంఈఓబి సురేష్



**కల్హేర్:21.జూలై. ప్రజాజ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలంలోని ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు డి. లక్ష్మీప్రియకు మండల విద్యాధికారి (ఎంఈఓ) సురేష్ ప్రశంసాపత్రం అందజేశారు. గత విద్యా సంవత్సరంలో ముఖచిత్ర ఆధారిత హాజరు నమోదులో మండల స్థాయిలో తొలి స్థానం సాధించినందుకు ఆమెను అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి 161పై ఘోర రోడ్డు ప్రమాదం

- ముగ్గురు మృతి, ఒకరికి తీవ్ర గాయాలు: సీఐ వెంకట రెడ్డి











**కల్హేర్, జూలై 21:. ప్రజా జ్యోతి.** సంగారెడ్డి జిల్లా లోని కల్హేర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాచేపల్లి గ్రామం ఎస్ఎస్ ఫంక్షన్ హాల్ సమీపంలో జాతీయ రహదారి (ఎన్‌హెచ్-161)పై మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల వివరాల ప్రకారం.. మహారాష్ట్ర రాష్ట్రం నాందేడ్ జిల్లా దెగుళూరు గ్రామానికి చెందిన కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి వీఎం06రూచీ7306 నంబరు గల స్కార్పియో కారులో వెళ్తుండగా, ఈరోజు (21-07-2026) ఉదయం సుమారు 4:15 గంటల సమయంలో బాచేపల్లి గ్రామం ఎస్ఎస్ ఫంక్షన్ హాల్ సమీపంలో వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టి, హైవే నుంచి సర్వీస్ రోడ్డుకు అవతల వైపుకు దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో మహమ్మద్ షామీన్ బేగం (50), భర్త నయీమ్, మరియు మహమ్మద్ అనాబియా తస్కీం (4), తండ్రి నదీమ్ ఘటన స్థలంలోనే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన మహమ్మద్ నదీమ్ (32), తండ్రి నయీమ్‌ను చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మరో క్షతగాత్రుడు మహమ్మద్ నవీద్ (28), తండ్రి నయీమ్‌ను సంగారెడ్డిలోని వెల్‌నెస్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతులందరూ మహారాష్ట్ర రాష్ట్రం నాందేడ్ జిల్లా దెగుళూరు గ్రామానికి చెందిన వారని పోలీసులు వెల్లడించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నారాయణఖేడ్ ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించామని, అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించనున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని కల్హేర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ రవి గౌడ్ తెలిపారు. ప్రమాద స్థలాన్ని సీఐ వెంకట్ రెడ్డి పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టారు.


## ఆనెగుంట సర్పంచ్‌కు షోకాజ్ నోటీసులు
# జారీ చేసిన జిల్లా పంచాయితీ అధికారి




తెలంగాణ ప్రభుత్వం
జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయము సంగారెడ్డి
[illegible]

**జహీరాబాద్, జూలై 21(ప్రజా జ్యోతి న్యూస్)** జహీరాబాద్ మండలం ఆనెగుంట గ్రామ సర్పంచ్ పొగాకు నరేష్ కుమార్ కు జిల్లా పంచాయితీ అధికారి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. గతంలో పనిచేసిన సిసి రోడ్డు పెండింగ్ బిల్లుల గురించి జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ జిల్లా కలెక్టర్ కి డిపిఓ, డిఎల్పిఓ, ఎంపీడీఓ, ఎంపీఓ కు పలు మార్లు పిర్యాదు చేయడంతో విచారణ చేపట్టిన అధికారులు 2023-2024వ ఆర్థిక సంవత్సరంలో జిపిడిపి (ఉపాధి) ప్రణాళిక కింద చేపట్టిన సిసి రోడ్డు పనులకు సంబంధించిన రూ.773604/-రూపాయలు (ఏడు లక్షల డెబ్బై మూడు వేయిల ఆరు వందల నాలుగు మాత్రమే) బిల్లులు పెండింగ్ లో ఉన్నట్లు విచారణలో తేలినట్లు పనులు పూర్తయినప్పటికీ బిల్లుల చెల్లింపులు జరపడానికి గ్రామ సర్పంచ్ చర్యలు తీసుకోలేదని సర్పంచుపై ఎందుకు చర్యలు తీసుకొనరాదో 7రోజులలో మీ యొక్క సంజాయిషీని డిపిఓ కార్యాలయంలో సమర్పించాలని లేఖలో పేర్కొన్నారు.

## సిర్గాపూర్‌లో రెండు
# పాఠశాలలకు ఒక్కరే ఐసీటీ ఇన్స్ట్రక్టర్ విమర్శలు


ject: Offer of Appointment as ICT Lab Instructor
Ega Venkat
are pleased to offer you the position of ICT Lab Instructor with Paadyamee IT S
ICT Program implemented in Government Educational Institutions of the
artment. Your appointment is part-time, contractual, and project-based, and you
0.07.2026. Your appointment shall be effective from the date of joining an
alities and document verification.
are assigned to the following schools. District : SANGAREDDY Mandal : SIR
- School 1: KGBV SIRGAPUR (36160201615)
- School 2: ZPHS SIRGAPOOR (36160201612)

Company reserves the right to change or reassign your deployment based
inistrative needs.

**కల్హేర్ /సిర్గాపూర్, జూలై 21:. ప్రజాజ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన సంయుక్త కల్హేర్ సిర్గాపూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్)లకు ఒకే ఐసీటీ ల్యాబ్ ఇన్స్ట్రక్టర్‌ను నియమించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విద్యాశాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఐసీటీ కార్యక్రమంలో భాగంగా సంబంధిత ప్రైవేట్ సంస్థ ఇటీవల నియామక ఉత్తర్వులు జారీ చేసింది. అయితే రెండు వేర్వేరు పాఠశాలలకు ఒకే వ్యక్తిని ఇన్స్ట్రక్టర్‌గా నియమించడం వల్ల విద్యార్థులకు పూర్తి స్థాయిలో సేవలు అందుతాయా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు, బాలికల విద్య కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న కేజీబీవీలో పురుష ఇన్స్ట్రక్టర్‌ను నియమించడంపై కూడా పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయంపై విద్యాశాఖ అధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. రెండు పాఠశాలలకు వేర్వేరుగా ఇన్స్ట్రక్టర్లను నియమించి, ఐసీటీ విద్యను సమర్థవంతంగా అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాద స్థలాన్ని పరిశీలించిన
# జిల్లా ఎస్పీ పంకజ్ పారితోష్

- జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచన



**కల్హేర్, జూలై 21 (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలం బాచేపల్లి శివారులో జాతీయ రహదారి--161పై తెల్లవారుజామున చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాద స్థలాన్ని జిల్లా ఎస్పీ పంకజ్ పారితోష్ మంగళవారం సందర్శించి పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరు, కారు అదుపు తప్పడానికి గల కారణాలు, ప్రమాద సమయంలో నెలకొన్న పరిస్థితులపై స్థానిక పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రమాద స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ, జాతీయ రహదారులపై తరచూ జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నియంత్రణ, హెచ్చరిక బోర్డుల ఏర్పాటు, ప్రమాదకర ప్రాంతాల గుర్తింపు, రాత్రి వేళల్లో ప్రత్యేక నిఘా వంటి అంశాలపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. రోడ్డు భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం తగదని, ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ ఆదేశించారు. ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. సందర్భంగా డీఎస్పీ వెంకట్ రెడ్డి, సీఐ వెంకట్ రెడ్డి తదితర పోలీసు అధికారులు ఎస్పీ వెంట ఉన్నారు.

## ఖేడ్ ఎంపీడీవోగా
# బిఈఏ రత్నవాణి



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 21:** నారాయణఖేడ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి ఎంపీడీవోగా బిఈఏ రత్నవాణి ఈ నెల 18న బాధ్యతలు స్వీకరించారు. గతంలో మునిపల్లి మండలంలో ఎంపీడీవోగా విధులు నిర్వహించిన ఆమె బదిలీపై నారాయణఖేడ్‌కు వచ్చారు. ఇంతకుముందు నారాయణఖేడ్ ఎంపీడీవోగా పనిచేసిన శ్రీనివాస్ రెడ్డిని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసిన నేపథ్యంలో, ఆయన స్థానంలో రత్నవాణి బాధ్యతలు చేపట్టారు. మండల అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో
# ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్

- పరిశుభ్రతలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలి
- మున్సిపల్ కమిషనర్ రమేష్





**తూప్రాన్ (ప్రజాజ్యోతి) జూలై 22:** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో సోమవారం ప్రత్యేక పారిశుద్ధ్య (స్పెషల్ డ్రైవ్) కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ జైపాల్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ రమేష్ మాట్లాడుతూ, మన ఇంటి పరిశుభ్రతే మన ఆరోగ్యానికి రక్షణ అని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పిచ్చి మొక్కలు, గడ్డి పెరగకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. పజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించి పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, అందరి సహకారంతో తూప్రాన్ మున్సిపాలిటీని పరిశుభ్రతలో ఆదర్శంగా నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ జైపాల్ నాయక్, బీఆర్ఎస్ నాయకుడు కొక్కొండ కాశిరెడ్డి, మున్సిపల్ మేనేజర్ శ్రీకాంత్, శానిటేషన్ అధికారులు మధు, విష్ణువర్ధన్, మున్సిపల్ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్‌పలు బాధ్యతగా పనిచేయాలి

- కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



**చేర్యాల, జూలై 21(ప్రజాజ్యోతి):** ప్రత్యేక సమగ్ర ఓటర్ సవరణ కార్యక్రమంలో భాగంగా జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మంగళవారం చేర్యాల పట్టణంలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఐదవ మరియు ఏడవ వార్డుల్లో కొమ్మూరి పర్యటించారు. బూత్ లెవల్ ఏజెంట్లు లు చేస్తున్న పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కోల్పోకుండా చూసే బాధ్యత బిఎల్‌పి లపై ఉందని అన్నారు. అర్హుల పేర్లు కొత్తగా చేర్పించడం, అనర్హుల పేర్లు తొలగించడంలో అలసత్వం వద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు
# ప్రజల్లో అవగాహన పెంచాలి

- పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ సిహెచ్ ధనరాజు



**కొండపాక, జూలై 21: (ప్రజా జ్యోతి):-** వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆ ఆరోగ్యశాఖ అధికారి డా. సి. హెచ్. ధనరాజు అధికారులను ఆదేశించారు. మంగళవారం కుకునూరుపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు, మందుల నిల్వలు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆరోగ్య కేంద్రంలో అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని, జ్వరం వంటి లక్షణాలతో వచ్చే ప్రతి రోగికి వెంటనే పరీక్షలు నిర్వహించి తక్షణ చికిత్స అందించాలని ఆదేశించారు. గర్భిణులను నమోదు చేసినప్పటి నుంచి సురక్షిత ప్రసవం జరిగే వరకు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, ఇంటింటి సందర్శనల ద్వారా కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని అవసరమైన వైద్య సూచనలు అందించాలని తెలిపారు. అలాగే పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వంద శాతం పూర్తి చేయాలని, ఒక్క చిన్నారైనా టీకాలకు దూరం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం "డ్రై డే" కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించి దోమల ఉత్పత్తి స్థలాలను నిర్మూలించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలోని సేవల అమలు తీరును సమీక్షించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ తనిఖీలో వైద్యాధికారి డా. కిరణ్ కుమార్, నర్సింగ్ ఆఫీసర్ లలిత, హెచ్ఎస్ సుజాత, ల్యాబ్ టెక్నీషియన్ బాలమణి, ఫార్మసీ ఆఫీసర్ సోమిత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "ప్రజాస్వామ్యానికి తొలి పాఠం పాఠశాల నుంచే ప్రారంభం"

- విద్యార్థుల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తి పెంపే ఎన్నికల ప్రధాన ఉద్దేశ్యం
- ఓటు విలువను విద్యార్థులకు తెలియజేసేందుకే ఈ ఎన్నికలు
- ప్రధానోపాధ్యాయులు సాంబయ్య






**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) జులై 21:** వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన పౌరసత్వాన్ని పెంపొందించే లక్ష్యంతో హెడ్ బాయ్ -- హెడ్ గర్ల్ ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించి ఎన్నికల్లో పాల్గొనగా, 10వ తరగతి విద్యార్థి బి. అజయ్ గౌడ్ హెడ్ బాయ్‌గా, సదాల లిఖిత హెడ్ గర్ల్‌గా విజయం సాధించారు. విజేతలను ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య అభినందిస్తూ, పాఠశాలకు ఆదర్శ నాయకులుగా బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ నైపుణ్యాలు, సేవాభావం వంటి గుణాలను విద్యార్థుల్లో పెంపొందించేందుకు ఇలాంటి ఎన్నికలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాసరావు, నర్సింహారెడ్డి, చార్లెస్, నవనీత, అమూల్య, సునీత, వెంకట్ రెడ్డి, ధనరాజ్, జయసుధ, ప్రశాంతి దేవి, రేణుకా దేవి, రాము తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# 'రైతు భరోసా' దరఖాస్తులకు మరో అవకాశం

- అర్హులైన రైతులు.. జూలై 31లోపే నమోదు చేయించుకోండి!
- మండల వ్యవసాయ అధికారి కవిత



**వెల్దుర్తి-మాసాయిపేట్ (ప్రజాజ్యోతి) జూలై 21:** రాష్ట్ర ప్రభుత్వం వానాకాలం 2026-27 సీజన్‌కు సంబంధించి రైతు భరోసా పథకం కింద కొత్త దరఖాస్తుల స్వీకరణతో పాటు బ్యాంకు ఖాతా వివరాల సవరణకు ఈ నెల 31వ తేదీ వరకు మరో అవకాశం కల్పించినట్లు మండల వ్యవసాయ అధికారి కవిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 2026 జూన్ 15వ తేదీ వరకు కొత్త భూ పట్టా పాసుపుస్తకం పొందిన రైతులు, అలాగే ఇప్పటి వరకు భూ పట్టా పాసుపుస్తకం కలిగి ఉన్నప్పటికీ రైతు భరోసా ప్రయోజనం పొందని అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునే రైతులు రైతు భరోసా దరఖాస్తు పత్రం, భూ పట్టా పాసుపుస్తకం నకలు, ఆధార్ కార్డు, బ్యాంకు పాసుపుస్తకం మొదటి పేజీ లేదా రద్దు చేసిన చెక్కు, మొబైల్ నంబర్ సమర్పించాలని తెలిపారు. రైతులు తమ దరఖాస్తులను రైతు వేదికలోని వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద నమోదు చేసుకోవచ్చన్నారు. అదేవిధంగా, ఇప్పటికే రైతు భరోసా పథకంలో నమోదైన రైతులు ఏవైనా కారణాలతో బ్యాంకు ఖాతా మార్చుకోవాల్సి వచ్చినా జూలై 31లోపు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి అవసరమైన పత్రాలతో వివరాలను సవరించుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి రైతు గడువు ముగిసేలోపు వివరాలు నమోదు చేసుకుని రైతు భరోసా పథకం ప్రయోజనం పొందాలని మండల వ్యవసాయ అధికారి విజ్ఞప్తి చేశారు.

# శ్రీలంక దృష్టిని ఆకర్షించిన మల్కాపూర్ గ్రామం

- తెలంగాణలో ఆదర్శ గ్రామంగా మల్కాపూర్ గుర్తింపు
- సర్పంచ్ పంజాల ఆంజనేయులు గౌడ్







**తూప్రాన్ (ప్రజాజ్యోతి) జూలై 21:** తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామం అంతర్జాతీయ స్థాయిలో మరోసారి ప్రశంసలు అందుకుంది. మంగళవారం ఎన్ఐఆర్‌డీ ఆధ్వర్యంలో శ్రీలంకకు చెందిన ప్రజాప్రతినిధుల బృందం గ్రామాన్ని సందర్శించి, గత పదేళ్లలో సాధించిన అభివృద్ధిని ప్రత్యక్షంగా పరిశీలించింది. గ్రామ సర్పంచ్ పంజాల ఆంజనేయులు గౌడ్ గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలు, గ్రామాభివృద్ధి ప్రణాళికల గురించి సమగ్రంగా వివరించారు. అనంతరం బృందం మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, రాక్ గార్డెన్, డంపింగ్ యార్డ్ వంటి మౌలిక సదుపాయాలను పరిశీలించి వాటి నిర్వహణపై ప్రశంసలు కురిపించింది. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన శ్రీలంక ప్రతినిధులు విద్యార్థులతో నేరుగా మాట్లాడి ప్రభుత్వ పథకాల అమలు తీరును తెలుసుకున్నారు. అంచెలంచెలుగా అభివృద్ధి సాధించి ఆదర్శ గ్రామంగా నిలిచిన మల్కాపూర్ తీరు తమను ఎంతో ఆకట్టుకుందని శ్రీలంక ప్రతినిధులు పేర్కొన్నారు. ఇక్కడ విజయవంతంగా అమలవుతున్న అభివృద్ధి నమూనాలు, గ్రామ పాలన విధానాలను తమ దేశంలోనూ అమలు చేసేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. అనంతరం తూప్రాన్ మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన బృందం, అధికారుల పనితీరు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలుపై వివరాలు తెలుసుకుంది. ఈ పర్యటనలో ఎంపీవో సతీష్, గ్రామ సర్పంచ్ పంజాల ఆంజనేయులు గౌడ్, ఎన్ఐఆర్‌డీ ప్రతినిధులు ఆశాలత, సాయిలు, శ్రీలక్ష్మి, ఉపసర్పంచ్ స్వామి, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, పంచాయతీ కార్యదర్శి మహేశ్వరి, పాలకవర్గ సభ్యులు పిట్ల వేణు, జిన్న కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ కనకరాజు, మేకిన్ యువత, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు స్వర్ణలత, లావణ్య, ఐకేపీ వీవోఏ సంతోష్, ఆశా వర్కర్ ఇందిరా, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సోషల్ మీడియా నిర్లక్ష్యానికి భారీ మూల్యం
# ఏడాది జైలు, 50 వేల జరిమానా

- జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) జూలై 21 :** మెదక్ జిల్లా తూప్రాన్‌లో చిన్నారులకు సంబంధించిన అశ్లీల వీడియోలను సోషల్ మీడియా ద్వారా షేర్ చేసిన కేసులో పోక్సో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు కఠిన తీర్పు వెలువరించింది. తూప్రాన్‌కు చెందిన అరిగే శివకుమార్ (20)కు ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ. 50 వేల జరిమానా విధించింది. తూప్రాన్ ఎస్ఐ శివానందం 2025 మే 12న కేసు నమోదు చేయగా, అప్పటి సీఐ రంగకృష్ణ దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీట్ దాఖలు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య వాదనలు వినిపించగా, సాక్ష్యాధారాలను పరిశీలించిన పోక్సో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు న్యాయమూర్తి సుభావాలి నిందితుడికి ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ. 50 వేల జరిమానా విధించారు. ఈ కేసులో ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ కృష్ణ, సీడీఓ నాగరాజు కీలకంగా పనిచేశారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన దర్యాప్తు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపిన వివరాల ప్రకారం, నిందితుడు నకిలీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా సృష్టించి చిన్నారులకు సంబంధించిన అశ్లీల కంటెంట్‌ను ఇతరులకు పంపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. సైబర్ క్రైమ్ విభాగం సాంకేతిక ఆధారాలు, ఐపీ అడ్రస్‌ల విశ్లేషణతో నిందితుడిని గుర్తించి కేసు నమోదు చేశారు. దర్యాప్తు అనంతరం సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన పోక్సో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు నిందితుడిని దోషిగా నిర్ధారించి జైలు శిక్షతో పాటు జరిమానా విధించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ప్రజలకు కీలక హెచ్చరిక చేశారు. చిన్నారులకు సంబంధించిన అశ్లీల కంటెంట్‌ను చూడటం, డౌన్‌లోడ్ చేయడం, మొబైల్‌లో భద్రపరచడం, షేర్ చేయడం లేదా సోషల్ మీడియాలో ప్రచారం చేయడం చట్టరీత్యా తీవ్రమైన నేరం అని స్పష్టం చేశారు. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిని సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సోషల్ మీడియాలో చట్టవిరుద్ధమైన లేదా అసభ్యకరమైన కంటెంట్ కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, చిన్నారుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

# మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన

- రేవంత్ రెడ్డి పాలనలో పేదల సంతోషంగా ఉన్నారు
- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

**ములుగు, జూలై 21(ప్రజాజ్యోతి)** మహిళా సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నరసారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ మామిడాల గ్రామంలో సర్పంచ్ ఎడ్ల పోచయ్య ఆధ్వర్యంలో మహిళ సంగం భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న నర్సారెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని పేదల అభివృద్ధి కోసమే పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని, దీనికి తోడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతోందని అన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం కావాలన్నా మంచి ఆలోచనతో మహిళా సంఘం భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మంచి ఆదరణ లభిస్తోందని, ఇచ్చిన మాట ప్రకారం పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, గూడు లేని నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంటిమామిడి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రభాకర్ గుప్తా, మండల పార్టీ మాజీ అధ్యక్షులు తమ్మలి శ్రీనివాస్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోచిరెడ్డి, మాజీ సర్పంచ్ సత్తయ్యచారి, ఉపసర్పంచ్ కృష్ణ, వార్డు మెంబర్లు ప్రదీప్ రెడ్డి, అనిల్ చారి, రంగయ్య, కవిత, కృష్ణ గౌడ్, నాయకులు శ్రీధర్ రెడ్డి, మణి పవన్ రెడ్డి, మల్లారెడ్డి, స్వామి, కృష్ణ, జహంగీర్ గాలయ్య, మహిళా సంఘం నాయకురాలు విజయ, లక్ష్మి, స్వరూప కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## మేకలు, గొర్రెల
# మందపై వీధి కుక్కల దాడి

- 44 మృతి, మరికొన్నింటికి గాయాలు
- 5 లక్షల వరకు నష్టం జరిగిందని అంచనా
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి





**సిద్దిపేట అర్బన్, జూలై21(ప్రజాజ్యోతి):-** మేకలు, గొర్రెల మందపై వీధి కుక్కల దాడి తో సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో విషాద సంఘటన చోటు చేసుకుంది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 44 గొర్రెలు, మేకలు వీధి కుక్కల దాడిలో మృతి చెందాయి. గ్రామానికి చెందిన గాంతీ శ్రీనివాస్‌కు చెందిన గొర్రెల మందపై సోమవారం అర్ధరాత్రి సమయంలో వీధి కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో 44 గొర్రెలు, మేకలు మృతి చెందగా, మరికొన్ని తీవ్రంగా గాయపడ్డాయి. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే మంద ను సాయంత్ర సమయంలో గ్రామంలోని తమ గొర్రెల షెడ్డులో తోలామని మంగళవారం ఉదయం వచ్చి చూసేటప్పటికి మంద మొత్తం చిందరవందరగా తయారై అప్పటికే మృతి చెందిన గొర్రెలు ఎక్కడికక్కడ పడిపోయి కడుపు ఉబ్బి పేగులు బయటికి వచ్చాయని అన్నారు. మృతి చెందిన గొర్రెల విలువ సుమారు 5 నుంచి 6 లక్షల రూపాయల వరకు ఉంటుందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఉపాధికి ఆధారంగా ఉన్న గొర్రెలు మృతి చెందడంతో తమ కుటుంబం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిందని బాధితుడు గాంతీ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తమకు తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న స్థానికులు, అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఆర్థిక సాయం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గోపాల కృష్ణమూర్తి మండల అధికారి చతుర్వేది మాట్లాడుతూ ఒకే మందకు చెందిన 44 గొర్రెలు, మేకలు మృతి చెందడం విషాదకరమని ఈ విషయాన్ని కలెక్టర్, ఇన్చార్జ్ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి బాధితుడికి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.

**వీధి కుక్కలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలి**

గ్రామంలో వీధి కుక్కల బెడద ఎక్కువ అయిపోయిందని వాటిని నియంత్రించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్థానిక సర్పంచ్ చింతల శ్రీనివాస్ యాదవ్ కోరారు. మంగళవారం సంఘటనా స్థలాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో కూడా గ్రామంలో వీధి కుక్కలు అనేకసార్లు జంతువులపై కోళ్లపై దాడి చేసిన సంఘటనలు ఉన్నాయని అన్నారు చిన్నారుల వెంటపడి ఇబ్బందులు పెట్టడం వృద్ధులు వీధుల వెంట నడవాలంటే భయపడే పరిస్థితి నెలకొందని అన్నారు. అంగన్వాడీ కేంద్రానికి కూత వేటు దూరంలోనే వీధి కుక్కలు గొర్రెల మంద పై దాడి చేయడంతో చిన్నారులు భయపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం దృష్టి పెట్టి వీధి కుక్కలను నియంత్రించే చర్యలు తీసుకోవాలని కోరారు.

# రోడ్లపై లారీలు పార్క్ చేయొద్దు

- లారీ అసోసియేషన్‌కు ఎస్ఐ అపూర్వ రెడ్డి సూచన



**చేర్యాల, జూలై 21(ప్రజాజ్యోతి):** రోడ్లపై లారీలు పార్క్ చేయడం వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు చేర్యాల ఎస్ఐ గూడ అపూర్వ రెడ్డి లారీ అసోసియేషన్ సభ్యులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ....రోడ్డుపై లారీలు నిలపడం వల్ల వాహనదారులకు ఇబ్బందులతో పాటు రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వివరించారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో రోడ్డుపై నిలిపిన లారీలు ఇతర వాహనదారులకు కనిపించక ప్రమాదాలకు కారణమవుతున్నాయని, కావున లారీలను నిర్దేశిత పార్కింగ్ స్థలాల్లోనే నిలపాలని సూచించారు. ప్రజల భద్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ సభ్యులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## పరిగి నియోజకవర్గంలో 73.45 శాతానికి చేరిన ఈఎఫ్ డిజిటైజేషన్

- మొత్తం 2,76,260 ఓటర్లలో 2,02,902 ఈఎఫ్‌లు డిజిటైజేషన్ పూర్తి
- పరిగి రూరల్ 82.27 శాతంతో ముందంజ






పరిగి, జూలై 21 (ప్రజాజ్యోతి) : ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్–2026) కార్యక్రమంలో భాగంగా పరిగి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈఎఫ్ (ఎన్యూమరేషన్ ఫారం) డిజిటైజేషన్ ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. మంగళవారం సాయంత్రం 4.30 గంటల నాటికి నియోజకవర్గంలోని మొత్తం 2,76,260 మంది ఓటర్లకు సంబంధించిన ఈఎఫ్‌లలో 2,02,902 ఫారాలు డిజిటైజ్ చేయబడగా, మొత్తం పురోగతి 73.45 శాతానికి చేరుకుంది. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో ఈఎఫ్ పంపిణీ 100 శాతం పూర్తయింది. డిజిటైజేషన్‌లో పరిగి రూరల్ మండలం 82.27 శాతంతో అగ్రస్థానంలో నిలవగా, కుల్కచర్ల మండలం 75.09 శాతం, చౌడాపూర్ మండలం 75.58 శాతం, దోమ మండలం 74.36 శాతం, పూడూర్ మండలం 73.54 శాతం, గండీడ్ మండలం 72.07 శాతం, మహమ్మదాబాద్ మండలం 68.78 శాతం, పరిగి మున్సిపాలిటీ 64.56 శాతం పురోగతిని నమోదు చేశాయి.

ఈ ప్రక్రియలో మొత్తం 305 మంది బీఎల్ఓలు శిక్షణ పొంది విధులు నిర్వహిస్తున్నారు. ఓటర్ల నుంచి అందిన ఫారాలను బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ధృవీకరిస్తున్నారు. ఇప్పటివరకు 2,02,593 ఈఎఫ్‌లు బీఎల్ఓల ద్వారా ధృవీకరించబడగా, 1,17,588 ఫారాలు స్వయంగా మ్యాప్ చేయబడ్డాయి. 78,444 ఫారాలు స్వీయ మ్యాపింగ్ ద్వారా నమోదు కాగా, 6,561 ఫారాలకు మ్యాపింగ్ పెండింగ్‌లో ఉంది. అదేవిధంగా ధృవీకరణ సమయంలో 530 మంది మరణించిన ఓటర్లు, 409 మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలిపోయిన ఓటర్లు, 111 మంది ఇప్పటికే నమోదు చేయబడిన ఓటర్లుగా గుర్తించబడ్డారు. మరో 2,332 మంది ఓటర్లు గైర్హాజరుగా ఉన్నట్లు అధికారులు నమోదు చేశారు.

నిర్దేశించిన గడువులోపు డిజిటైజేషన్ ప్రక్రియను పూర్తి చేయడానికి బీఎల్ఓలు, పర్యవేక్షకులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పని చేస్తున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఎస్ఐఆర్–2026 ప్రక్రియలో భాగంగా ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారాలను త్వరితగతిన సమర్పించి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## సేవతో శిఖరాగ్రానికి... డాక్టర్ కీర్తన యాదవ్‌కు జాతీయ గౌరవం

- భారత వైద్యుల సంఘం జాతీయ సామాజిక సేవా పురస్కారం అందుకున్న తెలంగాణ యువ వైద్యురాలు




కూకట్ పల్లి, జూలై 21 (ప్రజా జ్యోతి) : వైద్య సేవలను ప్రజాసేవతో మేళవించి సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందిన తెలంగాణ యువ వైద్యురాలు డాక్టర్ ఎన్. కీర్తన యాదవ్ ప్రతిష్ఠాత్మక భారత వైద్యుల సంఘం (ఐఎంఏ) జాతీయ సామాజిక సేవా పురస్కారం అందుకొని రాష్ట్రానికి అరుదైన గౌరవాన్ని తీసుకొచ్చారు. చిన్న వయసులోనే దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ పురస్కారాన్ని అందుకోవడం ఆమె సేవలకు లభించిన విశిష్ట గౌరవంగా నిలిచింది. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వందలాది నామినేషన్లను పరిశీలించిన అనంతరం, సామాజిక సేవలో విశేష కృషి చేసిన కేవలం 25 మంది వైద్యులను మాత్రమే ఈ జాతీయ పురస్కారానికి ఎంపిక చేశారు. ప్రతి రాష్ట్రం నుంచి ఒక్కో వైద్యుడికి మాత్రమే అవకాశం లభించగా, తెలంగాణ నుంచి డాక్టర్ కీర్తన యాదవ్ ఎంపిక కావడం రాష్ట్ర వైద్య రంగానికి గర్వకారణంగా నిలిచింది. న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో జరిగిన జాతీయ పురస్కార ప్రదానోత్సవంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా ఆమె ఈ గౌరవాన్ని అందుకున్నారు. దేశ నలుమూలల నుంచి ఎంపికైన ప్రముఖ వైద్యుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ కీర్తన యాదవ్ సేవలను భారత వైద్యుల సంఘం ప్రత్యేకంగా ప్రశంసించింది. ప్రస్తుతం ఉస్మానియా వైద్య కళాశాలలో మత్తుమందు వైద్య విభాగం (అనస్థీషియాలజీ)లో సహాయ ఆచార్యురాలిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కీర్తన యాదవ్, మరోవైపు డాక్టర్ నారి సేవా (ట్రస్ట్) వ్యవస్థాపకురాలిగా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. ఉచిత వైద్య శిబిరాలు, ప్రాణరక్షకుల ఉపయోగపడే గుండె–శ్వాస పునరుద్ధరణ (సీపీఆర్) శిక్షణ, మహిళల ఆరోగ్య పరిరక్షణ, యువతలో ఆరోగ్య చైతన్యం, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు వైద్య సహాయం వంటి కార్యక్రమాల ద్వారా వేలాది మందికి చేరువయ్యారు. వైద్య సేవను ఆసుపత్రి గోడలకే పరిమితం చేయకుండా, సమాజంలో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న డాక్టర్ కీర్తన యాదవ్‌కు ఈ జాతీయ పురస్కారం దక్కడం ఆమె సేవలకు దేశస్థాయిలో లభించిన గుర్తింపుగా వైద్య రంగ ప్రముఖులు పేర్కొంటున్నారు. వైద్య వృత్తిలో నిబద్ధత, సామాజిక సేవలో అంకితభావం, ప్రజల పట్ల బాధ్యత కలిసినప్పుడే ఎంతటి ఉన్నత స్థాయికి చేరుకోవచ్చో డాక్టర్ కీర్తన యాదవ్ మరోసారి నిరూపించారు. ఆమె సాధించిన ఈ గౌరవం తెలంగాణలో అనేకమంది యువ వైద్యులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని వైద్య, సామాజిక వర్గాలు అభినందిస్తున్నాయి.

## ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తా

- నూతన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అంబటి ప్రభాకర్
- మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



కొత్తూర్ జూలై 21 (ప్రజా జ్యోతి) : రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా అంబటి ప్రభాకర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు అంబటి ప్రభాకర్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎల్లారం శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.."పార్టీకి అంబటి ప్రభాకర్ అందిస్తున్న సేవలను గుర్తించి అధిష్ఠానం వారికి ఈ బాధ్యతలను అప్పగించింది. వారి నాయకత్వంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి, సీనియర్ నాయకులకు అంబటి ప్రభాకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబటి ప్రభాకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

17 సంవత్సరాల అనంతరం కలుసుకున్న పూర్వ విద్యార్థులు





తాండూరు జులై 21 ప్రజా జ్యోతి : వికారాబాద్ జిల్లా తాండూరు మండలం అంతారం గ్రామ శివారులోని ఓ ఫామ్ హౌస్ తోటలో 2008–2009 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం రోజు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తాండూర్ పట్టణంలోని జూనియర్ కళాశాల, పాఠశాలలో 2008–2009 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నత విద్య చదువుల కోసం వివిధ ప్రాంతాలకు వెళ్లి ఉన్నత చదువులు పూర్తి చేసినట్లు చెప్పారు.పూర్వ విద్యార్థులలో కొందరు ప్రభుత్వ ఉద్యోగులుగా మరికొందరు వివిధ విభాగలలో స్థిర పడ్డట్లు చెప్పారు. తాండూరు మండలం అంతారం గుట్టపైన ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఒకరికొకరు పలకరించుకొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శిరీష, అనురాధ, అంబమ్మ, జ్యోతి, సౌందర్య,వెంకటమ్మ, యాస్మిన్, రేణుక, వీరన్న, వెంకటేష్, ప్రవీణ్,రహిమాన్ హర్షిత్ వీరేష్, సతీష్, రామకృష్ణ, వినోద్, ఆశ, అనిత, తదితరులు ఉన్నారు.

## చెన్గోముల్ ఎస్సై భరత్ రెడ్డిపై ప్రభుత్వం విచారణ చేపట్టాలి

- ప్రజలకు న్యాయం చేయాలి - ప్రజాసంఘాల డిమాండ్



తాండూరు జులై 21 ప్రజా జ్యోతి : వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం చెన్గోముల్ ఎస్సై భరత్ కుమార్ రెడ్డి వ్యవహారశైలిపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి దళితులు, గిరిజనులు, మైనార్టీలు, రైతులకు న్యాయం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఉప్పలి మల్కయ్య,ఎస్సీ, ఎస్టీ,బిసి,మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కే చంద్రయ్య లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ వంటి వాటిపై నిర్లక్ష్యంగావ్యవ హరిస్తుందని విమర్శించారు. క్షేత్రస్థాయిలోదళితులు,గిరిజనులు, మైనార్టీలను పట్టించుకోవడం లేదని విమర్శించారు.సోమన్‌గుర్తి గ్రామానికి చెందిన దళిత రైతు జైదుపల్లి నర్సిములు తన స్వంత పట్టా భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్న వ్యక్తులపై ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక పోలీసులు బాధితుడిపైనే కేసు నమోదు చేయడం దారుణమన్నారు. భూమిని కాపాడుకోవడానికి ప్రయత్నించిన వ్యక్తినే నేరస్థుడిగా చిత్రీకరించడం వెనుక ఎవరి హస్తం ఉందో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా చెన్గోముల్ గ్రామానికి చెందిన రాజు అనే చెడిపోయిన కేసు నమోదు చేసిన ఘటన ఉందన్నారు. అలాగే కండ్లపల్లి గ్రామానికి చెందిన అయూబ్ ఖాన్ ఫిర్యాదులో ప్రధాన నిందితుల పేర్లను తొలగించి కేసు నమోదు చేశారనే ఆరోపణలపై కూడా ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మైనార్టీ హక్కుల పోరాట సమితి తాండూర్ ఇంచార్జ్ ఎండి సాదిక్, కే ఎన్ పి ఎస్ జిల్లా నాయకులు గుమ్మడి రత్నాలు, ఎమ్మార్పీఎస్ తాండూర్ పట్టణ అధ్యక్షులు బలరాం,నర్సింలు,రమేష్ పాల్గొన్నారు.

## మెడికల్ అండ్ ఎడ్యుకేషనల్ హబ్ పురోగతిపై సమీక్ష




- హకీంపేట్ ఎడ్యుకేషన్ హబ్ పనులు వేగవంతం చేయాలి
- కొడంగల్ - నారాయణపేట ఎత్తిపోతల లో భాగంగా సెప్టెంబర్ లోగా భూసేకరణ జరగాలి
- సమీక్ష సమావేశంలో పాల్గొన్న తాండూరు పరిగి ఎమ్మెల్యేలు బుయ్యని మనోహర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి
- నిర్మాణ పనుల జాప్యంపై అసంతృప్తి.. అలసత్వం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన సీఎం రేవంత్ రెడ్డి






కొడంగల్ జులై 21 ప్రజా జ్యోతి : వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని హకీంపేట్ లో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనుల పురోగతిని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. నిర్మాణ పనులు ఆశించిన వేగంతో సాగకపోవడంపై సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఎడ్యుకేషన్ హబ్‌లో చేపట్టిన అన్ని ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ప్రాజెక్టుకు సంబంధించిన నెలవారీ పురోగతి నివేదికలను క్రమం తప్పకుండా తనకు అందజేయాలని సూచించారు. పనుల్లో అలసత్వం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులను అవసరమైతే సస్పెండ్ చేయడానికి వెనుకాడవద్దని ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు.హకీంపేట్ ఎడ్యుకేషన్ హబ్ కోసం భూములు కోల్పోయిన రైతులకు ఇవ్వాల్సిన నివాస ప్లాట్ల కేటాయింపులో జరుగుతున్న జాప్యంపై కూడా ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. లబ్ధిదారులందరికీ వచ్చే వారంలోపు ప్లాట్ల పట్టాలు అందజేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రాజెక్టు సహా ఎడ్యుకేషన్ హబ్‌లోని అన్ని పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సీఎం అధికారులకు స్పష్టం చేశారు. మక్తల్ – నారాయణపేట – ఎత్తిపోతల పథకానికి సంబంధించి అదనపు పంపుల ఏర్పాటుకు అవసరమైన సివిల్ పనులన్నింటినీ వర్క్ ఆర్డర్ ఇచ్చి పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సెప్టెంబర్ లోగా భూ సేకరణ పూర్తి చేయాలని అవసరమైతే ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి భూసేకరణ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వివిధ శాఖల అధికారులు ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, హౌసింగ్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ బిపి గౌతమ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ టీకే శ్రీదేవి, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చౌక్, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, ఇరిగేషన్ అండ్ కమాండ్ ఏరియా డెవలప్మెంట్ సెక్రటరీ శ్రీధర్, టీజీ ఐసీసీ బీసీ వెల్ఫేర్ ఎండి శశాంక, కాడ అధికారి వెంకటరెడ్డి, రాష్ట్రస్థాయి ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ లు సంబంధిత శాఖల హెచ్ఓడిలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీడ్కోలు కాదు... విజయయాత్రకు శ్రీకారం

- ఆశయాలు, ఆశీస్సులు, ఆత్మవిశ్వాసంతో బి.ఫార్మసీ విద్యార్థులకు భావోద్వేగ వీడ్కోలు
- కేజీఆర్ సాంకేతిక మరియు నిర్వహణ విద్యాసంస్థలో చిరస్మరణీయ వేడుక






రాంపల్లి, జూలై 21 (ప్రజాజ్యోతి) : విద్యార్థి జీవితంలోని నాలుగేళ్ల అనుబంధానికి వీడ్కోలు పలుకుతూ, భవిష్యత్ విజయాలకు ఆశీస్సులు అందించే వేదికగా కేజీఆర్ సాంకేతిక మరియు నిర్వహణ విద్యాసంస్థ (కేజీఆర్ఐటీఎం) ఫార్మసీ విభాగం ఆధ్వర్యంలో బి.ఫార్మసీ తుది సంవత్సరం విద్యార్థులకు మంగళవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు, యాజమాన్యం ఒక కుటుంబ సభ్యుల్లా పాల్గొన్న ఈ కార్యక్రమం ఆప్యాయత, ఆనందం, భావోద్వేగాల కలయికగా సాగి ప్రతి ఒక్కరి హృదయాలను తాకింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. కె. గోవిందరెడ్డి మాట్లాడుతూ, డిగ్రీ పూర్తి కావడం విద్యార్థి జీవితంలో ముగింపు కాదని, అది ఒక కొత్త ప్రయాణానికి శ్రీకారం మాత్రమేనని అన్నారు. ఫార్మసీ రంగంలో దేశవ్యాప్తంగా, విదేశాల్లోనూ విస్తృత అవకాశాలు ఉన్నాయని, నిరంతరం నైపుణ్యాలను పెంపొందించుకుంటే ప్రతి విద్యార్థికి మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. సంస్థ తరఫున విద్యార్థులకు అవసరమైన ప్లేస్‌మెంట్ సహకారం, కెరీర్ మార్గదర్శకత్వం అందిస్తూ ఉద్యోగ కల్పనకు పూర్తి భరోసా ఉంటుందని హామీ ఇచ్చారు.

గౌరవ అతిథి శ్రీ కె. నితిన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యతో పాటు జీవితంలో దౌత్యం, సంభాషణా నైపుణ్యం, మానవ సంబంధాల నిర్వహణ ఎంతో కీలకమని చెప్పారు. ప్రతి పరిస్థితిని సమర్థంగా ఎదుర్కొనే తెలివితేటలు, వినయం, పరస్పర గౌరవం విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీసుకెళ్తాయని సూచించారు. సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.వి. రమణారావు మాట్లాడుతూ, విద్యాసంస్థలో పాటించే క్రమశిక్షణ, నాణ్యతా ప్రమాణాలు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రూపొందించబడినవేనని అన్నారు. సమయపాలన, క్రమశిక్షణ, నైతిక విలువలు, బాధ్యతాయుతమైన ప్రవర్తన ప్రతి వృత్తి నిపుణుడికి విజయానికి పునాదులని వివరించారు. ఫార్మసీ విభాగ ప్రిన్సిపాల్ డా. గంప విజయకుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, "ఇప్పటి వరకు మీ జీవితంలో ప్రతి అడుగులో తల్లిదండ్రులు, అధ్యాపకులు మీకు దారి చూపించారు. ఇకపై మీరు నిజమైన సమాజంలోకి అడుగుపెడుతున్నారు. అక్కడ ప్రతి నిర్ణయం మీదే, ప్రతి సవాలు మీదే. తీవ్రమైన పోటీ, అనేక అవకాశాలు, ఎన్నో పరీక్షలు మీ ముందుంటాయి. అలాంటి పరిస్థితుల్లో ఆత్మవిశ్వాసం, నిరంతర అభ్యాసం, కష్టపడి పనిచేసే తత్వం, మానవీయ విలువలు, వృత్తి నైతికత మీ విజయానికి మార్గదర్శకాలు అవుతాయి. సమాజానికి సేవ చేసే ఉత్తమ ఫార్మసీ నిపుణులుగా ఎదిగి కళాశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణం కావాలని" ఆకాంక్షించారు. వైస్ ప్రిన్సిపాల్ డా.ఎన్.శిల్పిక తుది సంవత్సరం విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ, వారు ఎక్కడ ఉన్నా కేజీఆర్ఐటీఎం విద్యార్థులుగా మంచి పేరు తీసుకురావాలని కోరారు.

అధ్యాపకులు సునీతా రెడ్డి, డా. నీలం, శ్రావంతి విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. తుది సంవత్సరం విద్యార్థినులు రాధిక, శ్రేజా విద్యార్థుల తరఫున మాట్లాడుతూ, నాలుగేళ్లుగా తమకు నాణ్యమైన విద్యతో పాటు జీవిత విలువలు నేర్పిన యాజమాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాపకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కళాశాలలో గడిపిన ప్రతి క్షణం తమ జీవితంలో చిరస్థాయిగా నిలిచిపోతుందని భావోద్వేగంతో పేర్కొన్నారు.

అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. నృత్యాలు, గాన ప్రదర్శనలు, వినోదాత్మక ఆటలు, సరదా కార్యక్రమాలతో సభా ప్రాంగణం సందడి చేసింది. అధ్యాపకులు, విద్యార్థులు కలిసి పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. చివరగా కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, ఆనందభాష్పాల మధ్య తుది సంవత్సరం విద్యార్థులకు ఆత్మీయంగా వీడ్కోలు పలికారు.

ఈ వీడ్కోలు వేడుక ఫార్మసీ విభాగ అధ్యాపకులు, విద్యార్థి మండలి సభ్యుల సమన్వయంతో శాతం శాతం విజయవంతమైంది. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో ఐ. నాగరాజు, సుసాన్ సృజన, డా. సింధుజ, రాధిక, కిషోర్, అంజలి, శైలజ, పూర్ణచందర్, సుమలత, కళ్యాణ్, హసీనా, కళ్యాణితో పాటు ఇతర అధ్యాపకులు, విద్యార్థి ప్రతినిధులు విశేష కృషి చేశారు. వారి సమిష్టి సహకారం, అంకితభావం కార్యక్రమాన్ని మరింత వైభవంగా, చిరస్మరణీయంగా నిలిపింది.

**"వీడ్కోలు అనేది విడిపోవడం కాదు...** విజయాలకు నాంది. కేజీఆర్ఐటీఎం ప్రాంగణాన్ని విడిచిపెట్టిన ఈ విద్యార్థులు సమాజంలో ఉత్తమ ఫార్మసీ నిపుణులుగా, మానవతా విలువలను చాటే పౌరులుగా ఎదగాలని అధ్యాపకులు, యాజమాన్యం ఆకాంక్షిస్తూ ఆశీస్సులు అందించారు."

## ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యం..

- ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు అండగా నిలవాలి
- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి, జూలై 21 (ప్రజా జ్యోతి) : ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి గడువు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్క నాయకుడు, బీఎల్ఏలు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సందేహాలను నివృత్తి చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. మంగళవారం చందానగర్, మియాపూర్, హఫీజ్‌పేట్ ప్రాంతాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, బూత్ స్థాయి ప్రతినిధులు (బీఎల్ఏలు)తో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలు, ఎదురవుతున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి అర్హుడైన ఓటరు పేరు సక్రమంగా నమోదు కావడంతో పాటు, ఎవరి ఓటు కూడా అనవసరంగా తొలగిపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి నాయకుడిపై ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గడువు ముగిసేలోపు ప్రజలకు అవసరమైన సహాయం అందించి, వారి దరఖాస్తుల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయించాలని సూచించారు. ముఖ్యంగా రెండు ప్రాంతాల్లో ఓటు నమోదై ఉన్నవారికి సరైన అవగాహన కల్పించి, ఎన్నికల నిబంధనల ప్రకారం అవసరమైన దరఖాస్తులు నింపే విధానాన్ని వివరించాలని తెలిపారు. ఎలాంటి అయోమయం లేకుండా, సరైన మార్గదర్శకత్వంతో వారి సమస్యలను పరిష్కరించాలని బీఎల్ఏలు, బీఎల్ఓలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రస్తుతం చాలా మంది ప్రజలు అవగాహన లేకపోవడం వల్ల దరఖాస్తులు ఎలా నింపాలి, ఏ పత్రాలు సమర్పించాలి, ఎలాంటి మార్పులు చేయించుకోవాలి వంటి విషయాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాంటి వారికి ఓర్పుతో వివరాలు తెలియజేసి, అవసరమైన సహాయం అందించడం బీఎల్ఏలు, బీఎల్ఓల బాధ్యత అని చెప్పారు. "ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనది. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రతి ఓటు రక్షించబడాలి. ఒక్క ఓటు కూడా కోల్పోకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి" అని ఆయన అన్నారు. ప్రజలు కూడా దీనిని సామాజిక బాధ్యతగా భావించి కొంత సమయాన్ని కేటాయించి తమ ఓటు వివరాలను పరిశీలించుకోవాలని, అవసరమైన సవరణలు ఉంటే వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే అత్యంత శక్తివంతమైన ఆయుధం ఓటేనని, అందువల్ల ప్రతి పౌరుడు తన ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. అదేవిధంగా బీఆర్ఎస్ నాయకులు, బూత్ స్థాయి ప్రతినిధులు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేస్తూ ప్రతి ఇంటికీ చేరుకుని ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని, అవసరమైన వారికి దరఖాస్తులు నింపడంలో సహకరించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో చందానగర్, మియాపూర్, హఫీజ్‌పేట్ ప్రాంతాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, బీఎల్ఏలు పాల్గొని ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు.

## ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఓటరు నమోదు అత్యంత కీలకం

- దిల్ కుష్ నగర్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి



బాలానగర్, జూలై 21 (ప్రజాజ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని బీఎల్ఓలకు కాంగ్రెస్ నేతల సూచనలు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్ పరిధిలోని దిల్ కుష్ నగర్‌లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికంగా కొనసాగుతున్న ఓటరు నమోదు, వివరాల సవరణ, ఎన్యూమరేషన్ ప్రక్రియపై బూత్ లెవల్ అధికారులను (బీఎల్ఓలు) అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సక్రమంగా నమోదు చేయడం, అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రజాస్వామ్యానికి ఎంతో కీలకమని పేర్కొన్న మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని బీఎల్ఓలకు సూచించారు. కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, పేరు సవరణలు, ఇతర వివరాల నవీకరణ వంటి అంశాల్లో ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ సహకరించాలని కోరారు. ప్రతి అర్హ పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా ఈ ప్రక్రియలో భాగస్వామి కావాలని, తమ వివరాలను ఒకసారి తప్పనిసరిగా పరిశీలించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఓటరు నమోదు అత్యంత కీలకమైన అంశమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన్న కుమార్, మేడ్చల్ జిల్లా ఫిషర్‌మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, జిల్లా ఎస్సీ సెల్ కో–ఆర్డినేటర్ శివకుమార్, దిల్ కుష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అబ్దుల్ ముజీబ్, జాయింట్ సెక్రటరీ ఎం.డి. ముక్తార్ అహ్మద్, మాజీ అధ్యక్షుడు కారీముల్లా, మహబూబ్ అలీ, మునావర్ భాయ్, సాజిద్ తదితర నాయకులు, కాలనీ వాసులు పాల్గొని ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తమ వంతు సహకారం అందించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజలు చురుకుగా పాల్గొని తమ ఓటరు వివరాలను సరిచూసుకుని అవసరమైన సవరణలు చేయించుకోవాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే సమగ్ర, ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందుతుందని వారు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి దోడ రంజిత్ రెడ్డి

(కోరుట్ల రూరల్ ,ప్రజా జ్యోతి, జూలై 21)
కోరుట్ల మండలంలోని ధర్మారం గ్రామంలోని బోండ్ల మానసకు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ద్వారా మంజూరైన 20 వేల రూపాయల



చెక్కును సర్పంచ్ దోడ రంజిత్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పట్ల ప్రజలు అవగాహన పెంచుకొని అర్హులైన ప్రతి ఒక్కరు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గణేష్ , పంచాయతీ కార్యదర్శి , వార్డ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ ప్రవాసీ సేవకులకు ఘన సన్మానం

భీమారం , జూలై 21:
ప్రజాజ్యోతి తెలంగాణ ప్రభుత్వం ప్రజా భవన్‌లో నిర్వహిస్తున్న 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' కార్యక్రమంలో గల్ఫ్ ప్రవాసుల సంక్షేమానికి విశేష సేవలందిస్తున్న కువైట్ ఎన్నారై మహ్మద్ సుభాన్ సోహైల్, కువైట్ రిటర్నీ



గంగుల మురళీధర్ రెడ్డిలను తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ సభ్యుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి నరేష్ రెడ్డి మాట్లాడుతూ విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రవాస భారతీయులకు అండగా నిలుస్తున్న సామాజిక సేవకులు ప్రభుత్వానికి, సమాజానికి వారధిగా పనిచేస్తున్నారని కొనియాడారు. వారి సేవా స్ఫూర్తి మరెందరికో ఆదర్శంగా నిలుస్తుందని అభినందించారు. కార్యక్రమంలో 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' హెల్ప్‌డెస్క్ లైజన్ ఆఫీసర్ భార్గవి నద్దునూరి, కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన

మేడిపల్లి,జూలై 21 ప్రజా జ్యోతి
మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామంలో ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా ప్రత్యామ్నాయ ఉద్యాన పంటల ప్రణాళిక, ఆయిల్‌పామ్, కూరగాయల సాగు, డ్రిప్ సేద్య పరికరాల వినియోగంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల డివిజన్ ఉద్యాన అధికారి బి.



మంజువాణి మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల్లో తక్కువ నీటితో అధిక దిగుబడి ఇచ్చే కూరగాయలు, పండ్లు, పూలు, మల్బరీ, ఉల్లి వంటి ఉద్యాన పంటలను సాగు చేయాలని సూచించారు. వరి సాగుకు బదులుగా ఆయిల్‌పామ్ సాగు చేపట్టాలని, దీనికి ప్రభుత్వం మొక్కలు, డ్రిప్ పరికరాలు, మల్చింగ్, ఫామ్‌పాండ్‌ల నిర్మాణానికి వివిధ రకాల రాయితీలు అందిస్తున్నట్లు తెలిపారు. సూక్ష్మ సేద్య విధానాలతో నీటి వినియోగాన్ని తగ్గించి అధిక ఆదాయం పొందవచ్చని రైతులకు వివరించారు. గ్రామ సర్పంచ్ భూమేష్ మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి ద్వారా ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి లాభాలు పొందాలని కోరారు. కార్యక్రమంలో ఉమామహేశ్వర ఎఫ్‌పీస ీవీల్ సీఈఓ, డైరెక్టర్లు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అటవీ భూమిని అక్రమంగా చదును చేస్తున్న ఇద్దరు వ్యక్తులు బైండ్ ఓవర్

భీమారం జులై 21 ప్రజా జ్యోతి
జగిత్యాల జిల్లా భీమారం మండలం ఒడ్యాడ్ గ్రామానికి చెందిన బత్తుల ఆశీర్వాదం, బత్తుల స్వామి అనే ఇద్దరు వ్యక్తులు ఒడ్యాడ్ బీట్, గోవిందారం సెక్షన్ పరిధిలోని అటవీ భూమిని అక్రమంగా చదును చేసి ఆక్రమించే ప్రయత్నం



చేసినందుకు వీరిద్దరిని మండల తహసీల్దార్ వరందన్ ఎదుట మంగళవారం ఫారెస్ట్ అధికారులు బైండ్ ఓవర్ చేశారు.ఈ కార్యక్రమం లోఎఫ్ ఆర్ ఓ.పద్మారావు,ఎఫ్ ఎస్ ఓ.సుబ్బారావు,ఎఫ్ బి ఓ.రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రీసర్వేతో భూ వివాదాలకు చెక్

కొడిమ్యాల, జూలై 21 (ప్రజాజ్యోతి):
భూభారతి రీసర్వే ద్వారా భూముల హద్దులు శాశ్వతంగా నిర్ధారించి భూ వివాదాలకు పరిష్కారం లభిస్తుందని తహసీల్దార్ నరేష్ అన్నారు.మండలం పోతారం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. జియో కోఆర్డినేట్ల ఆధారంగా ఎల్‌పీఎం మ్యాప్‌లు



రూపొందిస్తామని, రైతులు అవసరమైన పత్రాలతో రీసర్వేకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో భగవాన్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే దేవరావు, మండల సర్వేయర్ తిరుపతి, గ్రామ పాలనాధికారి అంజలి, గ్రామపంచాయతీ కార్యదర్శి, రైతులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి,

### సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,

ఎండపల్లి, జూలై 21, ప్రజా జ్యోతి,
భారత ఎన్నికల సంఘం ఓటర్ జాబితాలో సవరణ కోసం తీసుకొచ్చిన సర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మంత్రి అడ్లూరి



లక్ష్మణ్ కుమార్ , అన్నారు, మంగళవారం ఎండపల్లి మండలంలోని ముంజంపల్లి మారేడుపల్లి గ్రామాలలో జరుగుతున్న సర్ ప్రక్రియను మంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఓటర్ నమోదు వివరాలను అధికారం అడిగి తెలుసుకుని కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు,ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఓటర్ జాబితాలో సవరణ కోసం తీసుకువచ్చిన ప్రక్రియలు ప్రతి ఒక్కరు భాగస్వాములై ఓటు హక్కును కాపాడు కోవాలన్నారు ,ప్రతి ఓటరు అధికారులకు పూర్తిస్థాయి సమాచారం ఇవ్వాలని కోరారు ఓటర్ నమోదు కావలసిన వివరాలను అందించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు, అనంతరం ముంజంపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఐదు లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన వంటగదిని మంత్రి ప్రారంభించారు



విద్యార్థులతో కలిసి మొక్కను నాటారు, ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు ,మండల అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు,

## వేదపరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### రాష్ట ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ,జులై,21:ప్రజాజ్యోతి.
వేద పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ పార్వతీ రాజరాజే శ్వర అఖిల భారత వేద శాస్త్ర స్మార్త ఆగమ విద్వత్ సదస్సు మరియు వేద స్మార్త పరీక్షా మహోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.
ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అర్చకులు, వేద పండితులు స్వస్తితో స్వాగతం పలికారు. అనంతరం ఆయన శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేయగా, ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం వేద–స్మార్త పరీక్షా మహోత్సవాల ప్రారంభానికి సంకేతంగా వేదపంతులతో కలిసి జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ వేదాలు మన సనాతన ధర్మానికి మూలస్తంభాలని అన్నారు. వేదాలను పరిరక్షించడం అంటే ధర్మాన్ని పరిరక్షించినట్లేనని పేర్కొన్నారు. భారత



దేశంలోని ఆధ్యాత్మిక సంప్రదాయాలు, ఆగమ శాస్త్ర విధానాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని, ఇతర దేశాల ప్రజలు సైతం మన సంస్కృతిని అధ్యయనం చేస్తున్నారని తెలిపారు. వేద విద్యను భావితరాలకు అందించేందుకు ఇలాంటి వేద స్మార్త పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి విశేష ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో ఆలయాల అభివృద్ధితో పాటు ఉద్యోగ నియామకాలు కూడా చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. వేములవాడ రాజన్న ఆలయం అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తన లక్ష్యమని తెలిపారు. వేద విశ్వవిద్యాలయం ఏర్పాటు, సంస్కృత విద్యాభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని ఇప్పటికే అసెంబ్లీలో ప్రస్తావించినట్లు వెల్లడించారు. అలాగే ఈ నెల 30, 31 తేదీలు మరియు ఆగస్టు 1వ తేదీన నిర్వహించనున్న వరుణ యాగం ద్వారా సకాలంలో వర్షాలు కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని, లోక శాంతి, లోక కళ్యాణం చేకూరాలని స్వామివారిని ప్రార్థించనున్నట్లు తెలిపారు.

## బతుకమ్మ ఘాట్ రోడ్డు పైనే కుళ్ళిపోయిన కూరగాయల దుర్గంధం

### చెడు వాసనతో రోగాలు వచ్చే అవకాశం



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూలై 21 (ప్రజా జ్యోతి)
స్థానిక ఎస్పీ ఆఫీస్ నివాసం రైతు బజార్ మార్కెట్ యార్డ్ లో ప్రతినిత్యం ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు కూరగాయల వ్యాపారుల క్రయ విక్రయాలు జరుగుతుంటాయి



అదేవిధంగా వివిధ గ్రామాల నుంచి వచ్చే సామాన్య రైతులు రైతు బజార్లో వచ్చి కూరగాయలు అమ్ముకుంటారు ఈ సందర్భంలో క్రయావిక్యాలు జరిపే చోట వచ్చిన మిగిలిపో యిన కూరగాయల వ్యర్థాలు బతుకమ్మ ఘాటుకు వెళ్లే ప్రధాన రహదారిపై పక్కన రోడ్డుపైనే పడవేశారు అటువైపు వెళ్లే బాటసారి లకు కూరగాయల దుర్గంధం వాసన విపరీతంగా వస్తుంది అదేవిధంగా రోడ్డులో ఆకర్షియంగా వెలిచిన జింక మరియు సింహం బొమ్మ వద్ద కూడా విపరీతంగా మురికి కూరగాయలు పడేసి దుర్గం చేశారు స్థానిక మున్సిపాలిటీ పట్టించుకోవాలని బతుకమ్మ ఘాటుకి వెళ్లే పాదాచారులు కోరుతున్నారు



## బోనాల మహోత్సవంలో పాల్గొన్న రాష్ట ప్రభుత్వ విప్

వేములవాడ,జులై,20:ప్రజాజ్యోతి.
వేములవాడపట్టణంలోనాయిబ్రాహ్మణసంఘంఆధ్వర్యంలోనిర్వహించిన బోనాల మహోత్స వంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలోమునిసిపల్,చైర్మన్,పుల్కాం.రాజు,వైస్,చైర్మన్,నరాల.శేఖర్ ,సెస్,డైరెక్టర్,నామాల.లక్ష్మి రాజం,కాంగ్రెస్నాయకులు,ఇప్పపూల.అజయ్,సి ద్రం.ప్రసాద్ యాదవ్,నాగుల.విష్ణు ప్రసాద్, రామతీర్థపు. హరీష్, బీజేపీసీని యర్నాయకుడు,మామిండ్ల.లక్ష్మి రాజం ,నాయిబ్రమ్మణ కులసంఘము నాయకులు పాలుగోన్నారు

## ఆర్జీ-3 ఏరియాలో మెగా ప్లాంటేషన్ డ్రైవ్

రామగిరి, జూలై 21 (ప్రజాజ్యోతి) :
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావిత రాలకు ఆరోగ్యకరమైన ప్రకృతిని అందించవచ్చని రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "ఏక్ పెడ్ మాకే నామ్" కార్యక్రమంలో భాగంగా, కేంద్ర బొగ్గు త్రిత్వ శాఖ, కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా మంగళవారం "మాసివ్ ప్లాంటేషన్ డ్రైవ్" నిర్వహించారు. ప్రతి ఏరియాలో 10 వేల మొక్కలు నాటే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా రామగుండం–3 ఏరియాలోని ఓసీపీ–1, ఓసీపీ–2 ఉపరితల గనుల ఆవరణలో విస్తృతంగా మొక్కలు నాటారు.



ఓసీపీ–2 గని ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో జీఎం సుంకర మధుసూదన్ మొక్క నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్ష ణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఇప్పటికే లక్షలాది మొక్కలను నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఉద్యోగులతో పాటు పరిసర గ్రామాల ప్రజల్లోనూ పచ్చదనంపై అవగాహన కల్పిస్తూ మొక్కలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కనీసం ఒక మొక్కనైనా నాటి, దానిని సంరక్షించడం ద్వారా జీవవైవిధ్య పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం. రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్వోటు జీఎం ఎం. రామ్మోహన్, ఏరియా ఇంజనీర్ ఎ. ఉదయభాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె. రాజశేఖర్, ఏరియా పర్యావరణ అధికారి పి. రాజారెడ్డి, వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహిళా సభ – మహిళా శక్తితో ఆదర్శ గ్రామాన్ని నిర్మిద్దాం

జగిత్యాల రూరల్, జూలై 21,(ప్రజజ్యోతి):
తాటిపెల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధి, మహిళా సాధికారత మరియు సమాజ పురోగతిని లక్ష్యంగా చేసుకొని "మహిళా శక్తితో ఆదర్శ గ్రామాన్ని నిర్మిద్దాం" అనే నినాదంతో మహిళా సభ నిర్వహించబడింది.ఈ సందర్భంగా గ్రామంలోని



మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామ అభివృద్ధిలో తమ పాత్రను మరింత బలోపేతం చేయాలని సంకల్పించారు. మహిళల ఆర్థిక, సామాజిక మరియు విద్యా అభివృద్ధి ద్వారా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దవచ్చని సభలో వక్తలు పేర్కొన్నారు. స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ, బాలికల విద్య, ఆరోగ్యం, మహిళల స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలలో మహిళలు చురుకుగా పాల్గొని నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నీట్ ఫలితాల్లో మెరిసిన పేదింటి విద్యార్థిని

ఇల్లంతకుంట జూలై 21(ప్రజజ్యోతి)
ఇటీవల ప్రకటించిన నీట్ ఫలితాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రేపాక గ్రామానికి చెందిన విద్యార్థిని రొండ్ల శ్రీషా రెడ్డి అద్భుతమైన ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా ర్యాంకు 5000 మరియు కేటగిరి ర్యాంకు 2000 సాధించింది ఈ విజయం తన మూడో ప్రయత్నంలో సాధించింది, పేద కుటుంబంలో పుట్టిన శ్రీషా రెడ్డి ఎటువంటి శిక్షణ తీసుకోకుండా ఇంట్లోనే ప్రిపేర్ అయ్యింది ఈమె సాధించిన



ప్రతిభకు వారి తల్లిదండ్రులు రొండ్ల మహేందర్ రెడ్డి విజయ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు.

## లక్షెట్టిపేట రైతు సదస్సుకు భారీగా బీఆర్ఎస్ శ్రేణుల తరలింపు

పెద్దపల్లి, ప్రతినిధి జూలై 21 (ప్రజాజ్యోతి):
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు (కేటీఆర్) మంచిర్యాల జిల్లా లక్షెపేట్‌లో నిర్వహించిన రైతు సదస్సుకు పెద్దపల్లి నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి



మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజల తరఫున బీఆర్ఎస్ పార్టీ బలంగా వినిపిస్తోందన్నారు. రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని గుర్తు చేశారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయ రంగానికి సంబంధించిన పలు అంశాలపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రైతు సదస్సులో దిశానిర్దేశం చేయనున్నారని తెలిపారు. లక్షెట్టిపేట రైతు సదస్సుకు పెద్దపల్లి నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## రేపటి నుండి ఐదేళ్ల తర్వాత కల్వచర్లలో పెద్దదేవర కొలుపు జాతర..

రామగిరి, జూలై 21 (ప్రజాజ్యోతి) :
రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో గ్రామదేవత పెద్దదేవర (దుర్గమ్మ) అమ్మవారి ఐదేళ్లకోసారి జరిగే ప్రత్యేక కొలుపు జాతరకు గ్రామం సిద్ధమైంది. బుధ, గురువారాల్లో జరిగే ఈ రెండురోజుల వేడుకల్లో గ్రామస్తులు సంప్రదాయబద్ధంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఆషాఢమాసంలో గ్రామదేవతలకు బోనాలు సమర్పించడం తెలంగాణ సంస్కృతిలో కీలకమైన ఆచారం. కల్వచర్లలోని పోచమ్మగుడి ప్రాంగణంలో వెలసిన పెద్దదేవర అమ్మవారికి ప్రతి ఏడాది తొలిఏకాదశి సందర్భంగా బోనం సమర్పించడం ఆనవాయితీ కాగా, ఐదేళ్లకోసారి మాత్రమే దుబ్బుల పూజారుల ఆధ్వర్యంలో ప్రత్యేక కొలుపు జాతర నిర్వహిస్తారు.



ఈసారి గ్రామంలోని అన్ని కుల సంఘాల ప్రతినిధులు సంయుక్తంగా ఏర్పాట్లు పూర్తి చేశారు. జాతర నిర్వహణకు గ్రామానికి చెందిన సుమారు 300 కుటుంబాలు స్వచ్ఛందంగా ఆర్థిక సహకారం అందిస్తున్నాయి. గురువారం అమ్మవారికి మహాపూజలు నిర్వహించి గ్రామంలో సుభిక్షం, మంచి వర్షాలు, సమృద్ధిగా పంటలు పండాలని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. సంప్రదాయంలో భాగంగా నిర్వహించే పూజా కార్యక్రమాల అనంతరం గ్రామస్థులు సామూహికంగా పాల్గొని కొలుపును ముగిస్తారు. మున్నూరు కాపు, పద్మశాలి, గౌడ, ముదిరాజు, యాదవ, కుర్మ, రజక, మాదిగ, మాల, కుమ్మరి, మంగలి, మేదరి తదితర అన్ని వర్గాల ప్రజలు ఈ జాతరలో పాల్గొని గ్రామ ఐక్యతను చాటనున్నారు. ఈ సందర్భంగా కల్వచర్ల గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని గ్రామ పెద్దలు, కుల సంఘాల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

ఘనంగా మల్లికార్జున
# ఖర్గే జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి జూలై21(ప్రజా జ్యోతి)** ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి, అందరికీ మిఠాయిలు పంపిణీ చేసి,ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా మాట్లాడుతూ విధివిధానాలతో కాంగ్రెస్ పాలనను ముందుకు నడిపిస్తున్నారని,మంచి నాయకుడు పుట్టినరోజులు జరుపుకోవడం అదృష్టమని ,ఆ భగవంతుడు ఆయనకు ఆరోగ్యాన్ని, అష్టైశ్వర్యాన్ని అందజేయాలని,ముందు ముందు ప్రజలకు మరింత సేవలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వార్డ్ కౌన్సిలర్ మౌలాలి, బీసీ లీడర్ నారాయణవరపు శ్రీనివాస్, ఆంగోతు రామారావు పింగళి సామేలు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ముదిగొండ ఇంచార్జి మండల
పంచాయతీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణ



**ముదిగొండ జూలై 21(ప్రజా జ్యోతి)** ముదిగొండ మండల పంచాయతీ అధికారి (ఎంపీవో ఇంచార్జి)గా ముదిగొండ మండల పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ ఈ నెల 13న బాధ్యతలు స్వీకరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆయన అధికారికంగా పదవీ బాధ్యతలను చేపట్టారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. మండలంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు క్షేత్రస్థాయిలో ఉన్న అర్హులందరికీ అందేలా అధికారులందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని పేర్కొన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తానని వెల్లడించారు.

పిల్లలకు నాణ్యమైన
## ఆహారం అందించాలి: డాక్టర్ మట్టా
● బీసీ బాలుర హాస్టల్‌ను పరిశీలించిన మట్టా



**సత్తుపల్లి జూలై21(ప్రజా జ్యోతి)** పట్టణంలోని లలిత కుమారి హాస్పిటల్ రోడ్ లో గల,బీసీ బాలుర వసతి గృహాన్ని,రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మంగళవారం పరిశీలించారు. పిల్లల రూమ్ లను, బాత్ రూమ్, తయారుచేసిన ఆహారాన్ని, పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల హాస్టల్ ను పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్య కరమైన భోజనం విద్యార్థులకు అందించాలని తెలియజేశారు. వర్షాకాల దృష్ట్యా పరిశుభ్రత పై పిల్లలకు అవగాహన కల్పించాలని సూచించారు. పరిశీలించిన వారిలో మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత వేణు, గ్రాండ్ మౌలాలి, శరత్ చంద్ర, వీరివాడ అపర్ణ, పట్టణ అధ్యక్షుడు గాదే చెన్నారావు,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

11 కేవీ విద్యుత్
## షాక్‌తో వ్యక్తికి తీవ్ర గాయాలు
● విద్యుత్ స్తంభంపై పనులు చేస్తుండగా ప్రమాదం..ఆస్పత్రికి తరలింపు

**టేకులపల్లి,జూలై 21,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం



ఈర్యరాంపురం గ్రామంలో సోమవారం జరిగిన విద్యుత్ ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. గ్రామానికి చెందిన అంగోత్ రవి (35) పక్కింటికి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో సమస్యను సరిచేయాలనే ఉద్దేశంతో స్థానిక ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆఫ్ చేసిన అనంతరం విద్యుత్ స్తంభంపైకి ఎక్కాడు.అయితే, ఈ క్రమంలో 11కేవీ హైటెన్షన్ విద్యుత్ లైన్‌కు ప్రమాదవశాత్తు తగలడంతో ఆయనకు తీవ్ర విద్యుత్ షాక్ తగిలింది. షాక్ ప్రభావంతో స్తంభంపై నుంచి కిందపడిన రవికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన గ్రామస్తులు వెంటనే అతడిని కిందకు దించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రికి తరలించారు.ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.ఈ ఘటన గ్రామంలో కలకలం రేపింది. ప్రమాదానికి గల పూర్తికారణాలు, ఘటనకుసంబంధించిన ఇతర వివరాలు తెలియాల్సి ఉంది.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: చింతల శ్రీనివాస్
● ఘనంగా మాస్ ప్లాంటేషన్ డ్రైవ్ ● 10 వేల మొక్కలు నాటిన సింగరేణి, అధికారులు కార్మికులు




**సత్తుపల్లి జూలై21(ప్రజా జ్యోతి)** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సింగరేణి జీఎం చింతల శ్రీనివాస్ అన్నారు. బొగ్గు మంత్రిత్వ శాఖ కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ ఆదేశాల మేరకు, సింగరేణి యాజమాన్య సూచనలతో సత్తుపల్లి ఏరియాలోని జేవీఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు పార్కింగ్ యార్డ్ ప్రాంగణంలో భారీ స్థాయిలో 'మాస్ ప్లాంటేషన్ డ్రైవ్' కార్యక్రమాన్ని ఘనంగా మంగళవారం నిర్వహించారు. సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏరియా వ్యాప్తంగా 10 వేల మొక్కలను నాటే లక్ష్యంతో విస్తృత స్థాయిలో వృక్షారోపణ చేపట్టారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, బొగ్గు ఉ



త్పత్తితో పాటు పర్యావరణ పరిరక్షణకు సింగరేణి సంస్థ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు, పచ్చదనాన్ని పెంపొంది ంచేందుకు ప్రతి ఉద్యోగి, కార్మికుడు, ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు, పర్యావరణ విభాగం ప్రతినిధులతో పాటు ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఎస్. సుధాకర్, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ బి. కోటేశ్వరరావు, సి ఎం ఓ ఏ ఐ వైస్ ప్రెసిడెంట్ డి. రమేష్ బాబు పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో సింగరేణి యాజమాన్యానికి తమ పూర్తి సహకారం ఉంటుందని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించి, సత్తుపల్లి ఏరియాను మరింత హరితమయంగా తీర్చిదిద్దేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, యూనియన్ సంఘ బాధ్యులు ,కార్మికులు ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**చింతకాని జులై 21ప్రజాజ్యోతి :** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ ఎఫ్) ద్వారా 10 మంది లబ్ధిదారులకు నాగులవంచ గ్రామంలో..మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు,గ్రామ సర్పంచ్ నారగని రాంబాయి,గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు కంభం వీరభద్రం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో రూ. 3.29 లక్షల చెక్కులను మంగళవారం పంపిణీ చేసారు. రూ.3లక్షల 29వేల 500 రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కన్నేటి శ్రీను (రూ.15,000), బైరు సైదేశ్వరరావు (రూ.9,500), వేశాల సీతారాములు (రూ.1,10,000), ఎర్రిబోయిన ప్రవళిక (రూ.30,000), యలగందుల సౌజన్య (రూ.22,500), యల్లంపల్లి నాగేశ్వరరావు (రూ.30,000), కటిక వెంకటేశ్వర్లు



(రూ.19,000), కంచర్ల చరణ్ తేజ (రూ.34,000), కర్రి ధనలక్ష్మి (రూ.23,500), అమర్లపూడి లలిత (రూ.36,000)లకు అందజేశారు. ఈ సందర్భంగా మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతో ఆర్థిక వెసులుబాటు కలిపిస్తుందన్నారు. ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అండగా నిలుస్తూ,అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా చెక్కుల అందుకున్న లబ్ధిదారులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఎంసీ డైరెక్టర్ బందెల నాగార్జున, గ్రామ ఉప సర్పంచ్ అంబటి శరత్ కుమార్, నాగులవంచ శ్రీ కోదండ దేవాలయ కమిటీ చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ నారగాని శ్రీనివాసరావు, వార్డు సభ్యులు గువ్వల వీరదాస్,చిట్టిపోగు నరేష్, కంభం సునీత, కాసాని బాలకుమార్,అన్నేపోగు రవి, గురిజాల జయకుమార్, దేవాలయ కమిటీ సభ్యులు వెచ్చా మంగయ్య,శిరసాని బాబు,జోనల్ ఇన్‌చార్జిలు ఆలస్యం బసవయ్య,ఇనుకుళ్ళ నాగసూరారెడ్డి,కాంగ్రెస్ నాయకులు అనగాని శ్రీను, నెల్లూరి రమేష్,ఆలస్యం రమేష్,అంబాల వెంకన్న, గంట బాబు, భూక్యా లక్ష్మణ్,యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలస్యం శంకర్,గంధం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలి

● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

● బ్లాక్‌స్పాట్లలో శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలి

● జాతీయ రహదారులపై ఆక్రమణలు, అక్రమ ప్రవేశ మార్గాలను పూర్తిగా తొలగించాలి

● ప్రతి నెల మూడవ శుక్రవారం జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించాలి

● రోడ్డు భద్రతపై రవాణ శాఖ కమీషనర్ ఇల్లంబర్తి నిర్వహించిన వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టి జాతీయ రహదారులపై రోడ్డు భద్రతా ప్రమాణాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.మంగళవారం రాష్ట్ర రవాణ శాఖ కమీషనర్ ఇల్లంబర్తి హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమీషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో జాతీయ రహదారులపై రోడ్డు భద్రత చర్యలు, ప్రమాదాల నివారణ,సుప్రీం కోర్టు మార్గదర్శకాల అమలు, అనుసరణ (కంప్లయన్స్) నివేదికల సమర్పణ, ప్రమాదాల తగ్గింపునకు తీసుకోవాల్సిన చర్యలు, జాతీయ రహదారుల వెంట ఉన్న ఆసుపత్రుల మ్యాపింగ్, ఆక్రమణల తొలగింపు, అత్యవసర స్పందన వ్యవస్థ, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఖమ్మం పోలీస్ కమీషనరేట్ కార్యాలయం నుండి సిపి సునీల్ దత్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను ఇప్పటికే గుర్తించినవి, ఆయా ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. మున్సిపల్ ప్రాంతాల్లోని ప్రధాన రహదారులు, క్రిటికల్ జంక్షన్లలో అవసరమైన రోడ్డు భద్రతా పనులను తక్షణమే చేపట్టాలని సూచించారు. జిల్లా పరిధిలోని జాతీయ రహదారుల వెంట వాహనాల కోసం అవసరమైన పార్కింగ్ ప్రాంతాలు, ప్రతి 40 నుంచి 50 కిలోమీటర్లకు ఒకసారి ప్రజలకుఅవసరమైన పార్కింగ్,మరుగుదొడ్లు, ఇతర వే సైడ్ సదుపాయాల వివరాలతో కూడిన అనుసరణ నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుని ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రతి ట్రాఫిక్ ఉల్లంఘనను నమోదు చేసి నిబంధనల ప్రకారం జరిమానాలు విధించే వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పెట్రోలింగ్ వాహనాలు అందుబాటులో ఉంచి, జాతీయ రహదారులపై అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన అందించాలని,అంబులెన్స్ సేవలు కూడా దానికి అనుసంధానమై ఉంచాలని తెలిపారు. జాతీయ రహదారు లకు సమీపంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల మ్యాపింగ్ పూర్తిస్థాయిలో ఉండాలని ఆదేశించారు. జాతీయ రహదారులపై ఉన్న ఆక్రమణలను గుర్తించి వెంటనే తొలగించాలని, జాతీయ రహదారులకు అక్రమంగా ప్రవేశ మార్గాలు కల్పిస్తున్న దాబాలు, వాణిజ్య సంస్థలు, ఇతర నిర్మాణాలను కేంద్ర జాతీయ రహదారుల చట్టం ప్రకారం తొలగించాలని సూచించారు.జాతీయ రహదారుల సేఫ్టీ జోన్ పరిధిలో ఎలాంటి వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో గుర్తించిన బ్లాక్‌స్పాట్లను శాశ్వతంగా సరిదిద్దేందుకు అందుబాటులో ఉన్న నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలని కలెక్టర్ సూచించారు. బ్లాక్‌స్పాట్ల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని వెంటనే సిద్ధం చేసి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఎన్‌హెచ్‌ఏఐ,రోడ్లు–భవనాల శాఖ అధికారులు ఏటీఎంలు అడ్వాన్స్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టమ్,ఆక్రమణలు,ఎమర్జెన్సీ రెస్పాన్స్ ప్లాన్, లే–బైలు , వే సైడ్ అమెనిటీస్, బ్లాక్‌స్పాట్లు,తదితర అంశాలపై చేపట్టిన చర్యలకు సంబంధించిన సమగ్ర అనుసరణ నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు.ఇకపై ప్రతి నెల మూడవ శుక్రవారం జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశాన్ని తప్పని సరిగా నిర్వహించి రోడ్డు భద్రత చర్యల పురోగతిని సమీక్షించాలని, ప్రతి శాఖ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ ఎస్ఇ యుగంధర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రామారావు, నేషనల్ హైవే పిడి దివ్య, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏలినినో దృశ్య ప్రత్యామ్నాయ పంటలు మెరుగు: ఏడిఏ తాతారావు

**గుండాల జులై 21 ప్రజాజ్యోతి** ఏలిని నో ప్రభావం వల్ల ప్రత్యామ్నాయ పంటలను ప్రజలు ఎంచుకోవాలని ఏడిఏ తాతారావు అన్నారు. మంగళవారం మండలంలోని శెట్టిపల్లి గ్రామపంచాయతీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎలిని నో పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రైతులు పత్తి వారి పంటలకు బదులుగా'కంది . పెసర. వేరుశనగ. కూరగాయలకు సంబంధించిన పంటలను ఎంచుకోవాలన్నారు. తద్వారా రైతులకు పంట మార్పిడితోపాటు మెరుగైన దిగుబడి సాధించుకుంటారని పేర్కొన్నారు. ఎలిని నో వాళ్ళ ప్రజలు అప్రమత్తంగా ఉండి



ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టిసాదించి మెరుగైన దిగుబడి సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏవో వెంకటరమణ బాలరాజు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న
# ఆరోగ్య సిబ్బందికి ఘన వీడ్కోలు





**టేకులపల్లి, జూలై 21 ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్తున్న ఆరోగ్య శాఖ ఉద్యోగులకు మంగళవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ బదిలీపై వెళ్తున్న ఆరోగ్య విస్తరణాధికారి దేవా, సూపర్వైజర్లు ఫోరండ్ల శ్రీనివాస్, నాగుబండి వెంకటేశ్వర్లు, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, ఏఎన్ఎంలు లలిత, ఎల్లమ్మ, నాగలక్ష్మి, రమాకుమారి, సుజాత, మానసతో పాటు మొత్తం పదిమంది ఉద్యోగులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ తుకారం రాథోడ్ మాట్లాడుతూ, సులానగర్ పీహెచ్‌సీలో ఉద్యోగులు అందించిన సేవలు ప్రశంసనీయమని అన్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో వారు చూపిన అంకితభావం ఆదర్శనీయమని కొనియాడు తూ,కొత్త బాధ్యతల్లో కూడా అదే సేవా స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. సహోద్యోగులు మాట్లాడుతూ, బదిలీపై వెళ్తున్న ఉద్యోగులు విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేసి ప్రజల మన్ననలు పొందారని పేర్కొన్నారు. వారి సేవలను స్మరించుకుంటూ భావోద్వేగంతో వీడ్కోలు పలికారు.అనంతరం బదిలీపై వెళ్తున్న ఉద్యోగులు తమ అనుభవాలను పంచుకుంటూ, సులానగర్‌లో పనిచేసిన రోజులు తమ జీవితంలో మరపురాని అనుభూతిగా నిలిచిపోతాయని తెలిపారు. సహోద్యోగులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు అందించిన సహకారానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బానోత్ పూల్‌బంతి, ఉపసర్పంచ్ చేతుల నాగేశ్వరరావు, బానోత్ రవి, జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ కందుల దినేష్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రతాప్, వైద్యాధికారులు డాక్టర్ కంచర్ల వెంకటేష్, డాక్టర్ గోపీలాల్, కమ్యూనిటీ హెల్త్ అధికారులు నాగభూషణం, వజ్జా పార్వతి, ఆరోగ్య విస్తరణాధికారులు రాంప్రసాద్, హరికిషన్, సూపర్వైజర్లు, ల్యాబ్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఇతర ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొని బదిలీపై వెళ్తున్న ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

నీట్ వివాదంపై
# కేంద్రాన్ని నిలదీసిన పివైఎల్
● ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్
● ఢిల్లీలో నిరసనకారులపై లాఠీచార్జీ ఖండన




**టేకులపల్లి, జూలై22, ప్రజాజ్యోతి:** నీట్ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్ ) తెలంగాణ రాష్ట్ర నాయకుడు భూక్య శివ నాయక్ డిమాండ్ చేశారు. రాజీనామా కోరుతూ దేశ రాజధాని ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న నిరుద్యోగ యువత, విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జీ చేయడం, టియర్ గ్యాస్ ప్రయోగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన తీవ్రంగా ఖండించారు.శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ,గత రెండు నెలలుగా రాజ్యాంగాన్ని చేతబట్టి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటంతో దేశవ్యాప్తంగా శాంతియుత నిరసనలు కొనసాగుతున్నప్పటికీ, వాటిని అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం పోలీసు బలాన్ని ఉపయోగించడం దురదృష్టకర మన్నారు.నిరసన తెలిపే హక్కును కాలరాయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.నీట్ పరీక్షల వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని, జాతీయ పరీక్షల సంస్థ ( ఎన్టిఏ) పనితీరుపై సమగ్ర విచారణ జరిపి అవసరమైన సంస్కరణలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఉద్యోగాల హామీలపై కూడా సమాధానం చెప్పాలని కోరారు.విద్యార్థుల ప్రయోజనాల ను కాపాడే చర్యలు తీసుకోవాల ని, లేకపోతే రైతాంగ ఉద్యమ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా నిరుద్యో గ యువత,విద్యార్థులు విస్తృత స్థాయి ఆందోళనలు చేపడతార ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు,పివైఎల్ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి
సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ

**టేకులపల్లి, జూలై 21,ప్రజాజ్యోతి:** నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ టేకులపల్లిలో సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో మంగళవారం



నిరసన చేపట్టారు. జంతర్‌మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న సీజేపీ కార్యకర్తలపై పోలీసుల లాఠీ చార్జీని ఖండించారు. కార్యక్రమంలో ఎట్టి నరసింహారావు, డి. ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం దమనకాండను ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దాబా(బి) సర్పంచ్ సస్పెన్షన్

## ఉత్తర్వులు జారీ చేసిన కలె క్టర్

ఆదిలాబాద్ బ్యూరో, జూలై 21,( ప్రజా జ్యోతి) అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం దాబా(బీ) సర్పం చ్ నారవతె ఈశ్వర్ ను స స్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. స ర్పంచ్ గత కొంత కాలం నుం చి నకిలీ విత్తనాలు విక్రయి స్తూ రైతులను నిలువు దోపి డి చేస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. గ్రామ పంచాయతీ ప్రజలకు జవా బుదారీగా ఉండాల్సిన స ర్పంచ్ దానిని ధిక్కరించి అక్రమ సంపాదనే ధ్యేయం గా నకిలీ విత్తనాలను విక్ర యిస్తూ సొమ్ము చేసుకుంటు న్నారు.




ప్రజా పాలన, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప క్కన పెట్టి, తన స్వలాభం కోసం సర్పంచ్ పదవిని అ డ్డం పెట్టుకొని అక్రమ సంపా దనకు ఎగబడుతున్నాడు. ఈ నేపథ్యంలో రెండుసార్లు ఈ సర్పంచి నకిలీ విత్తనాల తో పట్టు బడ్డట్లు తెలుస్తోం ది. మహారాష్ట్ర నుంచి అతి తక్కువ ధరకు నకిలీ విత్త నాలు తీసుకొచ్చి ఈ ప్రాం తంలో అధిక ధరకు రైతుల కు కట్ట బెడుతున్నట్లు సమా చారం.వివరాలిలా ఉన్నా యి. ఆదిలాబాద్ జిల్లాలో గల గ్రామ పంచాయతి దా భా (బి), మండలము ఇచ్చో డ సర్పంచ్ నారవతే ఈశ్వర్ న విధులు విస్మరించి రైతు లకు అనధికారంగా పత్తి వి త్తనాలు విక్రయిస్తున్నట్లుగా గమనించి (34) బసాలు టా స్క్ ఫోర్స్ టీం స్వాధీనం చే సుకొని ప్రథమ సమాచార నివేదిక (ఎఫ్ ఐ ఆర్) పోలీ స్ స్టేషన్ ఇచ్చోడ లో కేసు నమోదు చేశారు. తదుపరి చర్యల నిమిత్తము అసిస్టెం ట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చరల్ (ఆర్) ఇచ్చోడ నివేదికను అనుసరించి జిల్లా వ్యవసా య అధికారి ఆదిలాబాద్ సమర్పించిన నివేదిక ఆధా రంగా తెలంగాణ పంచాయ తి రాజ్ చట్టం -2018 పరి చ్ఛేదము 37(5)ప్రకారము జిల్లా కలెక్టర్ (ప.వి), ఆది లాబాద్ జారీ చేసిన ఉత్త ర్వుల ప్రకారం నారవతే ఈశ్వర్ సర్పంచ్ గ్రామ పం చాయతి దాభా (బి), మండ లము ఇచ్చోడ కి షోకాజ్ నో టీసు జారీ చేసి వివరణ కోరారు. అట్టి షో కాజు నోటీ సుకు సర్పంచ్ సమర్పించి న సంజాయిషీ అసంతృప్తి క రంగా ఉన్నందున క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ మేరకు సర్పంచ్ పదవి లో కొన సాగకుండా తాత్కాలి కంగా సర్పంచ్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ (ప.వి), ఆదిలాబాద్ ఉత్తర్వులు జా రీ చేశారు.

# జీహెచ్ఎంసీ ఎన్నికలకు బ్రేక్..


మొదటిపేజీ తరువాయి..

నెలకొంది.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజన నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని ఆరోపిస్తూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. 1996 జీవో నంబర్ 570లోని రూల్-5 ప్రకారం జనాభా ప్రాతిపదికనే వార్డుల డీలిమిటేషన్ జరగాలని.. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఆ నిబంధనలను పాటించలేదని పిటిషనర్లు వాదించారు. అలాగే తెలంగాణ మున్సిపాలిటీస్ యాక్ట్-2019లోని సెక్షన్-6 ప్రకారం ప్రజల అభ్యంతరాలు స్వీకరించి పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాల్సి ఉ ండగా.. ఆ నిబంధనలను కూడా ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.రాష్ట్ర ప్రభుత్వం, పిటిషనర్ల తరఫు లాయర్లు వాదనలు విన్న హైకోర్టు.. ప్రాథమికంగా పిటిషన్‌లో ఉన్న అంశాలను పరిశీలించింది. తదుపరి విచారణ పూర్తి అయ్యే వరకు వార్డుల సరిహద్దులను చట్టబద్ధంగా పునర్నిర్ణయించాలని.. అప్పటివరకు జీహెచ్ఎంసీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయరాదని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు నిర్ణయంతో జీహెచ్ఎంసీ ఎన్నికలకు సిద్ధం అవుతున్న రాజకీయ పార్టీల వ్యూహాలపై ప్రభావం పడే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం డీలిమిటేషన్ ప్రక్రియను ఎలా సమర్థించుకుంటుంది.. తదుపరి విచారణలో ఎలాంటి ఆధారాలు సమర్పిస్తుంది అనే అంశాలపై ఎన్నికల భవిష్యత్తు ఆధారపడనుంది. హైకోర్టు తుది తీర్పు వచ్చే వరకు జీహెచ్ఎంసీ ఎన్నికల ప్రక్రియ ముందుకు సాగే అవకాశం లేదని న్యాయ వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు.. జీహెచ్ఎంసీ ఎన్నికల కోసం రాష్ట్రంలోని అన్ని పార్టీలు ఇప్పటికే సమాయత్తం అవుతున్నాయి. జీహెచ్ఎంసీ పీఠాన్ని దక్కించుకోవాలని అధికార కాంగ్రెస్ పార్టీ ఉవ్విళ్లూరుతుండగా.. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు కూడా సై అంటున్నాయి. ఇక జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీ చేస్తామని ఇప్పటికే జనసేన పార్టీ ప్రకటించగా.. ఒంటరిగానే బరిలోకి దిగుతుందా లేక ఆంధ్రప్రదేశ్‌లో లాగా టీడీపీ, బీజేపీలతో కలిసి ఎన్డీఏ కూటమిగా పోటీ చేస్తుందా అనేది ఇంకా క్లారిటీ రాలేదు.

## వచ్చే నెల నుంచి 'ఉపాధి' పనులు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

అయితే ఈసారి ఎల్‌నినో కారణంగా రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంది. రెండు నెలల విరామం లేకుండా నిరంతరాయంగా కొనసాగించాలని నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయనుంది.నిజానికి రాష్ట్రంలో వర్షాకాలం సీజన్ ఎప్పటిలాగే ఉంటే ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో జీరాంజీ పథకాన్ని నిలిపి వేయాల్సి ఉండేది. కానీ ఈసారి రాష్ట్రవ్యాప్తంగా మొత్తం సాగు విస్తీర్ణంలో 45 శాతమే రైతులు పంటలు వేయగలిగారు. అయితే వచ్చే అక్టోబర్ వరకు ఎల్‌నినో పరిస్థితుల వల్ల వర్షాలు తగ్గుముఖం పడతాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.



వానాకాలంలో వర్షాభావ పరిస్థితులు ఇలాగే కొనసాగితే ఆ ప్రభావం యాసంగి మీద ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో జీరాంజీకి రెండు నెలల విరామం అమలు చేయటం కష్టమని అధికారులు గుర్తించారు. దీంతో 2026-27 ఆర్థిక సంవత్సరానికి జీ రాంజీలో 2 నెలల విరామం సాధ్యం కాదని తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని భావిస్తోంది.ఇదిలా ఉండగా ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు వీలుగా రాష్ట్రప్రభుత్వం సిద్ధం అవుతోంది. దీంట్లో భాగంగా జల సంరక్షణ పనులు పెద్దఎత్తున చేపట్టాలని అనుకుంటుంది. దీంతో జీరాంజీ పథకాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకునేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ జలసిరి కార్యక్రమాన్ని చేపడుతోంది. ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిశోర్ జలసిరి నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీచేశారు.ఎల్‌నినో కారణంగా సంభవిస్తున్న పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతోంది. జీరాంజీ పథకం కింద నీటిసంరక్షణ, భూగర్భజలాల పెంపు, కరవు నివారణ, గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పించనున్నారు. దీనికి సంబంధించిన కార్యచరణను ప్రభుత్వం సిద్ధం చేసింది. దీంట్లో భాగంగా మొత్తం 9.60 లక్షల ఇంకుడు గుంతలు, 5,000 బోర్‌వెల్ రీఛార్జి నిర్మాణాలు, 5,000 ఊట కుంటల నిర్మాణాలు జరపనున్నారు. 25,000 సేద్యపు కుంటలను ఇప్పటికే మహిళా రైతుల కోసం మంజూరు చేశారు. దరఖాస్తులు వస్తే వాటిని కూడా మంజూరు చేయనున్నారు.జీరాంజీ పథకం జులై 1న ప్రారంభమైంది. కాగా తొలి దశలో భాగంగా అక్టోబరు వరకు 4.5 కోట్ల పనిదినాలను సృష్టించేందుకు ఇప్పటికే ప్రణాళికలు రూపొందించింది. ప్రస్తుతం ఈ పథకం కింద రోజుకు సుమారు 2.5 లక్షల మంది కూలీలకు ఉపాధి లభిస్తోంది. అయితే రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జలసిరి కార్యక్రమాన్ని చేపట్టింది. దీంతో నీటి సంరక్షణ పనులను పెద్దఎత్తున చేపట్టనున్నారు. రోజూ 5 లక్షల పనిదినాల ద్వారా ఉపాధి కల్పించేందుకు నిర్దేశించారు.

# ఆపన్నహస్తం

### జనసేన కార్యకర్తకు నేనున్నానంటూ అండగా నిలిచిన మణికంఠ గౌడ్

### ప్రమాదవశాత్తు కాలు విరిగిన కార్యకర్తకు స్కూటీ అందజేసిన నాయకుడు మణికంఠ గౌడ్



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 21 (ప్రజా జ్యోతి): . నారాయణపేట జిల్లా మక్తల్ నియోజ కవర్గం మాగనూరు మండలానికి చెందిన ఎల్ బీమేష్ అనే వ్యక్తి జీవన ఉపాధి కోసం ఫోటోగ్రాఫర్ వృత్తిని కొనసాగిస్తూ



ప్రజా సమస్యలపై కూడా ప్రభుత్వాలను ప్రశ్నించాలన్న ఉద్దేశంతో జనసేన పార్టీలో చేరి మక్తల్ నియోజకవర్గంలో డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం కోసం పని చేస్తున్న సమయంలో మక్తల్ నుండి మాగనూరుకు బైక్ పై తండ్రితో కలిసి వెళ్తుండంగా ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదం జరగడంతో ఆ కార్యకర్త గాయాలపాలయ్యాడు. అయితే తనతో పాటు ఉండి మక్తల్ నియోజకవర్గంలో



జనసేన పార్టీ బలోపేతం కోసం పనిచే స్తున్నటువంటి కార్యకర్తలలో ఒకరికి గత ఆరు నెలల కింద ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి అక్కడి కక్కడే మరణించడంతోపాటు తన కార్యకర్తకు కాలు విరిగి పోవడం వల్ల

> **మక్తల్ నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు తనతో పాటు పార్టీ కోసం కష్టపడుతూ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిపోయి ఆర్థిక ఇబ్బందులు ఉన్న కార్యకర్తను ఆదుకోవాలని ఉద్దేశంతో జనసేన పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు,మక్తల్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ నేనున్నానంటూ ధైర్యం చెబుతూ కార్యకర్తకు కృతిమ కాళ్లతో పాటు తిరిగి ఎందుకు స్కూటీ అందజేశారు**

హైదరాబాదు కార్పొరేట్ హాస్పిటల్ లో చికిత్స అందిస్తున్న క్రమంలో విరిగిన కాలు సెప్టిక్ అయ్యి కాలు తీసేయడంతో ఆర్థిక ఇబ్బందులతో కార్యకర్త బాధతో కృంగిపోతున్న సమయంలో తనను నమ్మి పార్టీ కోసం అహర్నిశలు కృషిచేసిన కార్యకర్తకు ప్రమాదం జరిగిన నాటి నుండి జనసేన పార్టీ నాయకుడు డాక్టర్ మణికంఠ గౌడ్ ఆర్థికంగా అండగా ఉంటూ కాలు విరిగి వికలాంగుడయ్యానన్న బాధలో ఉన్న జనసేన పార్టీ కార్యకర్త భీమేష్ కు నేనున్నానంటూ మనోధైర్యం కల్పిస్తూ పార్టీకి మీ సేవలు ఎంత అవసరమని, కార్యకర్తకు జనసేన పార్టీ నాయకుడు మణికంఠ గౌడ్ కృత్తిమ కాలు పెట్టించడంతోపాటు తిరిగేందుకు కొత్త స్కూటీని అందజేసి ఒక మనసున్న నాయకుడిగా ఆ కార్యకర్త మనసులో నిలిచిపోయాడు. తమ రాజకీయ లబ్ధి కోసం కార్యకర్తలతో జై కొట్టించుకొని గద్దెనెక్కుతున్న ఈ రోజుల్లో ఆపద సమయంలో కూడా కార్యకర్తలకు అండగా నిలిచిన జనసేన పార్టీ నాయకుడు డాక్టర్ మణికంఠ గౌడ్ అని రాజకీయ ప్రముఖులు, నియోజక వర్గ ప్రజలు అభినందించారు.

### వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ

# కళ్యాణోత్సవం

మొదటిపేజీ తరువాయి..

ప్రత్యేక సమీక్షలు చేసి, ఇచ్చిన ఆదేశాలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పట్లు చేయడంతో ఘనంగా కల్యాణం జరిగిందని తెలిపారు. వికలాంగులు, జోగినిలకు ప్రత్యేక క్యూ లైన్స్ ఏర్పాటు చేయడంతో తోపులాట, తొక్కిసలాట జరగలేదన్నారు. జోగినిలకు ప్రాముఖ్యం ఇవ్వడంతో పాటు వారు తెచ్చిన పట్టువస్త్రాలను అమ్మవారికి చేరవేశామని.. వారిని గ్యాలరీలో తమతో సమానంగా



కూర్చునేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాష్ట్రంలో వర్షాల కోసం వరుణయాగం జరుగుతోందన్నారు. నిజాం కాలం నుంచి అమ్మవారికి ప్రాముఖ్యం ఉందన్నారు. అమ్మవారిని దర్శించుకొంటే కోరికలు నేరవేరుతాయని నమ్మకమని చెప్పారు. బోనాల ఉత్సవాల కోసం ప్రభుత్వం బ్జడెట్ కేటాయించిందని అన్నారు. ఖర్చుల కోసం దేవదాయశాఖ ఆధ్వర్యంలో ఆలయాలకు బడ్జెట్ కేటాయించామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. మహిమగల బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం.. లోకకల్యాణం కోసం ఘనంగా జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గతంలో ఎన్నో విపత్తులు ఎదుర్కొన్నామని.. ఎన్‌లినోను కూడా ఎదుర్కుంటామన్నారు. అమ్మవారి కృపాకటాక్షంతో వర్షాలు కురుస్తాయని చెప్పారు. సంవృద్ధిగా వర్షాలు పడాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఆషాఢమాస బోనాలు ఘనంగా జరిగేలా దేవాదాయ శాఖ తరఫున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎన్ని ఏర్పాట్లు చేసినా చిన్న చిన్న ఇబ్బందులు జరుగుతుంటాయని.. వాటిని అధిగమించి అమ్మవారిని భక్తులు దర్శనం చేసుకోవాలని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదం రాష్ట్ర మీద ఉండాలని, సుఖశాంతులతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.

## హైకోర్టులో హైడ్రా కమిషనర్‌కు చేదు అనుభవం

హైదరాబాద్,జూలై21(ప్రజాజ్యోతి): హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టులో చేదు అనుభవం ఎదురైంది. వీఐపీలు ప్రవేశించే గేట్ నంబర్ 6 నుంచి కాకుండా, సామాన్య ప్రజలు ప్రవేశించే గేట్ నంబర్ 4 నుండి వెళ్లాలని రంగనాథ్‌కు సెక్యూరిటీ సిబ్బంది సూచించారు. దీంతో గేట్ నంబర్ 4 వద్ద సామాన్య ప్రజలు వాహనాలు పార్క్ చేసే స్థలంలో కారు పార్క్ చేసి, అక్కడి నుండి నడుచుకుంటూ కోర్టులోకి వెళ్లారు. కాగా, ప్రైవేట్ ఆస్తి వివాదంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారశైలిపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఒకే అంశానికి సంబంధించి ఏకంగా మూడు కోర్టు ధికరణ పిటిషన్లు దాఖలవడం అత్యంత తీవ్రమైన విషయమని వ్యాఖ్యానించింది. కోర్టు ఉ త్తర్వులను పదేపదే ఉల్లంఘించడం వెనుక కారణమేమిటని నిలదీసింది. ప్రైవేటు ఆస్తిలో జోక్యం చేసుకోవద్దని స్పష్టమైన ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ వాటిని లెకచేయకుండా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించింది. కోర్టు ఉత్తర్వుల ఉల్లంఘన అలవాటుగా మారిందా? కోర్టు ధికరణనే పరిపాటిగా మార్చుకున్నారా? అంటూ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకటి కాదు, రెండు కాదు, ఒకే అంశంపై మూడు కోర్టు ధికరణ పిటిషన్లు దాఖలవుతున్నా యంటే కోర్టు ఉత్తర్వుల పట్ల ఎంత నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారో స్పష్టమవుతున్న దని ఘాటుగా వ్యాఖ్యానించింది. కోర్టుల పట్ల ఎంత గౌరవం ఉన్నదో ఈ పరిణామాలే చెప్తున్నాయని పేరొంది. ఇకడ బాధితుడు పిటిషనర్ కాదని, స్వయంగా కోర్టేనని ధర్మాసనం స్పష్టం చేసింది. కోర్టు ఉ త్తర్వులను ధికరించడం ఎంతమాత్రం సహించబోమని రంగనాథ్‌కు తేల్చిచెప్పింది. ప్రభుత్వమైనా, ప్రభుత్వాధికారులైనా చట్టానికి అతీతులు కాదని స్పష్టం చేసింది.

### వరంగల్ ఎయిర్‌పోర్ట్‌కు

# కేంద్రం పచ్చజెండా



మొదటిపేజీ తరువాయి..

మురళీధర్ మొహూల్ పార్లమెంట్ సాక్షిగా వెల్లడించారు. రాజ్యసభలో తెలంగాణ ఎంపీలు వేం నరేందర్‌రెడ్డి, ఎం.అనిల్‌కుమార్ యాదవ్‌లు అడిగిన ప్రశ్నలకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. వరంగల్ విమానాశ్రయ నిర్మాణం ఎప్పటిలోపు పూర్తవుతుందనే కోణంలో మాట్లాడిన కేంద్రమంత్రి, ఈ ప్రాజెక్ట్ వేగం అనేది ప్రాథమికంగా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయాల్సిన భూసేకరణ, చట్టబద్ధమైన అనుమతుల సమీకరణ, ల్యాండ్ ఫిల్లింగ్ (భూమి సమతలీకరణ) పనులపైనే ఆధారపడి ఉంటుందని తెలిపారు. విమానాశ్రయానికి అవసరమైన స్థలాన్ని కేటాయించి ఏఏఐకి అప్పగిస్తే, పనులు వేగవంతం చేసి వీలైనంత త్వరగా రవాణా సేవలను ప్రారంభించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణలోని ఇతర ప్రాంతాల్లో ప్రతిపాదిత విమానాశ్రయాలపై కూడా కేంద్ర మంత్రి సభలో వివరాలను అందించారు. హైదరాబాద్ తర్వాత తెలంగాణలో రెండో అతిపెద్ద నగరంగా ఎదుగుతున్న వరంగల్‌కు విమానాశ్రయం రావడం వల్ల విప్లవాత్మక మార్పులు రానున్నాయి. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, ఐటీ కారిడార్, వైద్య మరియు విద్యారంగాలకు ఈ కనెక్టివిటీ గొప్ప వరం కానుంది. విదేశీ పెట్టుబడులు రావడం మాత్రమే కాకుండా, పర్యాటకంగానూ వరంగల్ రూపురేఖలు మారనున్నాయి. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఈ నిధులతో మామునూరు విమానాశ్రయం త్వరలోనే వాణిజ్య విమాన రాకపోకలతో కలకలలాడనుందని ప్రాంతీయ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో కొత్తగా ఎలాంటి మెట్రో రైలు ప్రాజెక్టులకూ అనుమతివ్వలేదని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వెల్లడించారు.

భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు

శ్రీ మల్లికార్జున ఖర్గే గారికి

జన్మదిన శుభాకాంక్షలు

తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు
శ్రీమతి కె. శైలజా రెడ్డి గారు
న్యూఢిల్లీ లోని తన నివాసంలో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున ఖర్గే గారిని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు సంపూర్ణ ఆరోగ్యం, దీర్ఘాయుష్షు, సంతోషకరమైన జీవితం కలగాలని ఆకాంక్షించారు.



దేశ రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో మీ నాయకత్వం దేశానికి మార్గదర్శకం. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ దేశ ప్రజలకు సేవ చేసే శక్తి, ఆయురారోగ్యాలు మీకు కలగాలని ప్రార్థిస్తున్నాము.



శ్రీమతి కె. శైలజా రెడ్డి
ఉపాధ్యక్షురాలు, తెలంగాణ మహిళా కాంగ్రెస్

జై కాంగ్రెస్! జై హింద్!

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967